According to the Rules I had allowed it under 304, and according to the Rules only the Government here given notice to make a Statement. The discussion will take place and the reply will be given by the Minister again. Please take your seats.

ఉ 9 50 Sri P. Ashok Gajapathi Raju:- It does not mean that the Hon'ble Members are not aware. Let us go to 304. After that you can get. Why do you obstruct the proceedings of the House?

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు - రాజుగారు చెపుతున్నారు కాని తెలుగు స్టేట్‌మెంట్‌లో ఆ సమాచారమే లేదు మాకు ఇచ్చినది రాయలసీమలో శాంతిభద్రతల గురించి ముఖ్యమంత్రిగారి వివరణ పత్రం హోం శాఖ మంత్రిగారి స్టేట్‌మెంట్ వేరేగా ఉంది ఇంద్రారెడ్డిగారు ఏమి చెప్పదలచుకొన్నారో వారిని చెప్పమనండి That pertains to the actual incident. That is not furnished to us.

శ్రీ ఎన్ ఎండ్రబాబునాయుడు - ఫస్ట్ పేరాలో ఉంది అది చదవమనండి

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు.- సంపూర్ణముగా లేదు Detailed particulars of that particular incident wherein eight Congress people were killed, are not there. 8 మంది మరణం విషయం వివరంగా లేదు

Sri P. Ashok Gajapathi Raju:- Government wanted to make a statement, Sir.

(Interruption)

జిల్లా యాడికి మండలం చిక్కేపల్లి గ్రామం దగ్గర
26-3-1995న జరిగిన పేలుడు సంఘటన గురించి.

శ్రీ ఎన్ టి రామారావు – అధ్యక్షా, బాధ్యతను వహించిన ప్రభుత్వం ప్రతి దానికి కూడా ఏ సంఘటన ఈ రాష్ట్రములో జరిగినా మేము బాధ్యులమని మీ అందరికి తెలియ జేస్తున్నాను వెంటనే నా సమక్షములో హోమ్ శాఖ అమాత్యులు నా అనుమతితో వచ్చి వున్నారు కాబట్టి, ప్రత్యేకంగా ఇది ప్రభుత్వం ఇస్తున్న వివరణ ముఖ్యమంత్రి ఇవ్వ వలసింది కావచ్చు కాని నేను హోమ్‌శాఖ అమాత్యులు ఇస్తారని చెప్పాను దాని విషయములో ప్రత్యేకంగా పట్టింపుకోవలసిన అవసరం లేదు నన్ను చదవమంటే నేను చదువుతాను It is the same thing which he is reading. దయచేసి వినండి రాయలసీమలో శాంతి భద్రతల గురించి ముఖ్యమంత్రిగా బాధతో నేను జరిగిన దానిని, నాకు అవగాహనకు వచ్చిన దానిని మీ అందరికి సవినయంగా అధ్యక్షుల వారి ద్వారా తెలియ జేస్తున్నాను

అనంతపురం జిల్లా యాడికి మండలం చిక్కేపల్లి గ్రామము వద్ద 26-3-95వ తేదీన ఒక పేలుడు ప్రమాదం జరిగింది ఈ ప్రమాదములో జీపులో ప్రయాణం చేస్తున్నటువంటి 8 మంది వ్యక్తులు దుర్మరణం పాల్పనారు ఈ పేలుడు జరిగిన స్థలానికి కొద్ది దూరములో మరొక వ్యక్తి యొక్క మృతదేహం కూడా కనిపించింది రాయలసీమలో శాంతి భద్రతలను పరిరక్షించడం కోసం ప్రత్యేకంగా ఒక ఇనస్పెక్టర్ జనరల్‌ను నేను స్వయంగా నియమించడం కూడా జరిగిందని మీకు తెలియజేస్తున్నాను రాయలసీమ ప్రాంతములో అక్రమంగా కలిగివున్న బాంబులు, తుపాకులు, ఇతర మారణాయుధాలు, అదీతర పేలుడు పదార్థాలను గుర్తించి తక్షణం వాటిని ఏరివేయవలసిందిగా ఇందుకోసం గాలింపు చర్యలను కూడా చేపట్టవలసిందిగా కూడా నేను ఆదేశించడం జరిగిందని మీకు నేను మనవిచేస్తున్నాను రాజకీయపార్టీతో నిమిత్తం లేకుండా అరాచక శక్తులను, ఘరా నాయకులను గుర్తించి వారి కార్యకలాపాలపై నిఘా వేసి వుంచవలసిందిగా కూడా పోలీసు అధికారులను నేను స్వయంగా కోరడం జరిగింది పెండింగ్‌లో వున్న వారెంటులను తక్షణం అమలుజరిపి ఘరా తగాదాలలో, నేరాలలో ప్రమేయమున్నటువంటి వ్యక్తులను ఆ కేసులలో సమోదుకాబడిన నిందితులను అరెస్టు చేసి వారిపై త్వరితగతిన విచారణ జరిపించి ఆదేశించడం జరిగిందని నేను సవినయంగా మనవి చేస్తున్నాను

పోలీసు శాఖ, అటవీశాఖ, అబ్కారీశాఖ, గనులశాఖల దక్షక దళాలన్నింటిని కూడా సమన్వయపరచి వీటన్నిటితో కూడా చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి వాటి ద్వారా దొంగనారా రవాణా, వీలువెన్న పట్ల నరికివేత, విద్యోహశక్తుల కదలికలపై సతతం నిఘా వుంచవలసిందని కూడా సంబంధిత అధికారులందరిని కోరడం జరిగిందని కూడా మీకు సవినయంగా మనవి చేస్తున్నాను దొపిడీ శక్తుల కలయిక సాధ్యము కానీయకుండా సెనల్నెటువంటి ప్రభుత్వ కాంట్రాక్టర్లతో రాయలసీమలో తగు రక్షణ ఏర్పాట్లు సమకూర్చవలసిందిగా కూడా పోలీసు అధికారులను ఆదేశించడం జరిగిందనీ మనవిచేస్తున్నాను రాగద్వేషాలకు అతీతంగా

నిష్పాక్షికంగా న్యాయపరమైనటువంటి కరిన చర్యలన్నింటిని తీసుకొని శాంతిభద్రతలను పరిరక్షించడం, అదే ఈ ప్రభుత్వ ధ్యేయమని, అందుకే మా ఆదేశాలు విధించబడ్డాయని కూడా మీ అందరికి సవినయంగా తెలియజేస్తున్నాను

మీ అందరికి సవినయంగా ప్రభుత్వ విధానాన్ని తెలియచెప్పి మీకు ఏ మాత్రం అనుమానం లేకుండా న్యాయపరమైన విధానములో ప్రజాసంరక్షణ కోసం, శాంతిభద్రతల కొసం ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని మీ ద్వారా అందరికి కూడా సవినయంగా మనవి చేస్తున్నాను మా బాధ్యతలను మేము గుర్తించుకున్నాము, మా ధర్మాన్ని నిర్వహిస్తాము మీరు అనుమానాలు పెట్టుకొని దీని విషయంలో ఏ అభిప్రాయం కూడా కలిగించుకోవద్దని నేను సవినయింగా మీ అందరికి తెలియజేస్తున్నాను ఏమైనా తెలిస్తే చెప్పండి, నేను తగిన చర్య తీసుకుంటాను అంతేకాని గౌరవప్రదమైన ఈ హౌస్‌లో మనమందరం మర్యాదగా వ్యవహరించి సమస్యలను పరిష్కరించడం మన ధ్యేయంగా పెట్టుకోవాలని నేను అందరికి మనవిచేస్తున్నాను

Mr. Speaker:- All questions are deemed to have been answered, except Q.No. 28 (245) and Q.No.30 (375), which are postponed.

(ఇంటర్‌ప్షన్స్)

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు

CO-OPERATIVE SUGAR FACTORY AT PALAKONDA

29-

*267-Q-Sarvasri T. Bhadraiah (Palakonda), G.S.S. Sivaji (Sompet), and B. Lakshmana Rao (Narasannapet):- Will the Minister for Sugar and Commerce be pleased to state:

(a) whether it is a fact that share capital was collected for the establishment of a Co-operative Sugar Factory at Palakonda in Srikakulam District; and

(b) if so, the stage at which the starting of the sugar factory stands at present?

Minister for Sugar and Commerce (Sri N. Prasanna Kumar Reddy):- (a) Yes, Sir.

(b) During the year 1990 the Government have taken a policy decision for the establishment of Sugar Factories in Private/Joint Sectors and as such the Commissioner of Sugar was requested on 10-1-1994 to take necessary action under Section 64 of the A.P. Co-operative Societies Act, 1964 to liquidate the Palakonda Co-operative Agricultural and Industrial Society Ltd. and return the share capital if any collected from the members.

PRIVATE LODGES ON TIRUMALA HILLS

31-

*250-Q-Sarvasri A. Mohan (Tirupathi), G.S.S. Sivaji and B. Lakshmana Rao:- Will the Minister for Endowments be pleased to state:

(a) whether it is a fact that permission has been given for construction of private lodges on the holy hills of Tirumala; and

(b) if so, the details thereof?

Minister for Endowments (Sri R. Satyanarayana):- (a) NO, Sir. However, orders were issued in G.O.Ms.No. 452 Revenue, dated 14-5-1993 permitting construction of choultries/canteens in 2.00 Acs. of land in Ananthapalligunta of Tirumala.

(b) The orders issued in G.O.Ms.No. 452, Revenue, dated 14-5-1993 are under review by the Government.

SALE OF FOREST PRODUCE TO GIRIJAN CORPORATION

32-

*126-Q-Sri Janka Vekata Reddy (Markapur):- Will the Minister for Scheduled Tribes Welfare be pleased to state:

(a) whether it is a fact that the forest produce like soapnuts, honey, tamarind etc., is being collected by tribals and sold to Girijan Corporation in the State;

(b) whether the Girijan Corporation is getting any profits; and

(c) if so, what is the profit derived during the last five years?

Minister for Scheduled Tribes Welfare (Sri G. Nagesh):- (a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) The profit gained by Girijan Co-operative Corporation in honey, deseeded tamarind and seeded tamarind and soapnuts during the years 1989-90 to 1993-94 is as follows:-

(Rs. in lakhs)

	1989-90	1990-91	1991-92	1992-93	1993-94
Honey	0.269	5.758	0.881	-	5.246
Deseeded Tamarind	5.57	1.69	-	1.56	2.62
Seeded Tamarind	3.73	5.95	-	7.53	21.85
Soapnuts	1.66	0.76	0.68	1.05	0.18

DREACHES TO EAST TUNGABHADRA DRAIN, GUNTUR DISTRICT

33-

*172-Q-Sri Muppalaneni Seshagiri Rao (Bapatla):- Will the Minister for Medium Irrigation be pleased to state:

(a) whether it is a fact that 30,000 acres were submerged due to breaches of East Tungabhadra Drain in Guntur District in the month of November, 1994 causing loss os 30 crores of rupees to the farmers;

(b) whether it is also a fact that the Kollimerla Drain, Tungabhadra Drain and Tenali Drain which are falling into East Tungabhadra Drain have been improved with Rs. 16.53 crores under C.E.R.P with World Bank Funds;

(c) whether it is also a fact that the East Tungabhadra Drain was flooded due to the improvements to Kollimerla Drain, Tungabhadra Drain and Tenali Drain; and

(d) if so, the steps proposed to be taken to avert flooding of East Tungabhadra Drain?

Minister for Medium and Minor Irrigation (Sri M Peda Rathaiah):- (a) As per the assessment of the C.E.R.P. the extent of acreage submerged is hardly 6,000 acres and the loss to farmers was marginal. But for the improvements carried out in Guntur District, the entire crop would have been lost;

(b) The Kollimerla, Tungabhadra and Tenali drains have been improved at a cost of Rs. 6.95 Crores only under C.E.R.P. Programme but not Rs. 16.53 Crores.

(c) It is not a fact that the East Thungabhadra drain was flooded due to improvements of its infalling drains Kollimerla, Tungabhadra drain and Tenali drain. The East Tungabhadra drain was also not flooded that it spill over the banks. There were low pockets below TBLs and water overtopped through those low pockets, resulting in flooding of the adjacent areas. These low packets are at places where improvements have not been carried out and some of these low pockets are created by the farmers of the area by erecting pump-sets and fish tanks abutting the bunds.

(d) Improvements to East Thungabhadra drain for raising the banks where necessary were sanctioned for an amount of Rs. 32.57 lakhs. Tenders were invited and agencies were also settled. But the agencies have backed out.

Now after taking into consideration of the flood damages it is proposed to raise the Banks to a level of 1 M. above the observed M.F.L. during the Cyclonic rains of October, 1994 and November, 1994. The cost of these improvements from KM 2.32 to 21.30 have been workedout to Rs. 95.34 lakhs and proposed to be taken up under 3 packages. Tenders have been invited for the two packages which are scheduled to be received on 25-3-1995 by the Superintending Engineer, C.E.R.P. Circle, Guntur and the tenders for other package is yet to be called for by the Superintending Engineer, C.E.R.P. Circle, Guntur.

POLICE SECURITY TO PEOPLES REPRESENTATIVES

34-

*64-Q.-Sarvasri Chappidi Vengaiah (Cumbum) and D.S. Redya Naik (Dornakal):- Will the Minister for Home be pleased to state:

(a) the number of peoples representatives (non-officials) provided with Police Security;

(b) the amount being spent for the salaries etc., of the Security Personal; and

(c) whether there is any proposal to abolish the system of providing such Security?

Minister for Home, Jails and Fire Services (Sri P. Indra Reddy):- (a) Consequent to the meeting of the State level Security Review Committee held on 27-1-1995, it was decided that (46) M.L.As. who faced threat from Extremists would be provided with one P.S.O. each round the clock. However, recently instructions were issued to all Commissioners of Police/Superintendents of Police to provide one P.S.O. round the clock with 9 mm pistol to those of the M.L.As., who seek protection, till the conclusion of the elections to the local bodies.

(b) An amount of Rs. 37,80,000/- (per annum - approximately) is being spent on the salaries for these security personnel.

INTRODUCTION OF COMPUTERS FOR Rs. 2/- PER KG. RICE SCHEME

35-

*301-Q- Sarvasri M. Kodanda Reddy (Musheerabad), Gade Venkata Reddy (Parchur), D. Nagender (Asifnagar), and K.R. Suresh Reddy (Balkonda):- Will the Minister for Rs. 2/- K.G. Rice Programme and Civil Supplies be pleased to state:

(a) whether there is any proposal to introduce Computers at Mandal level for proper distribution of Rs. 2/- a K.G. Rice Scheme,

(b) if so, the estimated cost to the State Exchequer on account of introducing the scheme; and

(c) the methods adopted for recruiting the Computer Professionals?

Minister for Civil Supplies (Sri G. Butchaiah Chowdary):- (a) No, Sir.

(b) Does not arise.

(c) Does not arise.

SUPPLY OF WOOD TO SAW MILLS

36-

*134-(E)-Q.- Seethamsetti Venkateswar Rao (Yellavaram):- Will the M nister for Forests and Environment be pleased to state:

(a) the number of Government Saw Mills in Andhra Pradesh;

(b) the methods by which these Saw Mills are being supplied wood, and

(c) whether it is a fact that several irregularities have taken place in the transport of wood to these Saw Mills?

Minister for Forests & Environment (Sri P. Ramasubba Reddy):- (a) There are two Government Saw Mills in Andhra Pradesh. One is at Jannaram and the other is at Rajamundry.

(b) The wood that is required for the two Saw Mills is being supplied from collection of timber from the forest floor. The timber is available in the forest floor due to smuggling activities. Mostly unsound timber is sent to Saw Mills for conversion and value addition.

(c) No irregularities have been reported to have occured in the transport of wood to the Saw Mills.

సభా కార్యక్రమము

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ – 304 డిస్కస్ చెయండి I have allowed 304. You discuss that subject.

కె. ఏ జనార్ధన్‌రెడ్డి.– కాంగ్రెస్ కార్యకర్తలు చనిపోయారు ఆ స్టేట్‌మెంట్‌లో ఏమి లేదు

Mr. Speaker:- I have allowed 304. You discuss that subject.

శ్రీ పి జవార్ధన్‌రెడ్డి.– కార్మికశాఖ మంత్రి దీనికి బాధ్యుడు. నాకు మాట్లాడే అవకాశం ఇవ్వండి

Mr. Speaker:- Now I am going to 304. Vidyasagara Rao Garu, what is that?

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు – సంబంధిత అడిజర్నమెంట్ మోషన్‌ను 304లో తీసుకొని మీరు చర్చ ఆరంభించమన్నారు ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్స్ ఇచ్చారు మరి మేము కూడా నోటీసులు ఇచ్చాము గోదావరి ఖనితో ముగ్గురు దళిత మహిళలు ఆత్మహత్య చేసుకొన్నారు సెంట్రల్ యూనివర్సిటీలో ఒక దళిత విద్యార్థిని ఆత్మహత్య చేసుకొంది ఈ నలుగురు దళిత మహిళల ఆత్మహత్య విషయంలో కూడా ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తే బాగుంటుంది. ఇందులో దళితుల పట్ల ఏ విధంగా అన్యాయం జరుగుతోందో తెలుస్తుంది ఇవి మూడు, నాలుగు రోజుల క్రితం జరిగినవి వీటికి ప్రాధాన్యం ఇవ్వాలి దీని గురించి మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇవ్వాలి అడిజర్నమెంట్ మోషన్ డిబేట్‌లో చేసినా మీరు మంత్రిగారికి డైరక్షన్ ఇవ్వండి Let him give a Statement.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir ....

(Interruptions)

శ్రీ ఎన్ టి. రామారావు – గౌరవనీయ సభ్యులు మనవిచేశారు. ఏదీ కూడా దాచవలసింది కాని, ఏ విధానాన్ని కూడా చాటున పెట్టుకోవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను దీనిని పూర్తిగా జిల్లా మెజిస్ట్రేట్ అధికారాన్ని కలిగిన కలెక్టర్‌గారిని ఎంక్వయిరీ జరిపించి సమగ్రమైన రిపోర్టు ఇవ్వవలసిందిగా ఆదేశిస్తామని మీ ద్వారా వారికి సవినయంగా మనవిచేస్తున్నాను

Mr. Speaker:- Under 304 I have admitted.

శ్రీ ఎం కోదండరెడ్డి – ఇందాక ముఖ్యమంత్రిగారు అనంతపురం జిల్లాలో జరిగిన సంఘటన గురించి ఒక్క మాట మాత్రం చెప్పి ఊరుకున్నారు ఇది చాలా పెద్ద ఇస్యూ. 8 మంది చనిపోయారు అందువల్ల నేను .

Sri P. Ashok Gajapathi Raju:- Government is prepared to reply after 304.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం కోదండరెడ్డి – ఒక మాట మీ మాట వింటాము .

Mr. Speaker:- I am going to 304.

ఉ 10 00 (సభలో గందరగోళం)

శ్రీ ఎం కోదండరెడ్డి – ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత మాకు అవకాశం ఇస్తామన్నారు, ఇవ్వండి

శ్రీ ఎన్ టి. రామారావు – అనంతపురంలో జరిగింది ఒకే సంఘటన అందువల్ల ఒక మాటలో చెప్పక పది మాటల్లో ఎట్లా చెపుతాను చిక్కెపల్లి సంఘటనలో మరణించిన వారి వివరాలు చెప్పమంటే చెపుతాను. వారు సిద్ధవటం నారపరెడ్డి– తండ్రి, సిద్ధవటం రామ మోహన్‌రెడ్డి – కొడుకు, సిద్ధవటం రామసుబ్బారెడ్డి – కొడుకు, సిద్ధవటం వెంకట నారాయణరెడ్డి – కొడుకు, ఎస్ పురుషోత్తమరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, సి లక్ష్మిరెడ్డి పుల్లన్న, వి లక్ష్మినారాయణ రెడ్డి అనే వ్యక్తి కూడా చనిపోయాడు అతను టి డి పి. వాడు, అతను కూడా చనిపోయాడు కాబట్టి మాకు వచ్చిన వివరాలు ఇవి, సంఘటన అది.

శ్రీ కె విద్యాధరరావు.– అధ్యక్షా, ఉదయం నుంచి వారు వ్యవహరిస్తున్న విధానం గురించి ఆలోచించండి అనంతపురం సంఘటనపై రూల్ 304 క్రింద చర్చకు తమరు అనుమతించారు ముఖ్యమంత్రిగారు జనరల్ ఇష్యూమీద స్టేట్‌మెంట్ చేశారు 304 రూల్ మీద డిస్కషన్ జరిగినప్పుడు ఏ పార్టీవారు చేశారు, ఏమిటనేది వివరాలు తెలుస్తాయి. అంతేకాని,

ముఖ్యమంత్రిగారు జనరల్‌గా స్టేట్‌మెంట్ ఇస్తే ఆ స్టేట్‌మెంట్‌లోనే పార్టీ పేరు ఉదహరించలేదని అభ్యంతర పరచడం పద్ధతి కాదు. ఈ విధానం ఎక్కడా లేదు 304 అడ్మిట్ అయింది కాబట్టి దాని గురించి చర్చించినప్పుడు అన్నీ క్లియర్‌గా వస్తాయి కాబట్టి ఇప్పుడు ఈ సభను స్తంభింప చేయడం ఎక్కడి విధానం ఇది?

(Interruptions)

Mr. Speaker:- I am going to 304 in which you can discuss and the Minister will reply.

(Interruptions)

శ్రీ ఎన్ టి రామారావు:- అధ్యక్షా, మన బాధ్యత, ప్రజలకు హితవు చేయవలసిన విషయాలు చాలా ఉన్నాయి మీరు రూల్ 304 క్రింద అవకాశం కల్పిస్తామన్నారు 304 అంశానికి సంబంధించిన వివరాలన్ని కూడా తమరు పరిశీలించవలసిందిగా కోరుతూ రేపటి నుంచి పూర్తిగా ప్రజలకు హితమైన కార్యక్రమాలనే తీసుకొనెట్టుగా తమరు ఆదేశించ వలసిందిగా కోరుతున్నాను ఈవేళ బిల్స్ కావాలి . .

Mr. Speaker:- Now I am going to 304.

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకొని రాబడిన విషయములు : (1) మొగల్‌పురా పోలీస్ స్టేషనులో జరిగిన ఫైరింగు గురించి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి – అమానుల్లాఖాన్‌గారినే మాట్లాడనివ్వండి, కానీ

(Interruptions)

Mr. Speaker:- I will give. I am taking 304.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సర్, మొఘల్‌పురా పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన సంఘటనపై మేము ఎడ్జర్నమెంటి మోషన్ నోటీసు ఇచ్చాము. కాని మారు రూల్ 304 క్రింద అడ్మిటి చేశారు, ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ చేసిన తరువాత మాట్లాడేందుకు మాకు అవకాశం ఇవ్వాలికదా? ....

మిస్టర్ స్పీకర్:- మీకూ ఇస్తాను, అయితే వారు మొదట నోటీసు ఇచ్చారు కాబట్టి వారికి మొదట అవకాశం ఇస్తాను, ఆ తరువాత మీకు అవకాశం ఇస్తాను Notice

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకొని రాబడిన విషయములు (1) మొగల్‌పురా పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఫైరింగు గురించి

given under rule 304 on the firing in Moghulpura Police Station on 25th March, 1995.

(Interruptions)

One by one ... Please take your seats.... I will give ... I am going to 304....

(మానుల్లాఖాన్‌గారి మైక్ పనిచేయకపోవడం వల్ల వేరే మైక్‌ను తీసుకున్నారు)

శ్రీ అమానుల్లాఖాన్ – స్పీకర్ సర్

(Interruptions)

Mr. Speaker:- Just one minute ... Names given under 304 are Sri Mohd. Amanulla Khan, Sri Mumtaz Ahmed Khan, Sri Asaduddin Owaisi, Sri Ch. Vidyasagara Rao, Sri B. Bal Reddy, Sri P. Janardhana Reddy and Sri M. Kodanda Reddy. These members will get a chance.

శ్రీ టి వెంకటేశ్వరరావు:- మేము కూడా ఇచ్చాము

Mr. Speaker:- I will verify. First Sri Amanulla Khan...

శ్రీ సివాచ్ విద్యాసాగరరావు:- అధ్యక్ష, నాదక మనవి అమానుల్లాఖాన్‌గారే ఈ మైక్‌ను విరగొట్టారు. అందువల్ల వారు ఈ మైక్ ద్వారానె మాట్లాడితె వారు చెసిన పనికి వారికి కొంత ఇబ్బంది కలుగుతుంది కాబట్టి Let him speak through the same mike.

శ్రీ محمد امان اللہ خان (چندرائن گٹہ) ۔ جناب اسپیکر صاحب ایک ہی خاندان کے 4 بھائیوں نے یا نئیر اسکول میں ایس ایس سی کے امتحان دینے کیلئے آئے ہوئے تھے۔ وہاں پر کوئی مال پراکٹیس نہیں ہوئی تھی۔ میں نے اس اسکول کے پرنسپل سے پوچھا تو انھوں نے بھی یہی کہا کہ یہاں پر کوئی مال پراکٹیس نہیں ہوئی ہے۔ یہ جو لڑکے جو اتھلیٹیک تھے وہ انڈیا کو کھیلنے والے تھے۔ ان بچوں کو دیکھنے کے بعد مغل پورہ سب انسپکٹر مسٹر پرنس نے کہا کہ اتنے بڑے عمر کے ہونے کے باوجود امتحان دینے کیلئے آئے ہیں۔ ان سے کچھ پارٹ ٹائم کام (Weak Talk)

ఉంది. ఆ తర్వాత ఆ పిల్లవాడు ఎక్కడ ఉన్నాడో ఎవరికీ తెలియదు. ఆ పిల్లవాడు ఎవరో కాదు, ఈ రోజు ఇక్కడ ఉన్న ఒక మాన్యులర్ మెంబర్ కొడుకు. ఆ పిల్లవాడు ఎక్కడ ఉన్నాడో ఎవరికీ తెలియదు. ఆ పిల్లవాడు ఎవరో కాదు, ఈ రోజు ఇక్కడ ఉన్న ఒక మాన్యులర్ మెంబర్ కొడుకు. ఆ పిల్లవాడు ఎక్కడ ఉన్నాడో ఎవరికీ తెలియదు. ఆ పిల్లవాడు ఎవరో కాదు, ఈ రోజు ఇక్కడ ఉన్న ఒక మాన్యులర్ మెంబర్ కొడుకు.

ఆ పిల్లవాడు ఎక్కడ ఉన్నాడో ఎవరికీ తెలియదు. ఆ పిల్లవాడు ఎవరో కాదు, ఈ రోజు ఇక్కడ ఉన్న ఒక మాన్యులర్ మెంబర్ కొడుకు. ఆ పిల్లవాడు ఎక్కడ ఉన్నాడో ఎవరికీ తెలియదు. ఆ పిల్లవాడు ఎవరో కాదు, ఈ రోజు ఇక్కడ ఉన్న ఒక మాన్యులర్ మెంబర్ కొడుకు. ఆ పిల్లవాడు ఎక్కడ ఉన్నాడో ఎవరికీ తెలియదు. ఆ పిల్లవాడు ఎవరో కాదు, ఈ రోజు ఇక్కడ ఉన్న ఒక మాన్యులర్ మెంబర్ కొడుకు.

ఆ పిల్లవాడు ఎక్కడ ఉన్నాడో ఎవరికీ తెలియదు. ఆ పిల్లవాడు ఎవరో కాదు, ఈ రోజు ఇక్కడ ఉన్న ఒక మాన్యులర్ మెంబర్ కొడుకు. ఆ పిల్లవాడు ఎక్కడ ఉన్నాడో ఎవరికీ తెలియదు. ఆ పిల్లవాడు ఎవరో కాదు, ఈ రోజు ఇక్కడ ఉన్న ఒక మాన్యులర్ మెంబర్ కొడుకు. ఆ పిల్లవాడు ఎక్కడ ఉన్నాడో ఎవరికీ తెలియదు. ఆ పిల్లవాడు ఎవరో కాదు, ఈ రోజు ఇక్కడ ఉన్న ఒక మాన్యులర్ మెంబర్ కొడుకు.

350 2 మార్చి, 1995 రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకొని రాబడిన విషయములు (1) మొగల్‌పురా పోలీస్ స్టేషనులో జరిగిన ఫైరింగు గురించి

They (police personnel) were not ready to send the boys to the Hospital. How brutal they are, how cruel they are with innocent boys? They even threatened me and said that don't interfere otherwise we will kill you also.

اسکے تھوڑی دیر بعد ہی ساوتھ زون ڈی سی پی مسٹر انوراگ شرما مغل پورہ پولیس اسٹیشن پہنچ گئے۔ اس وقت ۲.۴۰ یا ۲.۳۰ ہو رہے تھے۔ ان سے بھی درخواست کیا کہ فوری ان زخمی لڑکوں کو ہاسپٹل روانہ کریں۔ انوراگ شرما ایک اچھے پولیس آفیسر ہیں میں ان کی تعریف کرینگے۔ میں نے کمشنر کے سامنے بھی یہ بات کہا ہوں۔ اور اس ہاؤز کے سامنے بھی یہ بات کہہ رہا ہوں۔ اگر انوراگ شرما صاحب اس وقت نہیں آتے تو ان لڑکوں کو مار دیا جاتا تھا۔ انوراگ شرما صاحب نے زخمی لڑکوں کو دواخانہ بھجوایا۔ اس کے بعد کمشنر پولیس اور ایڈیشنل کمشنر پولیس آئے۔ میں ان لوگوں سے کہا کہ جو بھی آفیسر فائر کیا ہے انھیں گرفتار کیا جائے۔ اگر ایک عام آدمی فائر کرکے کسی کو مار ڈالتا ہے تو اسے ۳۰۲ کے تحت گرفتار کیا جاتا تھا۔ انھیں بھی ۳۰۲ اور ۳۰۷ کے تحت گرفتار کیا جانا چاہیئے۔ اس طریقہ سے دن دھاڑے بچوں پر فائرنگ کی گئی۔ تلنگو دیشم گورنمنٹ کے اندر اس طریقہ سے ہو رہا ہے جب کہ مائناریٹیز ([illegible]) تلنگو دیشم کو ووٹ دیا ہے۔ یوں آندھرا پردیش کے مسلمان ([illegible]) ووٹ دیا ہے اس کا ہمیں یہ صلہ مل رہا ہے۔ ہمارے بچوں کے سینوں پر گولیاں چلائی جا رہی ہیں۔ جیف مسٹر صاحب دواخانہ جاکر ان زخمی لڑکوں کو دیکھا۔ مجھے معلوم ہوا کہ اندرا ریڈی صاحب نے بھی جاکر دیکھا ہے۔ جس لڑکے کے سینے پر گولی لگی ہے آج تک انھیں مرجس آگر نہیں دیکھا ہے۔ وہ لڑکا ابھی بھی بہت ہی سیریس ہے۔ اسکی جان کے لئے ابھی بھی خطرہ ہے۔ تین بھائیوں کو گرفتار کیا گیا انھیں ہتکڑیاں پہنائی گئی تھیں۔ کمشنر کے سامنے یہ سب کچھ ہو رہا تھا۔ میں نے ان سے پوچھا کہ یہ کیوں پہنایا جا رہا ہے تو کمشنر صاحب نے مجھے کہا کہ انھیں یہاں سے منتقل کیا جا رہا ہے۔ میں کمشنر سے درخواست کی ان لڑکوں کو چھوڑا جائے کیونکہ ان کے بھائی کی میت میں شریک ہوتا ہے۔ دو گھنٹوں کیلئے چھوڑنے پر راضی ہو گئے۔ انھیں چھوڑ دیا گیا۔ نعش پوسٹ مارٹم کرنے کے بعد ورثاء کے حوالہ کر دیا گیا۔ اولڈ سٹی کے مسلمانوں میں کتنا صبر و تحمل ہے کہ کوئی گڑبڑی نہیں ہوئی۔ بغیر کسی گڑبڑی کے کفن دفن کر دیا گیا۔ ان لڑکوں کے گھر میں دوسرے دن میں بہنوں کی شادی ہونے والی تھی۔ ان کا باپ قمرالدین نے پولیس اسٹیشن جاکر درخواست کی کہ میرے بیٹے کوئی غنڈے نہیں ہیں بلکہ کھیل کے میدان میں ہندوستان

కే లేట్ కిల్లింగ్ వాలే హైం. దూసరీ బాత్ యే హై మేరే ఘర్ మేం కల్ తీన్ లడ్కియోం కీ షాదీ హై షాదీ హోతే హీ మేం తూరంత్ తీన్ లడ్కోం కో పోలీస్ కే హవాలే కరూంగా. పోలీస్ వర్దీ పహన్ కర్ డ్యూటీ కర్ రహే హైం. ఉన్ కే దిమాగ్ మేం సిర్ఫ్ గోలీ కే ఔర్ కోయీ బాత్ నహీం హై. చీఫ్ మినిస్టర్ సాహబ్ కో ఖుష్ ఆమదీద్ కర్తా హూం వో ఏక్ పాక్ దిల్ రఖ్‌నే వాలే ఇన్సాన్ హైం. లేకిన్ ఆప్ కీ పీఠ్ పర్ కుర్సీ కే పీఛే కాయే మేం ఆకర్ కుఛ్ నహీం కర్నా చాహియే – మేరే తీన్ సవాల్ హైం. ఏక్ యే కి ఇస్ కీ జుడీషియల్ ఇంక్వైరీ కరవాయీ జాయే దూసరే యే కి జో లడ్కా మర్ గయా హై ఉస్‌కే వాలిద్ కో ఏక్‌స్‌గ్రేషియా దియా జాయే తీసరీ బాత్ యే హై కి జో భీ ఫైరింగ్ కర్‌కే మార్ దియా హై ఉన్‌పర్ ౩౦౨ కే తహత్ గిరఫ్తార్ కియా జాయే.

అయ్యా, సి.ఎం గారూ చాలా బాధగా ఉంది మీరు ఒకసారి ఆలోచించండి ఇటువంటి సంఘటనే మీకు జరిగితే ఎట్లా ఉంటుంది? ఏమిటిది? వాళ్ళ ఇంటికి వెళ్ళి చూడండి, ఎట్లా ఉందో పరిస్థితి?

శ్రీ ఎన్ టి రామారావు – అమాన్ అల్లాఖాన్ సాహబ్ జో ఆప్ నే కహా హై మైం నే ఉస్‌కో సున్ లియా హూం – కల్ హీ మేరే ఘర్ పర్ మిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ, వజాహత్ రసూల్ ఖాన్ ఔర్ మిస్టర్ సిద్ సజ్జాద్ ఆయే థే ఉన్‌హోంనే సారే తఫ్సీల్ హాలాత్ సునాయే – మైం నే సారే బాతోం కో సున్ లియా హూం గవర్నమెంట్ ఏక్షన్ లే రహీ హై – జరూర్ మైం ఇన్‌సాఫ్ కరూంగా – యే జో హాదిసా హువా – యే బడీ అఫ్సోస్ కీ బాత్ హై – ఆప్ కో ఉర్దూ సే బహుత్ ప్రేమ్ హై ఇస్‌లియే మైం ఉర్దూ మేం కహ్‌నే కీ కోషిష్ కర్ రహా హూం ఉస్‌కే బాద్ ఫిర్ మైం తెలుగు మేం కహూంగా – ఇస్ హాదిసా కీ వజహ్ సే హమారా సర్ షర్మ్ సే ఝుక్ రహా హై.

Sri N.T. Rama Rao (Contd.): After hearing this incident, I bent my head with shame because there is no necessity for firing on the students so inhumanely. They (police) can do some other thing, they can take action at the college level or at the school level where the incident has happened but the police should not have killed the student like this. I am so sorry for what has happened. Whatever action is necessary, I will take the same, in the matter of protecting the law and order in the State. I assure you. I told you also.

సారే జహాం సే అచ్ఛా హిందుస్తాన్ హమారా
హమ్ బుల్‌బుల్ హైం ఇస్‌కే చాహియే వో సలామ్ హోనే దో చాహియే తెలుగు హోనే దో – యా ఔర్ కోయీ హోనే దో – హమ్ దేశ్ కో అచ్ఛా కర్‌నే వాలే హైం – లా అండ్ ఆర్డర్ కా మస్లా హై – మైం జో భీ బోలతా హై ఇస్ పర్ ఆప్ భరోసా కీజియే – మైం జరూర్ ఏక్షన్ లూంగా – యే మైం వాదా కర్తా హూం.

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకొని రాబడిన విషయములు (1) మొగల్‌పురా పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఫైరింగు గురించి

ఉ 10 20 ఎమి జరిగిందో దానికి నేను చాలా బాధపడుతున్నాను సిగ్గుతో తలవంచుకుంటున్నాను ఒక విద్యార్థి ఆ విధంగా దారుణంగా పోలీసుస్టేషన్‌లో మరణించారంటే అది మా ప్రభుత్వానికే మచ్చగా భావిస్తున్నానని, వారికి సవినయంగా మనవిచేస్తున్నాను ఇటువంటి విధానం సాగడానికి నేను అంగీకరించను ఎవరయినా సరే పూర్తిగా దోషులను నిర్ధారించి వారిని శిక్షించడం జరుగుతుందని మీకు సవినయంగా మనవిచేస్తున్నాను అందుకే నేను ప్రత్యేకంగా ఈ విషయం పర్యవేక్షించడానికి ముస్లిం సోదరులను న్యాయవిచారణ చేయడానికి నియమించి వారిని సరయిన రిపోర్టు ఇవ్వమని చెప్పడం జరిగింది గులామ్ అహ్మద్, ఎం.ఎ బాసిద్‌గార్ని సంపూర్ణంగా పర్యవేక్షించి ఏ విధంగా జరిగింది, ఎందువల్ల జరిగింది చెప్పవలసిందిగా నేను వారిని ఆదేశించాను తప్పనిసరిగా సరయిన న్యాయం చేస్తామని నేను మీ ద్వారా ఈనాడు ఇక్కడున్నటువంటి గౌరవనీయులైన సభ్యులకు అమానుల్లాఖాన్‌గారికి, ఒవైసీగారికి ఇతర ముస్లిం సోదరులకు మనవిచేస్తున్నాను పూర్తిగా మా తెలుగుదేశం పార్టీ మీ సంరక్షణకు అంకితమై ఉంటుందని, మీ యొక్క బాధలను నివారించడానికి ప్రయత్నం చేస్తామని, ఏ విధమైన అన్యాయానికి పాల్పడదని మీ అందరికి సవినయంగా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను

మిస్టర్ స్పీకర్ – అమానుల్లాఖాన్‌గారు ప్లీజ్ కన్‌క్లూడ్

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్.– సర్, నేను మీ ద్వారా గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారికి చాలా ధన్యవాదాలు చెబుతున్నాను, చాలా చిత్తశుద్ధితో, వారు ఎంతో బాధతో జరిగిన దానికి రిప్లయి ఇచ్చారు, ఇందులో మాకు ఏమీ బెధం లేదు, కాని మావి మూడు డిమాండున్నాయి, మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి మనవి చెస్తాను, మీరు మెజిస్టీరియల్ ఎంక్వయిరి అన్నారు, మెజిస్టీరియల్ ఎంక్వయిరిలో ఎవరు ఉంటారు? ఆర్.డి.ఓ, ఉంటారు, గులామ్ అహ్మద్ కూడా ఆర్.డి.ఓ, ఆర్.డి.ఓ, మెజిస్టీరియల్ ఎంక్వయిరి అంటే సాటిస్‌ఫ్యాక్షన్ కాదు. ఇన్ ది డె – డెల్లెట్ జరిగింది. మీరు ఇప్పటికయినా పోలీసు స్టేషన్‌కు వెళ్లి చూడండి నెత్తురు కారుతోంది మీరు సస్పెండు చేశారు. అది పనిష్‌మెంట్ కాదు నేను ఇప్పుడు చెప్పినట్లు ఎవరయినా పై్రవేటు వ్యక్తి ఎక్కడయినా మర్డర్ చేస్తే 302 లో బుక్ చెస్తారు ఇనస్పెక్టర్, సబ్‌ఇనస్పెక్టర్, కన్సరన్డ్ ఫైర్ చేసిన వాళ్ల గురించి మా ఎంక్వైర్ డిమాండ్ ఒకటి ఉంది. వారిని 302 క్రింద బుక్ చెయండి దానికన్నా మెము కాంప్రమైజీకు రాము.మీరు వెంటనే వాళ్లను అరెస్టు చెసి బిహ్యాండ్ బార్ చెయాలి రెండవది. మెజిస్టీరియల్ ఎంక్వయిరి గురించి కాదు. హైకోర్టు సిటింగ్ జడ్జినీ ఎంక్వయిరి కమిషనుగా పెట్టి చెస్తెనె మా జనానికి ఫేవర్ చేసినట్లవుతుంది

Mr. Speaker:- You place your demands before the Government and conclude early because other Members have to speak on the subject.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ – ప్రాణాలు పోయాయి, వారు ఎంతో బాధపడుపడుతున్నారు· ఎక్స్‌గ్రేషియా ఒక లక్ష అని చెప్పారు, రు 5 లక్షలు ఇవ్వాలని కోరుతున్నాను ఇన్‌స్యూర్డ్ పర్సన్స్‌కు ఒక లక్ష ఇవ్వండి· మెజిస్టీరియల్ ఎంక్వయిరీ కాకుండా జుడిషియల్ ఎంక్వయిరీ పెట్టండి· వాళ్లను వెంటనే అరెస్టు చేయండి 302, 307 క్రింద బుక్ చేయండి మీరు ఆ విధంగా చేస్తేనే మాకు మీ ప్రభుత్వం పైన నమ్మకం ఉంటుంది· న్యాయం జరుగుతుంది, లేకపోతే లేదు

Sri Asaddudin Owaisi:- Hon'ble Speaker Sir, I thank the Hon'ble Chief Minister for using the kind words and taking swift action. But let me remind the Hon'ble Chief Minister that more action is to be taken i.e., the concerned Officers should be booked under Section 302 of I.P.C. and a murder charge should be framed against them.

The second point is that ex-gratia amount should be given to the next of deceased person and to the injured people. Sir, whatever has happened on 25th of this month that was a gross violation of human rights. The police people were sick in mind, they were poor in their judgment. This has shown that police people have given a 'hundred days' gift to Telugudesam Government by killing a small child of 15 years old. Sir, we had police encounters, political killings but for the first time in the history of Andhra Pradesh a child has been killed and that too in the police station. Sir, when a person is arrested and brought to the police station, how can that person take rifle? The person who died could have been saved if the police personnel present there had taken him to the hospital in right time. When I went to Bowenpally along with the Commissioner of Police to get those three young people released one of the yound persons told infront of the Commissioner of Police that they have pleaded with the police personnel to take Mr. Khaleem, who has died, to the hospital and that police personnel said that

These are not my words. The Commissioner of Police was present there. If the police personnel act in this way, what kind of rights are the people going to enjoy?

Sir, contrary to the report that appeared in the news papers that these boys were cheatig, I had personally talked to that Principal, Mr. Swaroop Sampathi. I can quote the report appeared in Andhra Jyothi on 26th where the Principal has categorically denied that those boys were cheating. The Principal told that it was an outside incident and police used their judgment and they had killed that person. I request the Hon'ble Chief Minister to book the concerned officials under Section 302 of I.P.C. and a murder charge should be framed against them. Sir, in this country every thing has a value but the blood of minorities does not have any value. Sir, the police constable who was injured was admitted in C.D.R. Hospital and the injured minority person was lying in Osmania Hospital. I do not know why this discrimination. Sir, Ms. Aruna Bahuguna, the Joint Commissioner of Police has the audacity to say in the newspapers that these children did something against the police. I request the Commissioner of Police to instruct these people to stop giving statements and they should be transferred immediately from there because they do not understand the pulse of the minority people. Sir, I put a question that if anybody is going against the wishes of the police, are you going to shoot them? If that is the case, then minorities will be forced to think and get justice through the barrel of the gun if justice is not done properly. I once again request that the culprits should be sent to the prison. These people should be an example to restore confidence in the minorities.

Sir, I thank you very much for the opportunity given.

Sri N.T. Rama Rao:- Sir, I am very sorry for what has happened on 25th of this month. Yesterday, he has come to me

and I have expressed my regrets also. It is a most unfortunate thing. I also commented that the police were hasty in doing things because there is a way for correction. The shooting and killing are not the solutions to our problems. I tell you openly that as requested by you, I immediately suspended te concerned Officials and asked for immediate enquiry by the muslim brothers only. I am much ashamed of what has happened and I have expressed my agony. We never expected, we never dreamt or we never thought that a poor student will be shot when he is going to the examination. My dear Sir, I apologise for what has happened. I promise that whoever may be the culprits, the Government will take action against them. I know the feelings of the minorities and you know my behaviour also.

مذہب نہیں سکھاتا آپس میں بیر رکھنا

No religion will ask us to kill each other. I am one with you. You can tell to your father also whom I know well. I will do justice for all the minorities. You need not have any doubt about it. I assure you that it is my urge and it is my pledge.

మిస్టర్ స్పీకర్ - బాల్‌రెడ్డిగారు మాట్లాడండి. ఉ 10 30

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. మరి మాకన్నా ముందుగా విద్యాసాగరరావుగారు ఇచ్చారా?

మిస్టర్ స్పీకర్.- విద్యాసాగరరావుగారు మీకన్నా ముందు ఇచ్చారు మీకు కూడా సమయం ఇస్తాను. బాల్‌రెడ్డిగారు మాట్లాడండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్).- అధ్యక్షా, శుక్రవారం రోజు మొగల్‌పురా పోలీసు స్టేషన్ వద్ద పోలీసు కాల్పులలో చాంద్‌పహిల్వాన్ కుమారుడు ఖలీంఖాన్ అనే విద్యార్థిని కాల్చి చంపిన దుస్సంఘటన నిజంగా అందరికి బాధాకరం. పోలీసు స్టేషన్ ఎదుట ఒక విద్యార్థిని కాల్చి చంపిన సంఘటన వినడం అనేది ఇదే మొదటిసారి అనుకుంటున్నాను ఈ దుస్సంఘటనలో మరణించిన ఖలీంఖాన్ కుటుంబ పరిస్థితులను చూసినట్లయితే మనకు ఎంతో బాధ కలుగుతుంది నిన్న రాత్రి చాంద్ పహిల్వాన్‌గారి

ముగ్గురి కుమార్తెల వివాహం కూడా వుండినది. అలాంటి శుభ సమయానికి ఒక రోజు ముందే ఈ దుస్సంఘటన జరగడం నిజంగా అందరికి బాధ కలిగిస్తున్నది పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలో కాఫీ కొట్టే పద్ధతి మంచిది కాదనేది అందరికి తెలుసు. ముఖ్యంగా తెలుగుదేశ ప్రభుత్వ విద్యాశాఖామాత్యులు ఈ పరీక్షలో కాఫీ కొట్టే పద్ధతికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవలసిన అవసరం వుండినది ఒక రోజు ముందు కాఫీ కొట్టారని ఆ విద్యార్థిపైన ఐ పి సి. 147, 353 సెక్షన్ క్రింద శుక్రవారం నాడు కేసు బుక్ చేసిన పరిస్థితి ఈ రిపోర్టు ద్వారా తెలుస్తున్నది కాఫీ కొట్టే సందర్భంలో విద్యార్థి తల్లిదండ్రులను పిలిచి అయినా ఇలాంటిది జరగకుండా చూడవలసిన బాధ్యత పోలీసులకు వుండినది కానీ రెండవ రోజు కూడా విద్యార్థులు బయటకు వెళ్ళిన తరువాత టీపులో అయిదుగురు అన్నదమ్ములను తీసుకువచ్చారు. ముఖ్యంగా పోలీసుల ప్రవర్తన ఎలా వుంటుందంటే – నేను అందరిని అనడం లేదు కొన్ని సందర్భాలలో పోలీసుల చేతులలో లారీలు వుంటే వారి చేతికి ఎవరు దొరికితే వారిని గొడ్డును బాదినట్లు బాదే పరిస్థితి. వాళ్ళ జీపులోకి వెయ్యంగానే కాళ్ళతోను, లారీలతోను ఈ రకంగా మానవత్వం లేకుండా పశుత్వంగా ప్రవర్తించే విధంగా కొంత మంది చేస్తూ వున్నారు ఇలా కొంత మంది పోలీసులు చేసే దురాగతానికి, విద్యాత్మిక పోలీసు కాల్పుల్లో చనిపోవడానికి కారణం అని నాకు అనిపిస్తున్నది దీని విషయంలో ముఖ్యమంత్రిగారు స్పష్టంగా ఇచ్చిన వివరణలో కొన్ని విషయాలను విస్మరించడం జరిగింది హిందూ, ముస్లింల యొక్క సమైక్యతను కొనసాగించడానికి, పాత పట్టణంలో శాంతి భద్రతలు కాపాడడానికి, అక్కడి ప్రజల మనో భావాలను దెబ్బతీయకుండా ఆత్మస్థైర్యంగా వుండే విధానంగా వివరణ ఇవ్వాలి కాని వారు ఇచ్చిన వివరణలో కేవలం విద్యార్థి చనిపోయిన దానికి బాధాకరంగా వున్నట్లు వున్నది ఆ సంఘటన ఏ రకంగా జరిగిందనేది పూర్తి వివరణ ఇవ్వనందుకు చాలా బాధగా వున్నది పూర్తి వివరణ యివ్వవలసిన బాధ్యత ముఖ్యమంత్రిగారికి వున్నది మరి ఎందుకు యివ్వడం లేదో అర్థం గాకున్నది నిన్న నేను పాత పట్టణం సందర్శించిన తరువాత అక్కడున్న పరిస్థితిని బట్టి మెజిస్టీరియల్ విచారణ సరిపోదని అనుకుంటున్నాను సిటింగ్ జడ్జితో జ్యుడీషియల్ విచారణ చేస్తే చాలా బాగుంటుంది ముఖ్యమంత్రిగారు కూడా స్పష్టంగా వివరణ ఎందుకు యివ్వలేకపోతున్నారో నాకు అర్థం కావడం లేదు జీపులో నుంచి దిగగానే అక్కడున్న ఒక హెడ్ కాన్‌స్టేబుల్ యొక్క ఎస్ ఎల్ ఆర్ గన్‌ను తీసుకుని ఖలీంఖాన్ అనే విద్యార్థి అక్కడున్న పోలీసులను చంపి పారేస్తానని బెదిరించిన విషయం వాస్తవమా, కాదా? అది ప్రజలకు తెలుపవలసిన బాధ్యత ప్రభుత్వానికి వున్నదా, లేదా? అదే గాకుండా అక్కడున్న అతని సోదరులే పోలీసుల లారీలను తీసుకుని పోలీసులపై విరుచుకుపడడం జరిగిందా, లేదా? అతని సోదరులు లారీలు తీసుకుని పోలీసులను. కొట్టడం, తిట్టడం జరిగింది అందులో ఇద్దరు ఇన్‌స్పెక్టర్లకు గాయాలయ్యాయి ఒక హెడ్ కానిస్టేబుల్ కాల్పులలో గాయపడ్డారని, ఇంకా 5, 6 గురు కూడా గాయపడ్డారనే విషయం తెలుపుతున్నారు అది ఎంతవరకు సమంజసం? ఒక దిక్కు పత్రికలలో వార్తలు వస్తున్నాయి. ఒక దిక్కు ప్రభుత్వం వివరంగా తెలపలేకపోతున్నది అందుచేత ఇది కట్టు కథగా భావించే పరిస్థితి ఏర్పడ్డది అంటే పోలీసులు విధి నిర్వహణలో ఆత్మస్థైర్యం కోల్పోయే విధంగా

ఈ వివరణ తెలుపుతున్నది కొంత మంది పోలీసులు చేసి వుండవచ్చు దుండగులు వుండ వచ్చు, దుర్మార్గులు వుండవచ్చు లేకపోతే పశుత్వంగా వాళ్ళు ప్రవర్తించి వుండవచ్చు కానీ పోలీసు డిపార్ట్‌మెంట్‌నే అవమానపరిచే విధంగా ఈ రకంగా ఒక్క మాట కూడా మాట్లాడకుండా వివరణ యివ్వడం ఎంత వరకు సమంజసం పాత పట్టణంలో పొందు, ముస్లిం సమైక్యత కొనసాగవలసిన అవసరం వున్నది ఎవరయినా అమాయకులు పోతే కాల్చి చంపే అధికారం పోలీసులకు ఎవరు ఇచ్చారు? కొంత మంది చేసిన ఈ దుర్మార్గపు చర్య వలన సర్వేన వివరణ యివ్వకపోతే పాత పట్టణంలో సమైక్యత కొనసాగుతుందా అని అడుగుతున్నాను· సామరస్యంగా వుండే అవకాశం ఈ ప్రభుత్వం కల్పిస్తుందా? ఆత్మస్థైర్యంగా వుండవలసిన అధికారులే ఇలా ప్రవర్తించడం ఎంత వరకు సమంజసం? ఒక విషయం ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను మహబూబ్‌నగర్‌లో జరిగిన విషయానికి ఎం·ఎల్·ఎ· చేసిన దుశ్చర్య చెప్పారు పోలీసులు చేసిన దుశ్చర్య స్పష్టంగా చెప్పారు మరి ఇక్కడ స్పష్టంగా ఎందుకు చెప్పలేకపోతున్నారు? మెజిస్టీరియల్ విచారణ గాకుండా జ్యుడీషియల్ విచారణ జరపమని కోరుతున్నాను ఇక్ష ముందు పరీక్షలు సాఫీగా జరిగేటట్లు ప్రభుత్వం చర్య తీసుకోవలసిన అవసరం వున్నది· పోలీసు కాన్‌స్టేబులను, ఇన్‌స్పెక్టర్‌ను సస్పెండ్ చేయడం సమంజసం· దానిని ఏ మాత్రం సమర్థించడం లేదు జ్యుడీషియల్ విచారణ పెడతారా, లేదా అనేది ముఖ్యమంత్రిగారు తెలపాలి· ఈ విషయంలో ఇంకోదానికి పోకుండా వుండాలని కోరుతున్నాను·

శ్రీ ఎన్·టి రామారావు.– అధ్యక్షా, గౌరవ సోదరులు చెప్పారు చాలా సంతోషం అపొంసే మన ధర్మంగా భావించబడిన దేశం ఇది· సర్వ మతం సమన్వయం కావాలని కోరే ఉద్దేశ్యం మనది అదే మన బిడ్డ అయితే ఏదయినా తప్పు చేస్తే మనం చంపము· వాడికి బుద్ధి చెబుతాము సరిగ్గా ప్రవర్తించమని చెబుతాము అలాగే కేవలం ఒక బాధ్యత కలిగిన అధికారులు చంపడం అన్నది వాళ్ళ స్వంత హక్కుగా తీసుకోకూడదని మనవిచేస్తున్నాను రక్షణ కోసం వుండాలి I am also here to protech law and order. Nobody can taken law into his own hands at his will. So, as a responsible Chief Minister, I say, I cannot allow this. So, I have taken quick action. We cann't kill a son when he commits a mistake. We warn him. We stop him from doing it. We will advise him not to commit mistakes on further occasions. Suppose if a son has killed, we are not going to order him to be killed, nor do we kill him. The Government has to take action. So, my dear friends, I am thankful for the advice you have given. I also express my concern. This is a popular Government where we are interested in all the people. I call you all my brothers and sisters. For the protection of the Government and for the protection

of the honour of the State, I am requesting your co-operation I have already ordered the enquiry to repose confidence in minorities. So, kindly receive it in that sense I am not prejudicial against any person.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి – ముఖ్యమంత్రిగారు నిజంగా మైనారిటీని కాపాడే వారు అయితే ఇన్‌డిషియల్ ఎంక్వయిరీ వేయమనండి

(ఇంటరప్షన్)

ఉ 10 40 శ్రీ ఎన్ టి. రామారావు:– న్యాయవిచారణకు ఆదేశించానని గుర్తుచేస్తున్నాను. I have appointed the muslim-official only, to enquire into the matter. Let me get report of it, then I will see.

శ్రీ వి జనార్దన్‌రెడ్డి – 304కు సంబంధించి ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను ఎందుకంటే, ప్రతి విషయానికి ప్రతిఒక్కరు మాట్లాడుతుంటే. లేచి చెపుతున్నారు నిజంగా అభినందించాలి. నెక్స్ట్ వచ్చే 304 వరకు అట్లాగే కూర్చోండి అట్లాగే రియాక్ట్ అయి చెపితే చాలా బాగుంటుంది. ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇక్కడ వుండేవారు అంతా నా సోదరులు, సోదరులులాగా భావిస్తున్నానని – కాని ముఖ్యమంత్రిగారు రాగానే మాకు వున్న సెక్యూరిటీని అంతా విత్‌డ్రా చేశారు ఎక్కడ సోదరులులాగా చూస్తున్నారో దాని విషయం తరువాత మాట్లాడతాము ఎంఎల్ఏ ఎవరు అయినా రక్షణ కల్పించాలని కోరితే, అందరి ఎంఎల్ఏల రక్షణను విత్‌డ్రా చేస్తుంటె ఎక్కడ సోదరులులాగా భావిస్తున్నారో నాకు తెలియడం లేదు అధ్యక్షా, 24వ తేదీన శ్రీ మహమ్మద్ ముస్తాఫా అలీఖాన్ అనే అబ్బాయి ఢిల్లీలో రెజలర్‌గా తన తండ్రి చనిపోవడంతో పోలీసు డిపార్టుమెంటులో పనిచేస్తున్నారు అతనికి ఇంగ్లీషు ఎగ్జామ్ యివ్వాలని శుక్రవారము పరీక్షకు వెళ్లాడు. లాల్‌దర్వాజ చౌరస్తా దగ్గర ఎగ్జామ్ సెంటర్‌లో, ఎగ్జామ్ రాస్తుంటే, కంప్లయింటు వచ్చింది శుక్రవారం కాపీ కొడుతున్నాడని తెలిసాక అడిగితే అతను తిట్టాడని చెప్పారు శుక్రవారం తిట్టాడు – తిట్టగానే పోలీసు స్టేషన్‌లోకి వెళ్లిపోయారు ఆయన కూడా ఇంటికి వెళ్లిపోయాడు తరువాత మళ్లి రెండవ రోజు అది టెన్షన్ బాగా పెరుగుతున్న ఓల్డ్ సిటి అక్కడ వున్న పోలీసు వారి బాధ్యత ఏమిటంటే, తగిన చర్య తీసుకోవాలి. వారు రెజలర్స్ అని కాపీ చేస్తున్నారని తెలిసినా, అనుకున్నా, అతన్ని ఎగ్జామినేషన్ సెంటర్‌లో ఆ పిల్లలను పట్టుకోవడానికి ప్రయత్నం చేస్తే వారి ఇద్దరు అన్నదమ్ములు అక్కడికి పోవడం మహమ్మదలీఖాన్, రియాసత్ అలీ ఖాన్ ముగ్గురు అన్నదమ్ములను ఇద్దరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు 6 – 8 కానిస్టెబుల్స్, రెండు జీపులలో (ఎటియు 5172) ఎగ్జామినేషన్ సెంటరు నుంచి పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారు .వారు నిజంగా కొట్టాలంటే పోలీసు వారి రివాల్వర్ గుంజుకోవాలంటే, పోలీసుస్టేషన్‌కు వెళ్లకముందె జీపులోనె కొట్టివారు, జీపులోనే

గుంజుకుపోయేవారు పోలీసువారు తీసుకెళ్ళుంటె అది జరిగింది పోలీసు వారు పట్టుకో గానే ఏమి జరిగిందో తెలియదు గాని, పోలీసువారు చక్కగా పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్ళడం జరిగింది పోలీసు స్టేషన్‌లో అక్కడ వారిని వుంచడం జరిగింది ముస్తఫ అలీఖాన్ అనే అబ్బాయి, నేను ఎగ్జామ్ వ్రాస్తున్నాను, నాకు ఏమీ తెలియదు అని చెప్పాడు నేపరులో వచ్చింది చెపుతున్నాను కాపీ కొడితే అంత మాత్రాన రెండు దెబ్బలు కొట్టేది వుండె ఇంకా ఏడ్నెనా మేస్తే ప్యానిక్యూషన్ చేసేది వుండె, కోర్టుకు పంపేది వుండె, లాకప్‌లో వుండాల్సింది సిన్న వారి తండ్రిని కలవడం జరిగింది ఆయన చెపుతున్నాడు – కూతుళ్ళ పెళ్ళి వుండే – సిన్న జరిగినా, ఈ రోజు పెళ్ళి చేస్తున్నాను – పెండ్లి క్యాన్సిల్ చేయడం లేదని చెప్పారు. నిజంగా, ముఖ్యమంత్రిగారు హాస్పిటల్‌కు వెళ్ళినపుడు వారి ఇంటికిపోయి సానుభూతి మాటలే బాగుండేది వారి కుటుంబ సభ్యుడు అప్పుడు చాలా విచారంగా, భాధాకరంగా వున్నారు నా కొడుకులు నిజంగా రెజిలర్స్ వున్నారు నేషనల్ ఛాంపియన్‌షిప్ గెల్చుకున్నారు వారిపై ఎటువంటి కేసు పోలీసు స్టేషన్‌లో లేదు వారికి ఎటువంటి కేసులతో సంబంధం లేదని చెప్పడం జరిగింది. అటువంటివ్యక్తిని పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్ళి పోలీసు స్టేషన్‌కు రాగానే రివాల్వర్ తలమీదపెట్టి, ఒకేసారి ఫైర్ చేసి చంపడం జరిగింది పోలీసువారు చెప్పేదం ఏమిటంటె, ముస్తాఫా అలీఖాన్ ఎపిఎసపి, ఎస్ఎల్ఆర్ గన్ లాక్కొని పోయాడని పోలీసు ఇన్స్పెక్టరు చెపుతున్నాడు నిజంగా అతను ఫైర్ చేస్తే నిజంగా లాక్కొనే శక్తి వుంటే జీపులో ఉన్నప్పుడే లాక్కొని పోయేవాడు కదా, పోలీసు స్టేషను పోయిన తరువాత ఇక్కడ వున్న ఎ పి ఎస్ పి కానిస్టేబుల్ ఎస్ ఎల్ ఆర్ గన్ లాక్కుని ఇన్స్పెక్టరును షూట్ చేస్తుంటె బయట ఎ పి ఎస్ పి కానిస్టేబుల్ చూసి కాల్పు చంపడం జరిగిందనేపరులో వచ్చింది మాదిరం జరిగింది అనినేను మనవిచేస్తున్నాను పోలీసువారు ఎందుకు యింత కక్ష కట్టాలో రివాల్వర్ తలకు పెట్టి అక్కడికక్కడ చంపడం జరిగింది అతని శవమును, సీరియస్‌గా అలీఖాన్ కాలి మీద రివాల్వర్ పెట్టి కాల్చితే బుల్లెట్ ఇక్కడ నుండి ఇక్కడికి వెళ్ళిపోయింది అదే పీరంగా శ్రీ మహమ్మద్ అలీఖాన్‌కు కడుపులో షూట్ చేస్తే అతను కూడా సీరియస్‌గా ఎడ్మిట్ అధ్యక్షా బులెట్ లోపల నుండి బయటకు పోయి చాలా ఎత్తుకుపోయి వున్నాయి పోలీసు వారు రక్షణ కల్పిస్తున్నారు అని ప్రజలకు నమ్మకము, విశ్వాసము వుండాలి ముఖ్యంగా, ప్రభుత్వం నడిపించే వారి మీద – మంత్రుల మీద, ముఖ్యమంత్రిగారి మీద నమ్మకం వుండాలి ఆ విధంగా ప్రవర్తిస్తే క్రింద వున్న వ్యక్తులు కూడా అదే విధంగా ప్రవర్తిస్తారు ముస్తఫా అలీఖాన్ 15 సంవత్సరాల యువకుడు 10వ తరగతి ఎగ్జామ్స్ వ్రాస్తున్నారు అతనిని అక్కడికక్కడే కాల్చివంపడం జరిగింది మీ ద్వారా మనవిచేసేది ఏమిటంటే, యిటువంటి ఇన్సిడెంట్లు జరగకుండా వుండాలంటే, వారిపై 302 క్రింద కేసు బుక్ చేయాలి ఎవరు అయితే ఫైర్ చేశారు అంటున్నారో వారిపై మర్డర్ కేసు బుక్‌చేసి ఇమ్మీడియేట్‌గా అరెస్టు చేసి, రిమాండుకు పంపించాలి ఇంకొకటి, దీనికి పోలీసు వారు చెప్పిన వర్షన్ ఒక రకంగా వున్నది, నిజంగా జరిగింది ఇంకొకటిగా వుంది ముగ్గురికి బుల్లెట్లు తగిలాయి. న్యాయ విచారణ జరిపించండి ముఖ్యమంత్రిగారు ఇప్పటిదాకా ఎన్నో మాటలు చెప్పడం జరిగింది వారి మాటల మీద ప్రజల నమ్మకం, విశ్వాసం వుండాలంటె,

వారు తీసుకున్న కార్యక్రమాలు చాలా బాగా వున్నాయని ప్రజలు అభినందించాలి అంటే, సిట్టింగ్ హైకోర్టు జడ్జితో ఎంక్వయిరీ చేయించండి. 302 కింద కేసు బుక్ చేయండి. వారు తప్పు చేస్తే వారిని శిక్షించండి చనిపోయిన కుటుంబాలవారికి లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా యివ్వాలి గాయపడిన వారికి రు 50,000 ఎక్స్‌గ్రేషియా యివ్వాలి. పోలీసువారు ఫైరింగులో చనిపోయినవారికి లక్ష రూపాయలు యివ్వడం జరిగింది ఇప్పుడు, వీరు నవయువకులు, చాలా బాధగా వున్నది పోలీసువారు రక్షిస్తున్నారా, చంపుతున్నారా అనే విషయం వున్నది పోలీసు స్టేషన్ ఒక రాక్షసుల స్టేషన్ అని ఉన్నది దీనికి సరైన న్యాయం జరగాలంటే, హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించండి? లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి మరియు పోలీసు అధికారులు ఎవరు అయితే బాధ్యులుగా వున్నారో వారిపై 302 సెక్షన్ క్రింద కేసు బుక్ చేస్తే నిజంగా న్యాయం చేసినవారవుతారు లేకుంటే, మళ్లీ మళ్లీ ప్రజలను మోసం చేసినవారవుతారు

(ఇంటరప్షన్)

శ్రీ పి నాగేశ్వరరావు – ఈ రోజు సెన్సిటివ్ ఇష్యూ మీద డిస్కస్ చేస్తున్నాము ముఖ్యమంత్రిగారు స్పందించి స్టేట్‌మెంట్ ఇచ్చారు స్టేట్‌మెంటులో పాజిటివ్ యాస్పెక్టు ఉ 10 50 గురించినేను పరిశీలన చేసి చెపుతున్నాను ఎందుకంటే, ఎంక్వయిరీ ఆఫీసర్ శ్రీ గులాం మహమ్మద్‌గారు నాకు తెలుసు. మంచి ఆఫీసరు అయన ఏది ఏసు అయినప్పటికీ సంఘటనలు ఒక దానితో ఒకటి సరితూగడం లేదు ఓవైసీగారు, అమానుల్లాఖాన్‌గారు కూడా ఈ విషయం మీద మాట్లాడారు అక్కడ రెండు వెర్షన్స్ వున్నాయి జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేస్తేనే అత్యంత న్యాయసమ్మతంగా వుంటుందని మనవిచేస్తున్నాను ఏది ఏమైనప్పటికీ, ముఖ్యమంత్రిగారు కూడా చెప్పినట్లుగా పాయింట్ బ్లాంక్ నుంచి కాల్చడం అనేది బాధాకరమైన విషయం ఆ యొక్క అధికారులను సస్పెండ్ చేయడానికి కావలసిన ఏర్పాట్లు చేసినందుకు సంతోషం. 24వ తారీఖు జరిగిన సంఘటన గురించి జనార్దన్ రెడ్డిగారు కూడా చెప్పారు. 24వ తారీకు కాపియింగ్ జరిగిన తరువాత, ఇది చాలా సెన్సిటివ్ యిస్యూ అయినందున పబ్లిక్ అసెంబ్లీ మెజర్స్ తీసుకొని వుంటే 25వ తారీకు సంఘటన జరగడం, కాల్పుల దాకా రావడం జరిగివుండేది కాదు కొంత లాప్స్ కనబడుతోంది పై సంఘటన విషయంలో జ్యుడిషియల్ ఎంక్వయిరీ చేయడం న్యాయసమ్మతంగా నేను భావిస్తున్నాను. గాయాలు తగిలిన వ్యక్తులను ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చినట్లుగా చెప్పారు పోలీసులను సి డి ఆర్ ఆసుపత్రిలో చేర్చారు గాయపడిన వ్యక్తులను కూడా మంచి ఆసుపత్రులలో వుంచి చికిత్స జరిపించండి. వారికి (గాయపడిన వ్యక్తులకు) ఏ హాస్పిటల్‌లో చికిత్స జరిపిస్తే తృప్తిగా వుంటుందో, ఆ ఆసుపత్రిలో చేర్పించండి. అందుకు కావలసిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఉస్మానియా ఆసుపత్రి కామన్ ఆసుపత్రి అనీ, సి డి ఆర్ ఆసుపత్రి స్పెషల్ ఆసుపత్రి అనీ ప్రజలు అభిప్రాయపడే అవకాశం రానీయకండి ఇది ఎంతో సెన్సిటివ్ యిస్యూ కాబట్టి 304 క్రింద డిస్కస్ చేస్తున్నాము. కేసులను ఏయే సెక్షన్స్ క్రింద పెట్టారు? మర్డర్ కేసులను 302 సెక్షన్ క్రింద బుక్

చేయవలసి వుంటుంది. లేనట్లయితే ప్రజలలో వేరే అభిప్రాయం ఏర్పడుతుంది ఇటువంటి సెన్సిటివ్ యిస్యూల విషయంలో రాగద్వేషాలకు అతీతంగా, ఓట్ల రాజకీయం కోసం కాకుండా పక్షపాతరహితంగా వ్యవహరించవలసిందిగా కోరుతున్నాను సిట్టింగ్ జడ్జితో జ్యుడిషియల్ ఎంక్వయిరీ జరుపవలసిందిగా కోరుతున్నాను ఆ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా యివ్వాలి గాయపడిన వ్యక్తులకు మంచి ఆసుపత్రిలో చికిత్స జరగడం కూడా అవసరం పాజిటివ్‌గా రెస్పాండ్ అయినందుకు వారిని (ము. వ్యమంత్రిగారిని) అభినందిస్తున్నాను

శ్రీ ఎం ఎ గఫూర్ (కర్నూలు) – అధ్యక్షా, ఈ సంఘటనకు సంబంధించి దయచేసి అధికార పార్టీ సభ్యులు కూడా రాజకీయంగా చూడవద్దని మనవిచేస్తున్నాను ప్రజలు ఈ ప్రభుత్వం మీద పోలీసు వ్యవస్థ మీద విశ్వాసం వుంచాలా వద్దా అని ఆలోచించే సమస్యగా చూడాలని నేను కోరుతున్నాను. మనమంతా ప్రజాప్రతినిధులుగా, ప్రజల తరపున యిక్కడ వున్నాము ప్రజలకు సేవ చేయడం కోసం ప్రభుత్వంలో వున్న ఏ అధికారికి కూడా ప్రజలను కాల్చి చంపే హక్కు లేదు అని మనం చెప్పడానికి ప్రయత్నించవలసిన అవసరం వుంది పోలీసులు అసంతృప్తి చెందుతారని, వారి మొరల్ పోతుందనే పద్ధతిలో స్పీకర్ ప్రతినిధులు వ్యవహరించడం మంచిది కాదు ఆ విధంగా ప్రభుత్వం మీద విశ్వాసం కాపాడ లేమని తెలియజేస్తున్నాను విద్యార్థులు కాషీ కొట్టినట్లుగా చెప్పారు కాషీ కొట్టిన వారిని డిబార్ చేసే అధికారం ప్రభుత్వానికి వుంది. అందుకు వ్యవహరించే పద్ధతి వేరుగా వుంటుంది ఇది చాలా సిగ్గుచేట్టిన విషయం ఒకరోజు ముందుగానే క్వశ్చన్ పేపర్స్ లీక్ అవుతూవున్నా అందుకు బాధ్యుల్నెన ఒక్క ఆఫీసర్‌ను కూడా సస్పెండ్ చేయలేని ఈ ప్రభుత్వం కాషీ పేరుతో పరీక్షలకు వెళ్లిన వారిని కాల్చి చంపడం అమానుషం కావాలంటే పరీక్షలు అయిన తరువాత అరెస్టు చేయవచ్చు. పరీక్షలు వ్రాయకుండా డిబార్ చేయవచ్చు ఆన్సర్ షీట్స్‌ను దిద్దకుండా యిన్‌వేలిడ్ చేయవచ్చు కానీ తుపాకులతో తీసుకువెళ్లి, దేశద్రోహులు అనే లాగా పోలీసు స్టేషనులో కాల్చడం అమానుషం, పాశవికం, దారుణం, అక్రమం ధీనికి మించిన మాట లేదు ముఖ్యమంత్రిగారికి ఒక విషయం మనవిచేస్తున్నాను ముఖ్యమంత్రిగారు చాలా సరి అయిన పద్ధతిలో స్పందిస్తున్నారు నేను కోరేది ఏమంటే, ప్రభుత్వం మీద విశ్వాసం పెంచుకోవాలంటే జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయండి మెజిస్టీరియల్ ఎంక్వయిరీతో న్యాయం జేయలేరు ముస్లిం ఆఫీసర్లతో ఎంక్వయిరీ జరుపుతున్నట్లుగా చెప్పారు. కానీ యిది హిందూ, ముస్లిం సమస్య కాదు ఆఫీసరు ఆఫీసరే. ఖాకీ తొడిగిన వారు ఖాకీ తొడిగిన వారిని కాపాడతారు మీరు జ్యుడిషియల్ ఎంక్వయిరీ అయినా జరిపించండి, లేదా సెక్షన్ 302 మరియు సెక్షన్ 307 క్రింద వారి మీద (పోలీసు ఆఫీసర్స్) కేసులు బుక్ చేస్తే మేము నమ్ముతాము న్యాయ విచారణ జరగకుండా మెజిస్టీరియల్ ఎంక్వయిరీతో లాభం లేదు జ్యుడిషియల్ ఎంక్వయిరీలోనే వాస్తవాలు బయటపడతాయి ఎస్.ఐ గారితో సహా బాధ్యుల్నెన వారిమీద 302, 307 సెక్షన్స్ క్రింద కేసులు బుక్ చేస్తేనే తప్ప ఈ ప్రభుత్వం మీద విశ్వాసం పెరగదు మైనారిటీస్ మీద ఈ రకంగా జరగడం నిజంగా బాధాకరం. వారికి విశ్వాసం కలిగించ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నష్టపరిహారం విషయం కూడా చెప్పవలసిందిగా తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను

Mr. Speaker:- Now, the reply from the Government please.

(Interruptions)

I have given sufficient time. I have given chance to one from each party, The rest will seek clarifications, after the reply is given by the Government. I have given chance to all the opposition parties.

(Interruptions)

Please take your seats. After the reply is given by the Government, you can seek clarification.

శ్రీ డి నాగేందర్ - అధ్యక్ష, సీటీ ఎం ఎల్ ఏ లకు అవకాశం యివ్వండి

మిస్టర్ స్పీకర్ - దయచేసి తను తమ సీట్లలో కూర్చోండి రిప్లయ్ తరువాత అవకాశం యిస్తాను

శ్రీ యస్.టి రామారావు - ఇందులో నేను వ్యక్తిగతంగా లేదు. ఒక విద్యార్థిని కాల్చి చంపారు అనే విషయం తెలియగానే మీతో పాటుగా నేను కూడా ఆ బాధను భరిస్తానాని సవినయంగా మనవిచేస్తున్నాను మెజిస్టీరియల్ విచారణ ఎల్ల న్యాయం జరగదు అని మీరు అనుకుంటే జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయిస్తాను మనం అందరం ఒక విషయం గ్రహించవలసిన అవసరం వుంది ఇందులో ఎవరు కూడా ఏ మాత్రం మధ్య పెట్టవలసిన అవసరం లేదని మనవిచేస్తున్నాను. A student has been killed that itself is a big shame for all of us. That is why I have ordered for a Judicial Enquiry. అదే విధంగా ప్రత్యేకంగా ఇతను ఒక విద్యార్థి కాబట్టి, దారుణంగా హత్య చేయబడ్డాడు కాబట్టి, ముఖ్యమంత్రి నిధి నుండి రు 50 వేలు ఎక్స్‌గ్రేషియా యిస్తానాని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి.- మరో 50 వేలు యిస్తే ఒక లక్ష అవుతుంది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి - గాయపడిన వారికి కూడా ఎక్స్‌గ్రేషియా యివ్వమనండి

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్.- దయచేసి సీట్లలో కూర్చోండి

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ - అధ్యక్షా, ఒక్క నిముషం మైక్ యిప్పించండి

శ్రీ వి జనార్ధన్‌రెడ్డి - గాయపడిన వారికి కూడా ఆర్థిక సహాయం చేయమనండి

శ్రీ యస్ టి రామారావు - అధ్యక్షా, నేను ప్రత్యేకంగా ఆదేశాలు యిచ్చాను వారిని ఆసుపత్రిలో చేర్చి మందులు యిస్తున్నారు వారిని జాగ్రత్తగా గమనిస్తున్నారు అని మనవిచేస్తున్నాను With all my simplicity I have given that.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - అధ్యక్షా, వారిని 'నిమ్స్'లో ఎడ్మిట్ చేయమనండి. ఉస్మానియా ఆసుపత్రిలో వసతులు బాగా లేవు వేరే మంచి ఆసుపత్రిలో ట్రీట్‌మెంట్ యిప్పించమనండి

Mr. Speaker:- All precautions will be taken by the Government. Let us go to second 304 please. All demands have been met by the Government. What is that you want further? Law will take its own course.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ - అధ్యక్షా, నా గొంతు పూడుకుపోయింది. మీరు మా రెస్క్యూకి రావాలి జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయించడానికి ఒప్పుకున్నందుకు మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అధ్యక్షా, జ్యుడిషియల్ ఎంక్వయిరీతోబాటుగా సెక్షన్ 302, 307 క్రింద కేసులు కూడా బుక్ చేయవలసిందిగా కోరుతున్నాను

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్.- తరువాతి 304 తీసుకుందాము

Sri Asaduddin Owaisi:- Mr. Speaker Sir, the dead person has got Rs. 50,000/- but for a person who got two bullet injuries, one in thingh and one in hand is not given anything. He is a sports-man and now he has no support for his livelihood. Police people are in C.D.R. hospital. These people are in Osmania General Hospital. What is this, Sir?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి - సార్, మేము ఒక సూచన చేస్తాం సార్, మేము చెప్పే సూచనలు నచ్చకపోతే రిజెక్టు చేయండి సార్. ఉ 11 00

Sri Asaduddin Owaisi:- Sir, police people are taken to C.D.R. and these people are in Osmania. What is this disparity Sir?

(Interruptions)

Mr. Speaker:- Please take your seats.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ - సార్ నేను చెప్పేది వినండి సార్

శ్రీ ఎస్ టి. రామారావు - అధ్యక్షా, గాయపడ్డవాళ్లను 'నిమ్స్'లో చేర్పించడానికి మాకెట్టి అభ్యంతరం లేదు కాని పిల్లవాడి తండ్రి చెప్పాడు ఉస్మానియాలోనే ఉంచమని, we have no objection. ఎక్కడైనా వారు కోలుకోవడమే మా ఆకాంక్ష

(శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ మాట్లాడానికి ప్రయత్నించారు).

Mr. Speaker:- Please take your seats. I am not allowing anybody. I will not allow further. Sufficiently it is answered by the Government Judicial enquiry and payment of exgratia have been ordered.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - సార్ · చిన్న సూచన

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ టేక్ యువర్ సీట్.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - అధ్యక్షా, మేము చెప్పేది ముందు వినండి, మంచిగా లేకపోతే రికార్డు చేయండి.

(ఈ దశలో గౌరవ ముఖ్యమంత్రి సభ నుండి నిష్క్రమిస్తూ ఉండగా ·)

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు వెళ్లిపోతున్నారు, ఒక నిమిషం కూర్చోమని చెప్పండి

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్.- సార్ జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయడానికి ముఖ్యమంత్రిగారు ఒప్పుకొన్నారు కాని ముందు పోలీసులను అరెస్టు చేయండి

Mr. Speaker:- Law will take its own course. Let us go to second 304 please.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, there are other 304s. Have they been postponed? If time permits they can also be taken Sir, otherwise we can take it tomorrow.

Mr. Speaker:- All te 304s posted for to-day will be takenup as far as possible. Now, second 304 - regarding killing of 8 persons....

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – సార్, ముఖ్యమంత్రిగారు ఇక్కడ ఉంటే బాగుంటుంది

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు.– స్పీకర్ సార్ పేపర్స్ లీకేజ్ మీద ఉన్న 304 తీసుకోండి, ముందు.

మిస్టర్ స్పీకర్ – ఇవాళ ఉన్న అన్నీ 304లు తీసుకొందాం

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – సార్ ముఖ్యమంత్రిగారిని ఒకసారి పిలిపించండి బాగుంటుంది దిస్ ఈజ్ ఏన్ ఇంపార్టెంట్ ఇష్యూ

మిస్టర్ స్పీకర్.– మీరు స్టార్ట్ చేయండి లెటజ్ సేవ్ టైమ్.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి – సార్ ఇంత ఇంపార్టెంట్ ఇస్యూ వచ్చినపుడు ముఖ్య మంత్రి లేకపోతే ఎట్లా సార్? ఇందులో ఒక క్యాబినెట్ మినిష్టర్ ఇన్‌వాల్వ్ అయ్యాడు అందుకే ముఖ్యమంత్రిని రమ్మంటున్నాను ఇందులో పరిటాల రవి ఇన్‌వాల్వ్‌మెంట్ ఉంది

(కాంగ్రెస్ బెంచీల నుండి అంతరాయం)

Mr. Speaker:- Now, 2nd 304 please.

(Interruptions by Sri Mohd. Amanullah Khan)

What do you want Mr. Ammanullah Khan? Let us not prolong the issue. You are wasting the time.

(Shouts of "All the C.M.")

At the time of reply he may come The other Ministers are here. The entire Cabinet is here. I cannot call any one. Let us save the time. Please go on discussing. Why do you want to waste the time? Whenever he has to answer, he will come. Please take your seat.

(Sri P Janardhan Reddy on his legs)

Please take your seat. Let us discuss the issue first Mr. Janardhan Reddy if you want to raise any allegation against any person you have to give me a notice

Now, tea-break for half an hour.

(The House then adjourned at 11.03 a.m. for tea break)

(టీ విరామం తర్వాత ఉదయం 11 35 గంటలకు సభ తిరిగి ప్రారంభమ్మనది)

(సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

(2) అనంతపురం జిల్లా యాడికి మండలం బికేపల్లి గ్రామము దగ్గర జరిగిన పోలీసు సంఘటన గురించి

శ్రీ వంకా సత్యనారాయణ:– సార్, కమీ మోషన్సుకు టైము ఇవ్వాలి

మిస్టర్ స్పీకర్ – తగినంత సమయం యిచ్చాను· ఆ గడువు లోపున సీరు కట్ మోషన్సు యివ్వాలి

శ్రీ పి నాగేశ్వరరావు – సాయంత్రం వరకూ సరిపోదు సార్ రేపు ఉదయం వరకూ సమయం యివ్వండి సార్

మిస్టర్ స్పీకర్ – ఓ·కే· అలాగే

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – కన్వేయన్స్ అపైర్ ఎప్పటికి పోస్ట్‌పోన్ చేశారు సార్·

మిస్టర్ స్పీకర్ – డోంట్ టు వేస్ట్ టైమ్ ఆన్సర్ అన్నాను అది రికార్డులోకి వెళ్లింది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారుంటే బాగుండేది. అధ్యక్షా, అనంతపురం జిల్లా, తాడిపత్రి తాలూకా చిక్కేపల్లి గ్రామంలో నిన్న ఉదయం 11 గంటలకు శ్రీ నారపరెడ్డిగారు, వారి కుమారులు, కుటుంబసభ్యులు ఎ పి 02 2394 నెంబరు గల జీపులో వెడుతూ వుంటే 'యాడి'కి సమీపంలో మందు పాతర పెట్టి పేల్చడం జరిగింది ఆ జీపులో సిద్ధవటం నారపరెడ్డి. తన ముగ్గురు కుమారులు రామమోహనరెడ్డి, రామసుబ్బారెడ్డి, వెంకటనారాయణరెడ్డి యింకా వారి కుటుంబ సభ్యులు పురుషోత్తమరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి యింకా లక్ష్మిరెడ్డి, పుల్లన్న వున్నారు. ఈ ఎనిమిది మంది గత ఎన్నికలలో తాడిపత్రిలో దివాకరరెడ్డిగారికి సహాయపడి కాంగ్రెసుపార్టీకి కష్టించి పనిచేశారు. ముఖ్య మంత్రిగారు యింతకు ముందు స్టేట్‌మెంటు యిస్తూ రాయలసీమలో ఫాక్షన్సు ఉన్నాయని చెప్పారు నేను మనవి చేసేదేమంటే, తగాదాలు ఉన్న సంగతి అందరకూ తెలిసిందే. ఈ తగాదాల్లో బాంబులు వేసుకోవడం జరిగింది గానీ, యిలా ఎప్పుడూ మందు పాతరలు పేల్చలేదు. రాయలసీమలో అన్ని పార్టీల వారూ ఉన్నారు ఇటువంటి సంఘటన ఎప్పుడూ జరగలేదు నేను మీ ద్వారా మనవిచేసేది ఏమిటంటే, నిన్న జరిగిన ఈ సంఘటన చాలా రాక్షసత్వం, దురాగతం, మూర్ఖత్వంతో కూడుకున్నదని తెలియజేస్తున్నాను. 11 40
తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి, ఇప్పటికి 106 రోజులయితే, అక్కడ 106 మర్డర్లు జరిగాయి ఎంతోమంది కాంగ్రెస్ కార్యకర్తలను మర్డర్ చేయడం, మాజీ ఎం ఎల్ ఏ రవీంద్రారెడ్డిగారి ఇల్లు పేల్చడమే కాక గోరంట్లలో ఈ విధంగా సుమారు 10, 15 ఇళ్లను పేల్చివేయడం జరిగింది అసలు అనంతపూర్ జిల్లాలో లా అండ్ ఆర్డర్ ఉందా లేదా అనే అనుమానం కలుగుతోంది నారపరెడ్డిగారి జీప్ ఏ వూరు వెళుతుందో తెలుసుకొని మూడు మందుపాతరలు పెట్టి అవి ఒక్కసారే పేల్చడం జరిగింది ఈ విధంగా గతంలో, మహబూబ్‌నగర్ జిల్లాలో పరదేశి నాయుడు విషయంలో జరిగింది. ఈ పరదేశి నాయుడు అనే ఎస్ పి. నక్సల్స్‌కు తెలియకుండా బస్‌లో వెడుతుంటే, అతని దారి గమనించి మందుపాతర పేల్చడం జరిగింది ఇది అంతకంటే కూడా బలమయిన మందు పాతర అని చెప్పడం జరిగింది ఇది పీపుల్స్ వార్ గ్రూప్ కంటే కూడా పవర్‌ఫుల్ మందుపాతర అని అంటున్నారు. ఇందులో 8 మంది కార్యకర్తలు దారుణంగా చనిపోవడం జరిగింది. బ్లాస్ట్ అయిన శవాలు 200 మీటర్లు వెళ్లి పడడం జరిగింది. కాళ్లు ఒక వైపు, చేతులు ఒకవైపు, తల ఒకవైపు, కొన్ని భాగాలు చుట్టుపక్కల చెట్లమీద పడి అసలు శవాలను గుర్తించలేని పరిస్థితి ఉంది వీటికి ఒక 50 మీటర్ల దూరంలో లక్ష్మినారాయణ రెడ్డి అనే తెలుగుదేశం పార్టీ నాయకుడి శవం కూడా దొరకడం జరిగింది స్థానిక ఎస్ పి ఈ 8 మంది కార్యకర్తలను, ఆ తెలుగుదేశం నాయకుడిని కూడా గుర్తించారు మందు పాతరలను కూడా రిమోట్ కంట్రోల్ ద్వారా పేల్చడం జరిగిందని తెలుస్తున్నది నేను రాజకీయాలలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకూ చూస్తే, ఏ పొలిటికల్ పార్టీ కూడా ఈ

రూలు - 304 క్రింద ప్రాధాన్యత దృష్టికి తీసుకొని రాబడిన విషయములు (2) అనంతపురం జిల్లా యాడికి మండలం చిక్కేపల్లి గ్రామము దగ్గర జరిగిన ప్రేలుడు సంఘటన గురించి

ఈ విధంగా మందుపాతర పేల్చివంపడం జరగలేదు బాగా బ్రెయినింగ్ ఇచ్చి ఈ దారుణం చేశారంటే, ఈ సంఘటన వెనుక ఎవరో ఉన్నారనేది ఇక్కడ గమనించవలసిన విషయం పేపుల్స్ వార్ గ్రూప్ వారి వద్ద బ్రెయినింగ్ తీసుకొని వారికంటే నైపుణ్యంగా మందుపాతర పేల్చి ఒకే కుటుంబ సభ్యులందరినీ పొట్టన పెట్టుకోవడం చాలా అన్యాయం

(శ్రీమతి వై. సీతాదేవి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ప్రమాదం జరిగిన తరువాత స్థానిక పోలీసులు అక్కడకు వెళ్లి ఈ విషయాలు నిర్ధారించడం జరిగింది. వాలుగు రోజుల క్రితమే దివాకరరెడ్డిగారి ఇల్లు సోదా చేశారు అక్కడ వుండే కాంగ్రెస్ కార్యకర్తలను ఎందుకు ఈ విధంగా వేధిస్తున్నారు? అధికారంలో ఉన్న ఏ పార్టీ అయినా, అందరినీ రక్షించాలి. ఒకసారి ఒక గవర్నమెంట్ అధికారంలో ఉంటుంది, మరొకసారి మరొక గవర్నమెంట్ అధికారంలో ఉంటుంది తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రాగానే కాంగ్రెస్ కార్యకర్తలందరూ కనిపించకుండా పోవాలంటే అది ఏ మాత్రం న్యాయమో అర్థం చేసుకోవాలని కోరుతున్నాను ఎంత నైపుణ్యంగా ఈ పని చేశారంటే పి.డబ్ల్యు.జి.తో సంబంధం వున్న వాళ్లు దీని వెనుక వున్నారనేది నిర్వివాదాంశం ఇంతకు ముందు కొండపల్లి సీతారామయ్య ఒక డెయిలీకి ఇంటర్వ్యూ ఇస్తూ అన్నారు పరిటాల రవి వారి కుటుంబసభ్యుల వద్దకు వెళ్ళారనీ, వాళ్ల మనుమరాళ్లను కలిశారనీ చెప్పడం జరిగింది. అవంతపూర్ జిల్లాలో ఇటువంటి సంఘటనలు జరుగుతుంటే . . .

Sri P. Ashok Gajapathi Raju:- He has mentioned the name of the Minister. Has he given the notice to the Chair? If he has not given the notice, that may kindly be expunged from te records.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- దానికీ దీనికి ఎందుకు సంబంధం లేదు? 304లో మనం డిస్కషన్ చేస్తున్నాము. నోటీసు ఇచ్చే అవసరం లేదు

ఛైయిర్‌పర్సన్:- జనార్ధన్‌రెడ్డిగారూ, మీరు పేర్లు చెప్పవద్దు. పేర్లు లేకుండా మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇందులో కార్మిక శాఖామంత్రి పరిటాల రవికి ప్రత్యక్ష సంబంధం ఉంది. అయన ఇష్టప్రకారం అక్కడ లా అండ్ ఆర్డర్ జరుగుతోంది అని మనవి చేస్తున్నాను. కొండపల్లి సీతారామయ్య తన డైరీలో పరిటాల రవికి మా పార్టీతో సంబంధం ఉంది అని రాసుకున్నారు.

Sri P. Ashok Gajapathi Raju:- Even if it is a matter under Rule 304, he has to abide by the Rules of this House.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – లక్ష్మీపార్వతిగారికి ఇటువంటి వాళ్లే కావాలి. మద్దతు ఇవ్వడానికి ఈ విధంగా మాజీ నక్సల్లైట్లను పెట్టుకొని, మందు పాతరలు పెట్టి 9 మందిని కాల్చివేసిన దానికి మీ మంత్రిగారే బాధ్యులు

ఛెయిర్‌పర్సన్ – దయచేసి ఒక్క విషయం వినండి· మీరు పబ్లిక్కు మ్యాటర్ పర్టెన్ చేసి మాట్లాడండి మీరు పేర్లు పెట్టవద్దు· కాంగ్రెస్‌వాళ్లు గానీ, టీ-డి-పి-వాళ్లు గాని అందరూ మనుషులే మీరు పేరు పెట్టి చెప్పాలంటే కంప్లయింట్ ఇవ్వాలి· పేరు పెట్టకుండా, సబ్జక్టు మీద మాట్లాడాలని ఖచ్చితంగా చెబుతున్నాను·

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – కానీ ఈ 304 నిబంధనలో అవసరం లేదు·

Chair Person:- You have to talk only on the subject. According to the Rules, if he is a Member of this House, you have to give notice.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – నోటీసు ఇచ్చి వంపారా? ఇదేమి అన్యాయం? చేసిన వాళ్ల పేరు చెప్పవద్దు అంటే ఏమిటి అర్థం?

(అంతరాయం)

గౌరవసభ్యుడు·– మీ మీద కూడా చాలా ఎటిగేషన్స్ వున్నాయి· మీరు కూడా వంపినట్లేనా?

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి – మీ ప్లాకార్డు జడ్జితో ఎంక్వయిరీ వేయించి తేల్చండి·

Sri P. Ashok Gajapathi Raju:- We are not stopping the Member from raising anything, but he has to give notice. There is a procedure to be followed. They can raise anything provided they give notice.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – అధ్యక్షా, చాలా తీవ్రమయిన సంఘటన జరిగింది· దాని విషయంలో మాకు అవకాశం ఇవ్వండి

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకొని రాబడిన విషయములు . (2) అనంతపురం జిల్లా యాడికి మండలం చిక్కేపల్లి గ్రామము దగ్గర జరిగిన హేలుడు సంఘటన గురించి.

ఛెయిర్‌పర్సన్ – పేర్లు పెట్టకుండా చక్కగా మాట్లాడండి

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి – నేను చెబుతున్న సభ్యులు సభలోనే వున్నారు వారిని సమాధానం ఇవ్వమనండి

ఒక గౌరవసభ్యుడు – సభా సంప్రదాయం ఉంటుందండీ సమాధానం చెప్పాలంటే ఎట్లా?

Sri P. Ashok Gajapathi Raju:- It will be a point of personal explanation. But, according to the Rule 281, a notice has to be given to the Speaker and if the Speaker permits, it can go on record. This way of making short cuts is uncalled for. Kindly abide by the Rules so that we can have a meaningful discussion.

శ్రీ ఎం కోదండరెడ్డి – స్పీకర్ సార్, అనంతపూర్‌లో జరిగిన ఈ ఘోరమయిన సంఘటన గురించి కొన్ని విషయాలు అడగదలచుకున్నాను.

ఉ 11 50 అధ్యక్షా, ఇది అనంతపురం జిల్లాకు సంబంధించిన సంఘటన ఈ సంఘటనకు సంబంధించి జిల్లాకు చెందిన మంత్రి, శాసనసభ్యుడు, వారు ఏ పార్టీవారైనా కాని, జరిగిన సంఘటన సందర్భంగా పేర్లు ప్రస్తావించినంత మాత్రాన దాంట్లో తప్పు పట్టాల్సిన అవసరం లేదు మీరు చూడండి, గతంలో కూడా ..

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

ఇది ఆ జిల్లాకు సంబందించిన సమస్య. అందులో చాలా మంది చనిపోయారు. గౌరవ మంత్రి అశోక్ గజపతిరాజుగారు ఇటువైపు ఉన్నప్పుడు కూడా ఆ సమస్యను ప్రస్తావించే టప్పుడు ఆ జిల్లాకు సంబంధించిన మంత్రులూ, శాసనసభ్యులూ, ఇతర పేర్లను ప్రస్తావించిన సందర్భాలు కూడా ఉన్నాయి. మీరు అదే కాకుండా సభలో లేనివారి గురించి ప్రస్తావన తెచ్చారు. ప్రధాన మంత్రిగారి గురించి కూడా ప్రస్తావన తెచ్చారు 304వ నిబంధన క్రింద జరుగుతున్న చర్చలో ఎవరి పేర్లు ప్రస్తావనకు తెచ్చినా తప్పు పట్టాల్సిన అవసరం లేదు, రికార్డుల నుంచి తొలగించాల్సిన అవసరం లేదు.

ఛైయిర్ పర్సన్:– కోదండరెడ్డిగారూ, మినిస్టర్‌గారు చాలా క్లియర్‌గా రూల్ కోట్ చేశారు. రూల్ 281 ప్రకారం 'No allegation of defaatory or incriminatory nature shall be made by a member against any person

unless the member has given intimation to the Speaker and also to the Minisiter concerned. The issue is putting up of land mines. It is a major issue. ఇంక ఇప్పుడు మనం పాయింటుకు వద్దాము. 10 మంది చనిపోయారు ఇస్యూ ఈజ్ - మందు పాతరలు పెట్టడం అది మేజర్ ఇస్యూ దాని మీద చర్చించండి అంతే కాని, ఎవరు చేశారు, వారు చేశారు, వీరు చేశారు అని మీరు ఎలిగేషన్లు పెట్టడంవల్ల సమస్య సాల్వ్ కాదు. సామరస్య పూర్వకంగా

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు కొందరు లేచి నిలుచున్నారు)

you please sit down. I have not allowed you. సంబంధిత మంత్రిగారు క్యాబినేట్ హోదాలో ఉన్నారు కాబట్టి మీరు నోటీసు ఇచ్చి మాట్లాడితే బాగుంటుంది అంతే కాని మీరు ..

(అధికార పక్ష సభ్యుల వైపు చూస్తూ)

We are giving ample opportunity to discuss the issue. జనార్ధన్ రెడ్డిగారూ మీరు కంటిన్యూ చేయండి

Sri P. Ashok Gajapathi Raju:- Anything can be raised on the floor of the House provided appropriate notice is given, Madam, otherwise, please expunge it.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - అధ్యక్షా, చిక్కేపల్లి గ్రామంలో నారపరెడ్డిగారు వారి కుటుంబ సభ్యులు ఎనిమిది మందితో కలిసి టీపులో వెళుతూ ఉంటే, మూడు బలమైన మందుపాతర్లు పేల్చడం జరిగింది అందువల్ల ఆ టీపు ముక్కలు, ముక్కలు కావడం, రిమోట్ కంట్రోలుతో మందుపాతరలు పేల్చిన వ్యక్తి అక్కడికక్కడే చనిపోయాడని ప్రజల దృష్టికి వచ్చింది, అందరి దృష్టికి వచ్చింది అది తెలుగుదేశం కార్యకర్త చేశాడని కూడా తెలిసింది అదే అతను చనిపోకుండా రక్షించబడితే, ఎవరో పి డబ్ల్యు డి. రమాకాంత్ అనే నక్సలైట్ చేశాడని పేపరులో స్టేట్‌మెంట్ వచ్చి ఉండేది, అందరూ అదే నమ్మి ఉండేవారు మీరు అర్థం చేసుకోండి, ఎందుకు పేరు తీసానో. అనంతపురం జిల్లాలో 105 మర్డర్స్ జరిగాయి 10 ఇల్లు లూటీ చేయడం జరిగింది. ఇది ఎంత తెలివిగా చేస్తున్నారంటే, నక్సలైట్లతో సంబంధం ఉన్నవారు, వారి యొక్క పని నేర్పరితనంతో మాత్రమే చేయగలరు వారు ప్రీ-ప్లాన్డ్‌గా చేయగలరు. అక్కడ వందమందిని చంపివేసినా, ఈ రోజు వరకూ మరణించిన వారి కుటుంబ సభ్యులు ఫిర్యాదు ఇవ్వలేదు హోం మంత్రిగారికి

తెలుసునో, లేదో తెలియదు, కోరంట్ల రవీంద్రారెడ్డిగారి ఇల్లు పేల్చివేసినా, అతను కూడా కంప్లయింటు ఇవ్వకుండా ఊరకుండి పోయారంటే, ఈ ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోవడం లేదనే కదా? ఎవరో ఆకాశ రామన్న పేరు మీద స్టేట్‌మెంట్ ఇవ్వడం జరుగుతుంది అది వారే చేయడం జరిగిందని తేలుతుంది

ఎనిమిది మంది ఒక జీపులో వెళుతూ ఉంటే, లక్ష్మినారాయణరెడ్డి అనే అతను రిమోట్ కంట్రోలుతో మూడు మందుపాతరలు పేల్చి, అతను కూడా ఎగెక్కు అయి, వాగులో పడిపోవడం జరిగింది. ఇది చేసింది తెలుగుదేశం కార్యకర్తని పోలీసులు గుర్తించారు ఇది నేను చెప్పింది కాదు తెలుగుదేశం వారే చెప్పారు అనంతపురం జిల్లాలో ఎవర్నైనా కాంగ్రెసు కార్యకర్త ఏడ్నైనా ఇటువంటి పని చేస్తే, కాంగ్రెసు నాయకులు చేశారంటారు అక్కడ తెలుగుదేశం కార్యకర్త చేస్తే, ఎవరు చేశారు? ఇంత పెద్ద ప్లాను వేసి పంపవలసిన అవసరం అతనికి ఏమి వచ్చింది? అతను దివాకరరెడ్డిగారికి బాగా సంబంధాలు ఉన్న వ్యక్తి అతను కాంగ్రెసు పార్టీని పూర్తిగా నామరూపాలు లేకుండా చేయాలని తాడిపత్రి ఎలక్షన్లలో నామినేషన్లు వేయడానికి వెళ్లిన వ్యక్తులను మిమ్మల్ని పంపేస్తామని, ఇల్లు పేల్చివేస్తామని, భయాందోళనలకు గురి చేయడంవల్ల వారు నామినేషన్లు విత్‌డ్రా చేసుకోవడం, యునానిమస్‌గా ఎన్నిక కావడం జరిగింది

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

(అనేక మంది సభ్యులు లేచి మాట్లాడడానికి ప్రయత్నించారు)

ఛెయిర్ పర్సన్ – మీకూ అవకాశం వస్తుంది, అవకాశం వచ్చినపుడు మీరు మాట్లాడవచ్చు దయచేసి కూర్చోండి

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – నోటీసు పంపిస్తున్నాము మంత్రిగారికి,

(నోటీసును శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి ఛెయిర్ పర్సనుకు పంపించారు)

అధ్యక్షా, మందు పాతర పేల్చిన వ్యక్తి లక్ష్మినారాయణ రెడ్డి అక్కడికక్కడే మరణించాడు. ఆ తరువాత పోలీసులు సంఘటనా స్థలాన్ని చేరుకున్నారు. అక్కడికి పోలీసులు వెళ్లకుండా తెలుగుదేశం కార్యకర్తలే వెళ్లి ఉంటే, వారు చనిపోయిన వ్యక్తి మృత దేహాన్ని తీసుకుపోయి ఉండేవారు అది ఎవరు చేశారో తెలియకుండా పోయి ఉండేది నక్సల్మైట్లే చేశారని పేపర్ స్టేట్‌మెంట్ వచ్చి ఉండేది నక్సల్మైట్లు మళ్లీ మందు పాతరలు పెడుతున్నారనే అపోహ ప్రజలలో వచ్చి ఉండేది

రాయలసీమలో ఎన్నో మురా తగాదాలు ఉన్నాయి వారు ఒకళ్ల మీద ఒకళ్లు బాంబులు వేసుకోవడం జరిగింది ఈ విధంగా మందుపాతరలు పేల్చడం అవేది మొట్ట మొదటిసారిగా జరిగింది. ఈ కల్చర్ ఎలా వచ్చింది? అది మీరే ఆలోచించాలి. పి డబ్ల్యు జి గ్రూపుకు చెందిన మాజీలు ఎవర్నైతే ఉన్నారో, ఇది వారి కల్చర్, వారే చేయడం జరిగింది వారిని తెలుగుదేశం పార్టీలో చేర్చుకుని, టిక్కట్లు ఇచ్చి, మంత్రులను చేయడంవల్ల ఈ రోజు ఈ విధంగా జరిగింది ఇందువల్ల సామాన్య ప్రజానీకానికి తెలుగుదేశం ప్రభుత్వం పైన ఏమీ నమ్మకం ఉంటుందో చెప్పండి హైదరాబాదు సిటీలో మొగల్‌పురా పోలీసు స్టేషనులో ఉన్న వ్యక్తిని చంపివేశారు, తాడిపత్రిలో కూడా ఈ విధంగా ల్యాండ్ మైన్ చేసి చంపివేస్తుంటే ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు ఇంత బ్లైనింగు ఎవరు ఇచ్చారు? లక్ష్మినారాయణరెడ్డి ఎవరికి సంబంధం ఉన్న వ్యక్తి? అతని మీద ఎన్ని కేసులు ఉన్నాయి, అవి తెలియాలి ముఖ్యమంత్రిగారు చెప్పారు ఎవరు అయినా స్మగ్లింగులో ఉంటే, ఎవ్వెనా నాటుసారా వంటివి స్మగుల్ చేస్తుంటే మేము వెంటనే చర్య తీసుకుంటాము, పకడ్బందీగా చెక్‌పోస్టులు ఏర్పాటుచేస్తున్నామని అన్నారు ముఖ్యమంత్రిగారు ఇవన్నీ చెప్పి వెళ్లిపోయారు ముఖ్యమంత్రిగారి ప్రక్కన ఉన్న వ్యక్తే ఇవన్నీ చేస్తుంటే ఏమి చేయాలి? క్యాబినెట్‌లో ఉన్నవారు, కార్మిక శాఖా మంత్రి, కార్మికులను రక్షించవలసిన వారే ఇవన్నీ చేసి కార్మికులను చంపివేస్తూ ఉంటే ఎట్లా?

Sri P. Ashok Gajapathi Raju:- Madam Chairman, has he given notice?

Chair Person:- Yes. He has given the notice.

Sri P. Janardhana Reddy:- I have given the notice.

Sri P. Ashok Gajapathi Raju:- Thank God. At least he has given the notice, which he should have done earlier. O.K. Madam, you will have to give opportunity to the Minister also for his personal explanation. This is fair-play in a democracy. Madam, please give opportunity to the Minister for explanation. మేము చాతకాని మనుషులం కాదు మేము నోటీసులు ఇచ్చాము టీగిసింగ్‌లోనే ఇచ్చేవాళ్లం

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి.- ఇంతకు ముందు కూడా తెలుగుదేశం ప్రభుత్వం 7 సంవత్సరాలు అధికారంలో ఉంది. ఎన్ టి రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ***

*** Expunged as ordered by the Chair.

374 27 మార్చి, 1995 రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకొని రాబడిన విషయములు (2) అనంతపురం జిల్లా యాడికి, మండలం చిక్కేపల్లి గ్రామము దగ్గర జరిగిన పోలుడు సంఘటన గురించి.

(అధికార పక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

ఛైయిర్‌పర్సన్.- జనార్ధన్‌రెడ్డిగారూ, అవన్నీ అనవసరం. మీరు Without going into names or personalities please speak on the matter. మాట్లాడండి మీరు డైవర్ట్ అయిపోయి ఏదేదో మాట్లాడితే కష్టం సబ్జక్ట్ మాట్లాడండి I will allow you. 7 సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రిగారి గురించి, *** మాట్లాడవలసిన అవసరం లేదు. This will not go into the records. Whatever you spoke about them does not go into the records. You speak only on the subject.

శ్రీ పి అశోక్ గజపతి రాజు - ***

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి - ***

(అంతరాయం)

మ 12 00 ముఖ్య ఛైయిర్ పర్సన్ - జనార్ధన్‌రెడ్డిగారు, All these matters will not go into the record. మీకు ఇంకో 5 నిమిషాలు ఇస్తున్నాను అనదర్ 304 మయినది ఉంది

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - ఈ రోజు అనంతపురం జిల్లాలో ఉండే కాంగ్రెస్ కార్యకర్తలలో భయాందోళనలు నెలకొనే ప్రమాదం ఉంది. వారు తమ ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని అక్కడనుండి వెళ్లిపోవడం జరుగుతోంది. వారి ప్రాణాలకూ, ఆస్తులకూ రక్షణ లేదు ఈ విధంగా ఉంటే పరిపాలన ఏ విధంగా కొనసాగుతుంది. ఈ టి.డి.పి కార్యకర్త లక్ష్మినారాయణరెడ్డి ఎవరికి సంబంధం ఉన్న వ్యక్తి? అతను పరిటాల రవి, కార్మిక శాఖామంత్రికి సంబంధం వున్న వ్యక్తి. వీరికి తెలుసు పరిటాల రవి బ్యాక్ గ్రౌండ్ అంతా తమకు తెలుసు. ఆయన ఇంతకుముందు నక్సలైట్‌గా అండర్‌గ్రౌండ్‌లో ఉండి తరువాత ప్రభుత్వానికి సరెండర్ అయి తెలుగుదేశం పార్టీ తరఫున పోటీచేసి ఎం.ఎల్.ఎ. అయి మంత్రికావడం జరిగింది ఆయన మంత్రి అయినప్పుడు కొంతమంది

*** Expunged as ordered by the Chair.

అభ్యంతరాలు చెప్పారు కొంతమంది మంత్రులు ఈ విధంగా ఉన్నారని అన్నారు అప్పుడు మేము ఏమీ మాట్లాడలేదు ఇప్పుడు ఇంత ప్రాక్టికల్‌గా సంఘటన జరిగితే నోరు మూసుకోమనీ అంటే ఎలా?

(అంతరాయం)

ముఖ్యమంత్రిగారు ఇక్కడ లేరు కాబట్టి హోమ్ మినిష్టర్‌గారు నోట్‌చేసుకొని ముఖ్య మంత్రిగారికి తెలియజేయాలని తమ ద్వారా కోరుతున్నాను. అక్కడ వీరు కార్యకర్తలు, వారికి సంబంధం ఉన్న వ్యక్తులు ఎ.కె 47 రైఫిల్స్ తీసుకొని మోటార్ సైకిల్స్ మీద తిరుగుతూ ఉంటే వారిని అడిగేవారు లేరు గెస్ట్‌హౌస్‌లలో ఎ కె 47 రైఫిల్స్ తీసుకొని రావడం జరుగుతోంది సినిమా థియేటర్లలో, హోటళ్లలో ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నారు అక్కడ ల్యాండ్ మైనింగ్ ఉత్తగా కాలేదు ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నారు ఈనాడు 8 మంది కాంగ్రెస్ అమాయక కార్యకర్తలు ఈ ల్యాండ్ మైన్ వల్ల మరణించారు ఇది నేను చెప్పేది కాదు అన్ని పేపర్లలోనూ వచ్చిన వార్తే ఇక్కడ వాడిన మందుపాతర నక్సలైట్స్ వాడే మందుపాతరల కన్నా ఎక్కువ పవర్‌ఫుల్ అయినది మహబూబ్‌నగర్‌లో ల్యాండ్ మైన్ వల్ల చనిపోయిన ఎస్ పి గారి సంఘటనలో వాడిన మందుపాతర కన్నా ఎక్కువ పవర్‌ఫుల్ బాంబులు వాడడం జరిగింది ఈ తెలుగుదేశం పార్టీ కార్యకర్త లక్ష్మీనారాయణకు ఈ బాంబు ఎక్కడి నుండి వచ్చింది? నేను చెక్ చేయిస్తానని ముఖ్యమంత్రిగారు అన్నారు. వారి కార్యకర్తలవద్ద ఏమి ఉన్నాయో తెలుసుకోలేకపోతే, ఇది చాలా ఆశ్చర్యకరంగా ఉందని మనవిచేస్తున్నాను ఏ వ్యక్తి అయినా తప్పు చేసినట్లయితే వారిని చట్టపరంగా శిక్షించమనండి ఎవరి వద్దయినా ఇబ్బందికరమైన ఉన్నట్లయితే వారు ఏ పార్టీకి సంబంధించినవారయినా శిక్షకు అర్హులు , కాంగ్రెస్‌వారు, తెలుగుదేశంవారు అని అనడం లేదు మొదటినుండి ఈ పద్ధతి మంచిదికాదని చెబుతున్నాము. హత్యా రాజకీయాలు మేము చేయమని అన్నారు ఇది హత్యా రాజకీయం కాకపోతే ఏమిటి? సి కె బాబుగారు అక్కడ వచ్చి కూర్చున్నప్పుడు చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీ పాలసీ హత్యా రాజకీయాలు చేయడం కాదనేది చెప్పారు ఇప్పుడు జరిగినది హత్యా రాజకీయాలు అవునా కాదా అని మనవిచేస్తున్నాను తెలుగుదేశంవారు హత్యలు చేసి రాజకీయాల్లో సాధించాలని అనుకుంటున్నారు అది కాదని మనవిచేస్తున్నాను వారిని ప్రజలు గెలిపించారు వారు 5 సంవత్సరాలు పరిపాలన చేయాలి మున్సిపల్ పంచాయితీ ఎలక్షన్స్‌లో ఫలితాలు ఎలా వచ్చినా కూడా పరిపాలన మంచిగా చేయమనండి లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేయమనండి అభివృద్ధి కార్యక్రమాలను చేయమనండి అప్పుడు ప్రజలకు వీరి మీద విశ్వాసం ఉంటుంది కానీ ఈ విధంగా మందుపాతరలు పెట్టి, లా అండ్ ఆర్డర్ లేకుండా చేస్తే ఎక్కువ రోజులు పరిపాలనలో ఉండలేరు ఆనాడు గవర్నర్ అడ్రస్ మీద మాట్లాడినప్పుడు కూడా నేను చెప్పాను 219 సీట్లు వచ్చాయని,

అది తమ బలం అని వారు మురిసిపోతున్నారో అది వారి బలం కాదనీ, అది వాపు అని తమ దృష్టికి తెస్తున్నాను ఏ విధంగా అయితే రబ్బరు ట్యూబ్ గాడ్పు నిండిన తరువాత ఉబ్బుతుందో అదే విధంగా తెలుగుదేశం వారివి పాపాలు పండి నిండిపోతున్నాయి ఒక్కసారి ప్రజల గుండుసూది తగిలితే వారి పాపాలన్నీ 'ఉస్' మని దిగిపోతాయి అను ద్వారా మనవి చేసేదేమంటే 3 నెలలకే ప్రజలు జవాబు చెప్పారు ఈ బ్లాస్ట్ వల్ల అమాయకులు బలి అయ్యారు ఈ కాంగ్రెస్ కార్యకర్తలు చనిపోయినందుకు కారకులు *** తమకు తెలియ జేస్తున్నాను

ఛైయిర్ పర్సన్ - అది ఎక్స్‌పంజ్ చేస్తున్నాను

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - ఆయనను క్యాబినెట్ నుండి ఎక్స్‌పెక్ట్ చెయ్యాలని తమ ద్వారా మనవిచెస్తున్నాను వారిని కార్మిక శాఖామంత్రి పదవి నుండి తొలగించి అరెస్ట్ చేయాలని మనవిచేస్తున్నాను వారికి ఎం ఎల్ ఏ అర్హత కూడా లేదు దీనిమీద హూస్ న్యాయవిచారణ సిట్టింగ్ జడ్జిచేత చేయించాలి ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఇంత వరకూ ఈ అనంతపురం జిల్లాలో ఎంత మంది కాంగ్రెస్ కార్యకర్తలు మర్డర్ చేయ బడ్డారు, ఎంత మంది ఇళ్లు బ్లాస్ట్ అయినాయి? ఎంత మంది ప్రాణాలు కోల్పోయారు

ఛైయిర్ పర్సన్ - 20 నిమిషాలు ఇచ్చాము నెక్స్ట్ విద్యాసాగరరావుగారు మాట్లాడాలి దీని తరువాత ఇంకో 304 ఉంది అది దీనికన్నా చాలా ముఖ్యమయినది.

Sri P. Ashok Gajapathi Raju:- Madam, what is this? Is this the debate on the issue on hand? He is referring to all the extremist matters. What is their relationship to the debate? Why is he wasting the time of the House? Let him confine to the debate, Madam.

(గౌరవ కార్మిక శాఖామంత్రిగారు లేచి మాట్లాడడానికి సిద్ధపడ్డారు)

శ్రీ సివోష్ విద్యాసాగరరావు - మేము అందరం మాట్లాడిన తరువాత వారితో క్లారిఫికేషన్ ఇప్పించండి.

Sri P. Ashok Gajapathi Raju:- Madam Chairman, since the name of the Hon'ble Minister has been mentioned, it is better that he may be given an opportunity for personal explanation so that others do not have any confusion.

*** Expunged as ordered by the Chair.

Chair Person:- After the discussion I will give him permission.

Sri P. Ashok Gajapathi Raju:- Because some points may be repeated by other Members it is better that he is given an opportunity, otherwise, mentioning his name will be continued.

ఛైయిర్ పర్సన్.- విద్యాసాగరరావు మాట్లాడిన తరువాత, అయన మాట్లాడతారు

Sri P. Ashok Gajapathi Raju:- Because if other Members carry the samething it will create a wrong impression. Because his name has mentioned it is better that he may be given opportunity for personal explanation.

Chair Person:- After Vidyasagara Rao I will give him opportunity.

(అంతరాయం)

శ్రీ వి జనార్ధన్‌రెడ్డి – అధ్యక్షా, మీరు సీబింగ్ హ్యాకోర్టు జడ్జి చేత జుడీషియల్ ఇంక్వయిరీ చేయించండి చనిపోయిన వారికుటుంబాలకు ఒక్కొక్కరికి 12 10 లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇప్పించండి. ఈ కార్యక్రమాన్ని మంత్రిగారిని వెంటనే క్యాబినెట్ నుండి డిస్మిస్ చేయండి వెంటనే మంత్రిగారిని అరెస్టు చేయాలని కోరుతున్నాను.

శ్రీ వి నాగేశ్వరరావు – అధ్యక్షా, ఈ నోటిసుని ముందు నేను, తరువాత రామకృష్ణగారు ఇచ్చాము అయినా మీరు వేరే వారి పేర్లు మాట్లాడమని వదులుతున్నారు All of a sudden, I do not know how these names came. We are very much concerned about Rayalaseema politics.

శ్రీ సివాచ్ విద్యాసాగరరావు – మేము శ్రీ వువ్వాడ నాగేశ్వరరావుగారి తరువాత నోటీస్ ఇచ్చినా మాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు సంతోషం

ఛైయిర్ పర్సన్ – అట్లాగే ఉన్నాయండి విద్యాసాగరరావుగారే ముందు ఇచ్చారు

రూలు - 304 క్రింద ప్రాధాన్యత్వము దృష్ట్యాకి తీసుకొని రాబడిన విషయములు (2) అనంతపురం జిల్లా యాడికి మండలం చిక్కేపల్లి గ్రామము దగ్గర జరిగిన హత్యలు సంఘటన గురించి

శ్రీ పి నాగేశ్వరరావు - మీరు రికార్డ్‌ని వెరిఫై చేయండి ఇందాక స్పీకర్‌గారు ఇచ్చారు

శ్రీ సిహెచ్ విద్యాసాగర్‌రావు - ఎనిమిది మంది దారుణంగా చనిపోయిన సంఘటనలో ఎవరు ముందు మాట్లాడినా పోయేది ఏం లేదు

శ్రీ గాదె వెంకటరెడ్డి - అధ్యక్షా, జనరల్‌గా అడ్జర్న్‌మెంట్ మోషన్ కానీ, 304 కానీ, ఏ మోషన్ ఇచ్చినా అన్ని పార్టీల వారు సంతకాలు పెట్టారు అనుకొన్నా సాంప్రదాయం ఏమంటే మొట్టమొదట ఇక్కడ (కాంగ్రెస్) వారికి తరువాత సి పి.ఐ వారికి తరువాత సి పి ఎం ఆ తరువాత బి జె పి తదితరులకు మెజారిటీని బట్టి ఇచ్చేటటు వంటి సాంప్రదాయం ఉంది దీనిని ఉల్లంఘించడం మంచిది కాదు అదే పీఠంగా ఇవ్వాలి

Sri P. Ashok Gajapathi Raju:- According to the conventions that are followed in this House, there is no such convention as my friend has just mentioned, because it is always based on the notice the Hon'ble Speaker decides. This may kindly be rejected, Sir.

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు - గాదె వెంకటరెడ్డిగారు సాంప్రదాయం గురించి చెప్పినందుకు సంతోషం ఇక్కడ ఈ వరుస క్రమం ఉంటే ఉండవచ్చును కానీ దేశ వ్యాప్తంగా మేము వారిని (కాంగ్రెస్) ఓడగొట్టి అధికారంలోకి వస్తున్నాము వారు మాట్లాడిన తరువాతే మాట్లాడతాం లేండి.

(అంతరాయం)

ఈ ల్యాండ్ మైన బ్లాస్ట్ సంఘటన చాలా దురదృష్టకరమైనది దీని గురించి గతంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కానీయండి, వంద రోజుల తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కానీయండి చాలా సందర్భాలలో, అనుమానాలు వ్యక్తమౌతున్నాయి ఈ శాసనసభలో రాయలసీమలో జరుగుతున్న ఈ దారుణ సంఘటనలు పునరావృత్తం కాకుండా శ్రద్ధ వహించాలని ఎన్నో పర్యాయాలు చెప్పడం జరిగింది ముఖ్యంగా నేర ప్రవృత్తి కలిగినటువంటి కార్యకర్తలు అటు తెలుగుదేశంలోను, ఇటు కాంగ్రెస్‌లోనూ చేరడం వల్లనే జరుగుతున్నాయని ఇదివరకే చెప్పడం జరిగింది ఈనాడు చూస్తున్నాం. కానీ తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వారు ఒక తీర్మానం చేసుకొని రిమోట్ కంట్రోల్ ద్వారానో లేక మరొక విధంగానో ఈ ల్యాండ్ మైన్ బ్లాస్ట్ చేసి ఎనిమిది మంది చావుకు కారణమయ్యారని నేను చెప్పడానికి సిద్ధంగా లేను ఇది పార్టీలకు సంబంధించినది కాదు.

కేవలం వ్యక్తిగత కక్షల వల్లనే జరిగిన సంఘటనగా స్పష్టముగా అనిపిస్తున్నది చనిపోయిన వారు కోర్టులో ఏదో ఒక కేసుని అటెండ్ చేసి వస్తున్నట్లు మనమందరం పేపర్‌లో చదువుకొన్నాం వారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కావడం చాలా దురదృష్టకరం దురదృష్టవశాత్తు ఈ సంఘటనకు సంబంధించి మంత్రిగారిపైన ఆరోపణలు ఉన్నాయి మంత్రిగారు తమకు తాము వాటిపై స్పష్టమైన ప్రకటన చేసి జుడీషియల్ యింక్వరీ అయ్యే వరకు మంత్రి పదవి నుంచి తప్పుకుంటే గౌరవ ప్రదంగా ఉంటుందని తెలియ జేస్తున్నాను మీకు ఈ సంఘటనతో సంబంధం ఉందని, బాధ్యులని మా పార్టీపరంగా చెప్పడానికి నేను సిద్ధంగా లేను గత కొన్ని రోజులుగా ఎన్నో స్టేట్‌మెంటులను చూచినప్పుడు, మీరు జైలు నుంచి విడుదల చేసిన శ్రీ కొండపల్లి సీతారామయ్యగారి స్టేట్ మెంటు చూసినా, మీ ప్రత్యర్థులు, మీ పార్టీలో ఉన్న శాసనసభ్యులు, ఇతర మంత్రుల స్టేట్‌మెంట్లు, నియోజకవర్గంలో వారి యొక్క ప్రవర్తన చూస్తే చాలా స్పష్టముగా కనిపిస్తోంది ఈ సంఘటనలో కానీ, ఇటువంటి హింసాత్మక ప్రవృత్తికల కార్యకర్తలతో సన్నిహిత సంబంధాలు ఉన్న విషయం కాని ఎన్నో సందర్భాలలో వచ్చింది కాబట్టి న్యాయంగా వ్యవహరించి ఖచ్చితంగా తప్పుకొంటే బాగుంటుంది ప్రభుత్వం జుడీషియల్ యింక్వయిరీ వేయడంతోబాటు, రాయలసీమలో ఉన్నటువంటి ఎక్సెస్సెన్స్ అస్ ఎక్సెస్సెన్స్ వెపన్స్‌నీ గతంలో వెదికి పట్టుకొంటామని అన్నారు కాంగ్రెస్ వారి హయాంలో హైదరాబాదులో అడ్రస్‌లు మాపించి రాయలసీమలో వారికి ఎక్సెస్సులు ఇవ్వడం జరిగింది ఎవరెవరికి ఎక్సెస్సులు ఇచ్చారో ఇప్పుడు పరిశీలించాలంటే వారి అడ్రసులే లేని పరిస్థితులు ఉన్నాయి కాబట్టి వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకొని వాటన్నిటిని రద్దు చేయాల్సిన బాధ్యత ఉంది వాటన్నింటినీ పోలీసు కస్టడీలో పెట్టాల్సిన అవసరం ఉందని కూడా మనవి చేస్తున్నాను - జుడీషియల్ యింక్వయిరీ వేయించాలని మీ ద్వారా ప్రభుత్వమును కోరుతున్నాను

శ్రీ పి నాగేశ్వరరావు – అశోకగజపతిరాజుగారు చెప్పినట్లు మంత్రిగారు వివరికి జవాబు చెపితే బాగుంటుంది అందరూ మాట్లాడిన తరువాత ఆయనను మాట్లాడమన్నారు

Sri P. Ashok Gajapathi Raju:- That is one way of going about. The other way is probably he can clarify so that the same things might not be repeated. It is left to the House. He is ready to clarify. Whenever you feel like, you can call.

Sri P. Nageswara Rao:- Several things he has to clarify.

Sri P. Ashok Gajapathi Raju:- O.K., as you like.

శ్రీ పి నాగేశ్వరరావు.– గత అయిదు సంవత్సరాల కాలంలో రాయలసీమకు సంబంధించిన ముఠా కక్షల గురించి చర్చించాము 10వ శాసనసభ ఎన్నికల సందర్భంగా ఫోష్ ఎలక్షన్ కమీషనర్ శ్రీ శేషనగారు ఈ రాయలసీమలో ఉన్నటువంటి తుపాకులను సరెండర్ చేయించాలని గారంపు చర్యలను చేపట్టాలని కోరగ అప్పుడు దాదాపు రెండు వేల అన లెసెన్స్‌డ్ వెపెన్స్ పట్టుకొన్నామని చెప్పారు మరి ఈ పరిస్థితులు ఏమిటండి తాడిపత్రి సంఘటన గురించి నా తరువాత శ్రీ రామకృష్ణగారు వీపులంగా మాట్లాడతారు. అయన కూడా గతంలో బాధితుడే యాడికి దగ్గర చిక్కేపల్లి గ్రామంలో జరిగిన సంఘటనలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హత్య కావింపబడినారు ఇది నిజం మరి ప్రభుత్వం వారు ఇచ్చిన స్టేట్‌మెంటు ప్రకారం ఒక తెలుగుదేశం కార్యకర్త చనిపోయాడని తెలుస్తోంది రాజీవుగాంధీగారిని చంపిన విధంగానే రిమోట్ ద్వారా ఎవర్నైతే చంపడానికి సిద్ధమ్మైనారో అయినా చనిపోవడం జరిగింది. ఈ కేసు పూర్వాపరాలు పరిశీలిస్తే వీరు, వారు మంచి వారు కారనీ అర్థమౌతోంది పత్రికలను బట్టి ఎవర్నైతే కోర్టుకి వెళుతున్నారో ఆయనకు మూడు మర్డర్ కేసులతో సంబంధం ఉన్నట్లు తెలుస్తున్నది చంపినాయన తాలుకు బ్రదర్‌ని చంపారని మాకు ఉన్న సమాచారం

డిటేల్స్ కావాలంటే పేర్లు చెపుతాము అయితే యిప్పుడు ఆ అవసరం లేదు ప్లస్ టైమూ లేదు నేరపూరిత రాజకీయాలను రాయలసీమలో పెంచి పోషిస్తున్నారు నాకు తెలిసిన తాడిపత్రి సంఘటన గూర్చి, మరీ యితర సంఘటనలలోనూ ధర్మవరంలోనూ, జరిగిన సంఘటనలలో విషయాలను తెలుసుకోవడానికి ధర్మవరం నాగిరెడ్డిగారు నేనూ ఎలక్షన్స్‌కు ముందు అక్కడికి వెళ్ళడం జరిగింది ఇప్పటి పరిస్థితి ఏమిటంటే తాడిపత్రిలోను, ధర్మవరంలోనూ కూడా నామినేషన్ వేసే దీక్ష కూడా లేదు మొన్నటి దాకా ఒకరి పరిపాలన, యిప్పుడు మరొకరి పరిపాలన వుంది అయితే అనుకోకుండా ఈ టెక్నలాజికల్ రెవల్యూషన్ వచ్చి, రిమోట్ కంట్రోల్ వచ్చే ఈ దశకు పరిస్థితి వచ్చింది అయితే ఇ చేసినతనికి సరైన తర్ఫీదు యిచ్చినట్లు లేదు లేకపోతే అతను కూడా చనిపోవలసిన అవసరం లేదు మొత్తం మీద రాయలసీమలో యిలా రిమోట్ కంట్రోల్ ద్వారా చంపుకునే పరిస్థితి ఏర్పడింది ఇది రాయలసీమలోని అనంతపురం, తాడిపత్రి పరిసర ప్రాంతాలలోనూ కర్నూలు కడప జిల్లాలలో కూడా యిదే పరిస్థితి ఉంది అయితే తూర్పు అవుట్ రాయలసీమలో ఉన్నటువంటి పరిస్థితి యిప్పుడు ఈ అనంతపురం జిల్లాలో ప్రతిబింబిస్తోంది ఏడ్నైనా కాంగ్రెసు వాళ్ళు బాధ్యులు వేను కూడా వారిని సింపతైజ్ చేస్తున్నాను అందులో వున్న మనుషులెవర్నైతే వున్నారో పరిటాల రవి ఇంకోకరుగానీ, నేను పేర్లు చెప్పను, వారికి అధారిటీ వుంటే చెప్పవచ్చు చేసినవారు అవతలి పక్షంలో వారు టి.డి.పి లో వున్న వారి బంధువర్గంలోని వారు కావచ్చు. ఆయన యిప్పుడు చనిపోయి వుండవచ్చు అయితే ఎవర్నైతే ఏమి? యిలా దౌర్జన్యం జరుగుతూ వుంటే ఏమీ చేయాలి? ముఖ్యమంత్రిగారు తమ స్టేట్‌మెంట్‌లో చాలా విషయాలను గూర్చి వివరించారు సారా, దొంగ రవాణా, లేకపోతే విద్రోహకర శక్తుల కదలికల్నైన, ఏదో చెట్లు నరికివేసే

విషయం, అంటే స్మగ్లర్స్ వున్నారని అర్థం ఆయనస్టేట్‌మెంట్ ద్వారా అర్థమ్మెందేమిటంటే రాయలసీమలోని రాజకీయ పక్షాలలో అండర్ గ్రౌండ్‌లో వుండే సంఘ విద్రోహక శక్తులు చేరి వున్నాయి నిన్నటిదాకా ఒక పార్టీ, ప్రస్తుతం ఈ రోజు తెల్లారేసరికి ఒకపార్టీ, యిదీ నేటి పరిస్థితి. కనుక ఈ సంఘవిద్రోహకర చర్యలకు పాల్పడి ఆయా కేసులలో సంబంధం వున్న క్రిమినల్స్‌ను చేర్చుకోవద్దని కోరుతున్నాను అవి ముఠా కక్షలు రాజకీయాలు కావు మేమిలాంటి సంఘటనలు జరిగినప్పుడు చాలా సార్లు రాయలసీమకు వెళ్ళి చూడడం జరిగింది. కనుక ఈ విషయాలలో లోతు పాతులు తెలుసుకోవాలంటే తప్పకుండా జుడీషియల్ ఎంక్వయిరీ వేయాలి లేకపోతే వారికి అన్యాయం జరుగుతుంది అధికారంలో వున్న వారు ఎలా కవర్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారన్నది పరిశీలించాలంటే ఈ ఎంక్వయిరీ తప్పనిసరి అంతే తప్ప ఒక పక్షం వహించి వారిని నిందించడం కాదు అప్పుడు వారికి వచ్చింది ఛాన్స్ ఇప్పుడు వీరిది ఛాన్స్ ఇది సీరియస్ ఇస్యూ కనుక నక్సల్బెట్స్ వాడేటువంటి రిమోట్ కంట్రోల్ వచ్చాయి చాలా సందర్భాలలో యిలాంటి విషయాలను విన్నాం, చూశాము కనుక అసెంబ్లీలో మాట్లాడుతున్నాను ఈ విషయాలు మనకు కొత్తేమీకాదు 1992 జూన్‌లో పెనుగొండ ఎం ఎల్ ఏ నారాయణ రెడ్డి అనుయాయులు యిలా రిమోట్ కంట్రోల్‌తో చంపారు ఇవి కనుక మనం సరిగా పరిశీలించకపోతే యిక ముందు మామూలు మర్డర్స్ పోయి రిమోట్ కంట్రోల్స్‌తో పేల్చేసే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి తరువాత వారిని పట్టుకున్నప్పుడు కూడా రాజ మార్గాల ద్వారా సరెండర్ చేసారు వాళ్లకు ట్రీట్‌మెంట్‌లా వుంటుంది మామూలు వాళ్లన్నెతే వీపు చిట్లేలా కొడతారు మళ్ళీ సజావుగా కోర్టుకు తెచ్చే పరిస్థితి వుండదు ప్రస్తుతం రాయలసీమలో కొత్త పరిస్థితులు నెలకొన్నాయి రాయలసీమలో నేరపూరిత వాతావరణం ఎక్కువై, వందలాది హత్యలు జరుగుతాయి ప్రస్తుతం 105 మంది అంటున్నారు ఇలా వందలాది మంది చనిపోయే పరిస్థితి ఏర్పడుతూ వుంది ఈ నేర పూరిత రాజకీయాలను పెరిగేపించేవారినీ, ముఠాకక్షల కేసులలో వున్నవారినే పార్టీలో చేర్చుకోవడం అన్నది సర్వేన పద్ధతి కాదు ఇది నా సజెషను ఒకవేళ వుంటే యిప్పటికైనా తీసివేస్తే బాగుంటుంది లేకపోతే భవిష్యత్తులో మరిన్ని కేసులు జరుగుతాయి మా ఫ్రెండ్ వప్పివుంటే అడిగే వాడిని జె.సి దివాకరరెడ్డిగారు చెపితేనే రాయల సీమ జిల్లాలలో మంచినీళ్లు త్రాగవలసి వచ్చేది

(అంతరాయం)

బావిరాజుగారు అన్నట్లు ఏ పార్టీకి చెందిన వారైనాసరే ఈ నేరపూరిత రాజకీయ, ముఠా కక్షలు సాధించే వారిని పార్టీలలో చేర్చుకోవడం మానివేయాలి ఈ విషయాలందరికీ తెలుసు ఎవరెవరు, ఏ ఏ నేరాలకు పాల్పడ్డారన్నది ఇంటలిజన్స్ డిపార్ట్‌మెంటు వారికి తెలుసు. కావాలంటే రేపు వొద్దునకల్లా ఎవరు నేరపూరిత రాజకీయాలకు చెందినవారినీ

తెలుసుకోవచ్చు వారు హై పొటిషనులో వున్నారా? లో పొటిషనులో వున్నారా అన్నది వెంటనే మనకు తెలుస్తుంది దీనిని అవివేయడం కోసం చిత్తశుద్ధితో ఈ ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. అలా జరగాలంటే జుడీషియల్ ఎంక్వయిరీ వేయాలి ఇంకా యితర వివరాలు కావాలంటే ఆ ప్రాంతానికి చెందిన వాడు, అన్ని విషయాలు తెలిసిన వాడు అయిన రామకృష్ణ చెపుతారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు – అధ్యక్షా, అనంతపురం జిల్లా తాడిపత్రి ప్రాంతంలో జరిగిన ఘోర హత్యల గూర్చి పత్రికలలో చాలా వివరాలు వచ్చినాయి నా ముందు మాట్లాడిన వారు చాలా వివరాలు యిచ్చారు ఇక్కడ ఒకరు బుద్ధిమంతులు మరొకరు కాదని కాదు అది అభ్రస్తుతం అలా అనుకుంటే అది ఆత్మవంచన అవుతుంది తప్ప మరోటి కాదు అందువల్ల యాక్షన్, కౌంటర్ యాక్షన్ పేరుతో రెండువెపులా సంఘ విద్రోహకర శక్తులను చేర్చుకుని వారి ద్వారా విద్రోహక శక్తులను ప్రోత్సహిస్తున్నారు 9వ శాసన సభలో ఈ వేదికనుంచే యిక్కడే మాట్లాడిన శివారెడ్డి, తన ప్రాణానికి ముప్పు వుందనే. రక్షణ కల్పించండని అడిగిన సందర్భం వుంది ఆయన అడిగిన వెంటనే అనగా 24 గంటల ముందే హత్యచేయబడ్డాడు ప్రస్తుతం రాయలసీమలో ఈలాంటి పరిస్థితి వుంది ఇలా ఈ రెండు పార్టీలూ కూడా యిలాంటి రక్తశిక్తమైన నేరపూరిత వాతావరణాన్ని కల్పిస్తూవుంటే కూడు తింటూ వుంటే అలాంటి వారిని ప్రోత్సహించరాదు అలాంటివారిని పార్టీ నుంచి బయటకు పంపకపోతే అక్కడి రాజకీయాలు బాగుపడవు. రాయలసీమలో యింకా హత్యలు పెరగడంలో ఆశ్చర్యపోవలసిన పనిలేదు నేనూ, నాగేశ్వరరావుగారూ ఒక సందర్భంలో ఎన్నికలకు అనంతపురం పోయాము మధ్యాహ్నందాకా పరిస్థితి బాగుంది అన్నానీకి పోదామని, ఆయన అటు. నేనిటూ బయలుదేరాము జీపులను కదిల్చామోలేదో డమడమ లాడుతూ బాంబుల శబ్దం అక్కడ ఈ బాంబుల తయారీ కుటీర పరిశ్రమలా మారింది ఆ విషయాన్ని గమనిస్తే అక్కడ దౌర్జన్యం ఎంత పేరుకుపోయిందో తెలుస్తుంది అదేంకాదూ, యిది ఎవరికీ తెలియకుండా జరుగుతూ వుంది అని ఎవర్నైనా అంటే అది ఆత్మవంచనేకాని మరో పరిస్థితి కాదు అక్కడ బాంబులు కుటీర పరిశ్రమగా తయారు చేస్తున్నారు ఈ 12 20 విషయాన్ని గమనించవలసిందిగా మనవిచేస్తున్నాను ఏ పార్టీ అయినా రాజకీయాల కోసం విద్రోహశక్తులను పెంచి పోషిస్తుందో, ఆ పార్టీ తాను తవ్వుకొన్న గోతిలో తాను పడుతుందని మనవిచేస్తున్నాను నేను వేదాంతం చెప్పడం అనేది కాదు ఎవర్నైతే రిమోట్ కంట్రోలుతో నేల్చి చంపాలని చూసారో అతను కూడా ఆ సందర్భంలో హతుడు అయ్యాడంటే ఇది ఏనాటికైనా విద్రోహశక్తులను పెంచి పోషించే వారిని అవకాశం దొరికిననాడు తీసేస్తాయని చెప్పి విజ్ఞప్తి చేస్తున్నాను అందుకని ముఖ్యమంత్రిగారు ఏది అయితే ప్రకటించారో ఆ ప్రకటన రీతిలో వారి దగ్గర ఉన్న లెసెన్సుడు, అన్‌లెసెన్సుడుగా ఉన్నటువంటి తుపాకులను ఏరివేసి ఆ రకమైన సంఘ విద్రోహ శక్తులను తమ దగ్గరకు రాకుండా చూడాలి ఆ రకమైన కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా ఇలాంటి రాక్షస కృత్యాలు అరికట్టాలని మనవిచేస్తున్నాను ఇవాళ మీరు పోతుంటే రేపు ఇంకొకరు

పోతుంటే మరి ఎవరి రక్షణకు ఎవరు రావాలి? సంఘ విద్రోహ చర్యలను – దొంగచాటుగా ఉండి చంపేటటువంటివి నిర్వ్యంద్యంగా ఖండించాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పి ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఈ సమస్య రాజకీయం కాకుండా ఉండాలి అంటే ముఖ్యమంత్రిగారు స్పందించి న్యాయ విచారణ జరిపించాలి న్యాయ విచారణ జరిపించడం ద్వారానే ఎవరు ఏ రకంగా దీనికి బాధ్యులో తేలుతుంది ఆ రకంగా చేయక పోతే మీరు షీల్డ్ చేస్తున్నారు అనేటటువంటి అపవాదం వస్తుంది కనుక మీరు న్యాయ విచారణ జరిపించడం ఒకటే మార్గం అని దానితో బాటు ప్రకటించిన చర్యలు ముఖ్య మంత్రిగారు తీసుకొని రక్షపాతాన్ని ఆపు చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ ఎం కోదండరెడ్డి – అధ్యక్షా

(అంతరాయం)

ఛెయిర్ పర్సన్ – ఇంకా తెలుగుదేశం పార్టీ వాళ్ళు కూడా పేరు ఇచ్చారు వాళ్ళకు కూడా అవకాశం ఇవ్వాలి I will give you an opportunity. First let him complete. Definitely. I will come back to you.

శ్రీ కె బాపిరాజు (అశ్వారావుపేట) – అధ్యక్షా, మీరు నాకు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను రాజకీయంగా కూడా బాగా పరిచయం అయ్యారు ఆ కుర్చీలో కూర్చున్నప్పుడు మాత్రం పార్టీకి అతీతంగా ఉండాలి

శ్రీ కె రామకృష్ణ (అనంతపూర్) – అధ్యక్షా, ఈ రోజు అనంతపురం జిల్లాలో జరిగిన ఈ దుస్సంఘటనపైన అన్ని పక్షాల వారు విచారించవలసిన పరిస్థితి ఏర్పడింది ఈ పిక్కిపల్లికి సంబంధించి గత ఏడు సంవత్సరాలుగా అక్కడ ముగ్గురు కక్షలు సాగుస్తున్నాయి దురదృష్టకరమైన వాతావరణం ఏమిటంటే ఈ ముగ్గు కక్షలను కూడా రాజకీయ స్వప్రయోజనాల కోసం ఉపయోగించుకోడానికి ముఖ్యంగా పదవిలో ఉన్నవారు కూడా ప్రయత్నాలు చేస్తున్నారు కాబట్టి దీని పరాకాష్ట ఇక్కడికి వచ్చిందని చెప్పి నేను మనవి చేస్తున్నాను ఎందుకంటే 1990-92 సంవత్సరాలలో రెండు ఏళ్లుగా వాళ్ళు ప్రశాంతంగా ఉన్న సందర్భంలో ఆ రోజుల్లో మంత్రిగా దివాకరరెడ్డిగారు వారిని పిలిపించి ఒక జీపు ఇచ్చి, ఒక లక్ష రూపాయలు డబ్బు ఇచ్చి అక్కడ ఉన్న స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుడు

శ్రీ కె బాపిరాజు – అధ్యక్షా, నోటీసు ఇచ్చారా?

శ్రీ కె రామకృష్ణ – బ్రిహ్మాండంగా ఇచ్చాము, స్పీకరుగారిక్ ఇచ్చాయి మొత్తములో వ్యవసాయం చేసుకొనేటటువంటి నారాయణరెడ్డిగారిని తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకుడని పట్టపగలే చంపించడం జరిగింది అంతే కాకుండా దానికి తృప్తి చెందకుండా శవమున ప్రదమ వర్ధంతి జరుగుతున్న సందర్భంలో మరో రెండు మర్డర్లు చెయించారు అక్కడే కాదు దురదృష్టవశాత్తు కడప, కర్నూలు జిల్లాలో అంతకు ముందు ఇలాంటి రాజకీయాలే నడిచేవి వీరు ప్రభుత్వంలో ఉన్నప్పుడు ముఖ్యంగా దివాకరరెడ్డిగారు మంత్రి పదవిలో ఉన్నప్పుడు అనంతపురం జిల్లాలో తాడిపత్రి, పెనుగొండ, ధర్మవరం ఏరియాల్లో వ్యవస్థితంగా దాడులు నిర్వహించి పెద్ద ఎత్తున ప్రజల ఆస్తులకు భంగం కల్గించినప్పటికి కూడా వారు దానికి రాకపోతే వారిని బెదిరించి పోలీసు స్టేషన్లో వేయించి లక్షలాది రూపాయలు, బాండ్లు కూడా వసూలు చేసిన ఘనత వీరికే ఉంది అందుకోసమె ఇవి రాజకీయాలకు అతీతంగా చూడవలసిన సమస్యగా ఉన్ని ఎక్కాల వారికి నేను విజ్ఞప్తి నేను స్పీకరును ఎంచుకునే అధికారంలో ఉన్నప్పుడు తన అధికారాన్ని కొనసాగించడానికి అనేక రకాలైన అక్రమ పద్ధతులు అవలంభించి భయంతోనే ఇవాళ ఆ ప్రాంతంలో

(అంతరాయం)

చేసిన వేసండి, ఇంకా చాలా ఉంది ఒక బుక్ ఉంది, అంత వేసండి

(అంతరాయం)

చెయిర్ పర్సన్ – బాపిరాజుగారు, ఆయనను మాట్లాడనీయండి క్లారిఫికేషన్‌కు అవకాశం ఇస్తాను

శ్రీ కె రామకృష్ణ – అధ్యక్షా, రాజకీయాలలో వీరు ఉంటూ పెద్ద ఎత్తున వివ్వల విడిగా దౌర్జన్యాలు చేయించడమె కాదు

(అంతరాయం)

శ్రీ కె బాపిరాజు:– అధ్యక్షా నేను నోటీసు ఇచ్చారా అని అడగడం జరిగింది ఆ నోటీసు ఇచ్చాను. బ్రిహ్మాండంగా ఇచ్చాను అని అన్నారు నేనే అనేది మీ యొక్క నిర్ణయానికి ఎదురుచూస్తున్నాము ఇందులో ఏ నోటీసు ఇచ్చినప్పుడు అవతలవ్యక్తి కూడా డిఫెండు చేసుకొనే అవకాశం ఉంటుంది కాబట్టి సభ్యుడు లేడు కాబట్టి Whatever ruling you may give, I will abide by it. సభ్యుడు లేనప్పుడు కూడా అలా నోటీసు ఇచ్చేసి మాట్లాడుకోవచ్చు అని రూలింగు ఇవ్వండి అలాగే మాట్లాడుకొందాము.

We will go ahead మీరు ఏమి చెబితే అది, ఆ సభ్యుడు లేకపోయిన ఫర్వాలేదు అంటే సరి లేదా ఆ సభ్యుడు ఉంటే మంచిదని అనుకొంటే ఆ విధంగానైనా రూలింగు ఇవ్వండి అంతే తప్ప I do not want further discussion on this.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, the rule is that the Member should be given an opportunity to explain himself. Now, it degenerated to what extent we can see. A notice ought to have been accompained along with a notice of 304 given to the Speaker... We know the purpose of rules We on the Government side are willing to answer. Our Ministers are willing to answer. There is no problem. An opportunity may be provided to that Member as and when he comes to the House. He can explain his position. That is in the fairness of things. An opportunity will be given to him whenever he comes to the House.

శ్రీ కె బాపిరాజు – అధ్యక్షా, దానిమీద మాట స్పెషిఫిక్‌గా కావాలి

ఛైయిర్ పర్సన్ – లెజిస్లేటివ్ ఎఫైర్సు సీనియర్ అధికారులు చెప్పినట్టుగానే రూలింగు ఇవ్వడానికి ఇద్దరు కూడా నోటీసులు ఇప్పుడు ఇచ్చారు అందరు కూడా మాట్లాడారు కాబట్టి ఈ రోజు డిస్కషన్‌కు అది సరిపోతుంది మీరు మాట్లాడారు వారు మాట్లాడతారు కాబట్టి there is no question of not allowing him to talk. We will definitely provide a chance to Sri J.C. Divakar Reddy, to explain himself on this issue, whenever he comes to the House.

శ్రీ కె బాపిరాజు – సెక్రటరీగారూ (లెజిస్లేచర్ స్పెషల్ సెక్రెటరీని ఉద్దేశించి) ఇది మీరు నోట్ చేసుకోండి

శ్రీ కె రామకృష్ణ - అధ్యక్షా, ముఖ్యంగా రాయలసీమ జిల్లాలలో కర్నూలు, కడప, అనంతపురం విస్తీర్ణమైన ప్రాంతాలలో ఈ మురా రాజకీయాలు బయల్దేరడం వల్ల 12 40 సామాన్య ప్రజానీకానికి రక్షణ లేకుండా ముఖ్యంగా మహిళల ప్రాణాలకు రక్షణ లేని పరిస్థితి ఇప్పుడు నెలకొని వుంది గత ఐదు ఏండ్లుగా అనంతపురం జిల్లాలో ఏ కెండర్ వెసినా సరే, స్వేచ్ఛగా ముందుకు వచ్చి పాటుపడే శక్తి లేకుండా వున్నారు సారా వేలం కాని, టోల్‌గేట్ కెండర్‌గానే ఏ కెండర్ వెసినా సరే, వాటన్నింటికి కొంతమంది వారి వెంట

దౌర్జన్యపరులు వెంటబెట్టుకొని వచ్చి ఇతరులకు భయానక వాతావరణాన్ని కల్పించి. వారికి వారే అన్ని బెండర్లు దోచుకోవడం జరిగింది కొందరు అనుయాయులు రాజకీయ నాయకుల వెంట తుపాకులు, బాకులు పట్టుకొని, షేపులు ఎక్కి, కన్నుబొట్లు చిరగడం, మట్కా జూదం ఆడటం, దొంగసారా వ్యాపారం నడపడం మున్నగు అక్రమ కార్యకలాపాలకు పాల్పడి ప్రజలలో అరాచకాన్ని సృష్టిస్తున్నారు కొన్ని సందర్భాలలో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి, సంపాదించుకోవడం జరిగింది మొన్నీంగ విషయంలో గాని, ప్రయివేట్ బస్ ఆపరేటర్ల విషయంలో గాని, ప్రతి ఒక్కదానిలో రాజకీయ నాయకులు తమ ఇష్టా రాజ్యాన్ని కొనసాగించి, అక్కడ అనంతపురం జిల్లాలో దౌర్జన్యపూరితమైన వాతావరణాన్ని కల్పించి, అంతే కాకుండా

(ఇంటరప్షన్స్)

Chair Person:- No, it is a question pertaining to Law and Order. That is why he is raising.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - (ఇంటరప్షన్స్)

శ్రీ కె రామకృష్ణ.- ప్రజాస్వామ్య హక్కులకు పరిరక్షణలేని పరిస్థితి ఏర్పడింది మునిసిపల్ ఎన్నికలలో ఎవరూ నామినేషన్ వేయటానికి రాలేదని అన్నారు అనంతపురం టవున్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు వున్నారు అనంతపురం వెంకటరెడ్డిగారు, ఎక్స్ ఎం ఎల్ ఏ నారాయణరెడ్డిగారు స్వేచ్ఛగా తిరుగుతున్నారు నామినేషన్ వేసుకొంటున్నారు వారికేమీ ఇబ్బంది లేదు ఎవరయితే ప్రభుత్వములో వున్నప్పుడు దౌర్జన్యం చెశారో, ఎవరయితే అరాచకాలు సృష్టించారో అలాంటి వారు ఈనాడు ఇక్కడ కనబడుతున్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కూడా నేను మనవిచేస్తున్నాను. కాంగ్రెసు పార్టీ అధికారంలో వున్నప్పుడు, తాడిపత్రి పట్టణములో నాలుగేండ్లపాటు ప్రతిపక్ష పార్టీ అనేది బహిరంగ సభలు నిర్వహించుకోడానికి వీలులేని పరిస్థితులు ఎవరు కల్పించారని అడుగుతున్నాను? ఆ రోజుల్లో అనంతపురం జిల్లాలో కరువు ఏర్పడి రైతులందరూ ఇబ్బందులు పడుతూ వుంటే, మేము రైతాంగ సమస్యలపైన, స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ పి కె ఆది నారాయణ రెడ్డి, పి నాగిరెడ్డిగారు తెలుగుదేశం నాయకులు, మేమందరం కలిసి ధర్నా చేయడానికి వెళితే, దివాకరరెడ్డి సోదరుడు ప్రభాకరరెడ్డి గూండాలు తుపాకులు, కొడవళ్లు చేతపట్టుకొని వచ్చి, మాపై దాడి చేస్తే, ఆ రోజు వారికి ప్రజాస్వామ్యము గుర్తుకు రాలేదా? ఇప్పుడు మాత్రము ప్రజాస్వామ్యం గుర్తుకు వస్తున్నదా? అంతే కాకుండా, సభ్య సమాజము తలదించుకొనే విధంగా ఆడవాళ్లను మానభంగము చేస్తే, పోలీసు స్టేషన్‌కు వెళ్లి కంప్లయింట్ ఇచ్చే అవకాశాన్ని కల్పించలేదు

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - అధ్యక్షా, చేనిపోషీవి చెబుతున్నారు తమరు వాటిని రికార్డుల నుండి తొలగించండి

(ఇంటరప్షన్స్)

శ్రీ కె రామకృష్ణ - తాడిపత్రి టవున్‌లో 16 సంవత్సరాల హరిజన బాలికను (విజయలక్ష్మి) మానభంగము చేస్తే, కనీసం పోలీసు స్టేషనుకు వెళ్లి రిపోర్టు ఇచ్చే పరిస్థితి లేదు ఆ రోజుల్లో

(టైజడీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచిరి)

ఆ అమ్మాయిని తీసుకొని ఆసుపత్రికి వెళ్లితే పోలీసులు చెప్పింది ఏమిటంటే

(ఇంటరప్షన్స్)

శ్రీ గాదె వెంకటరెడ్డి - అధ్యక్షా,

శ్రీ కె రామకృష్ణ - వెంకటరెడ్డిగారూ, మీరు తరువాత సమాధానము చెప్పండి రేపు దివాకరరెడ్డిగారిని వచ్చి చెప్పమనండని కోరుతున్నాను ప్రభాకరరెడ్డి గన్‌మన్ హరిజన అమ్మాయిని మానభంగము చేస్తే, ఆ రోజు ఒకరయినా మాట్లాడారా? సిగ్గుండాలి కొద్దిగయినా . ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడతారా?

(Interruptions by Sri P. Janardhan Reddy)

Chair Person:- he is availing his opportunity and speaking on the Law and Order subject. You can ask later.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - అధ్యక్షా, ఇది మానభంగాల సబ్జెక్టనా?

(Interruptions)

ఫెయిర్ పర్సన్ - లా అండ్ ఆర్డర్ సబ్జెక్టు మీద మాట్లాడుతున్నారు Let the Member avail his opportunity first. Kindly take your seat.

శ్రీ కె రామకృష్ణ - హరిజన అమ్మాయిని మానభంగము చేస్తే, తల్లిదండ్రులు కనీసం గట్టిగా ఏడ్వలేని పరిస్థితిలో చనిపోయిన అమ్మాయిని తీసుకొని వెళ్లి పూడ్చుకొన్నారు

ఇలాంటి భయానక సంఘటనలు అనంతపురం జిల్లాలో ఎన్నో జరిగినాయి వాటన్నిటికే పరాకాష్టగా, అవి కొనసాగకుండా, అన్ని పక్షాల వారు సమ్మతంతో తీవ్రంగా ఆలోచన చేసి, లోతుగా పరిశీలన చేసి వాటికి అడ్డుకట్ట వేసి తీరాలని మనవిచేస్తున్నాను ముఖ్య మంత్రి రామారావుగారు, చెప్పినట్లుగా, ఇది ఒక చోటనే జరిగిందని భావించడం లేదు ప్రధానంగా 4-5 ఏండ్లుగా ఈ ల్యాండ్‌మైన్ సంఘటనతో సహా, ప్రతియొక్క దాన్ని ప్రత్యేకంగా విచారణ జరిపించాలని మనవిచేస్తున్నాను

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచిరి)

అక్రమ సంపాదన ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే పద్ధతులను రూపు మాపకపోతే, వీటిని అదుపు చేయలేకపోతే, ఇది ప్రభుత్వానికి భరించరాని సమస్యగా తయారవుతుంది కేంద్ర ప్రభుత్వానికి కూడా తలభారమే అవుతుంది కోట్లాది రూపాయలు అక్రమంగా కొందరి చేతుల్లోకి వస్తున్నది వారు ఏ పార్టీ వారైనప్పటికీ ప్రభుత్వము వారిని అదుపులో పెట్ట లేదు ఈ అరాచకాలకు అడ్డుకట్ట వేయాలంటే ఇప్పటి నుండి అయినాసరే సక్రమంగా బెండర్లు వేయించాలి దొంగసారా వ్యాపారస్తులను, మట్కా నిర్వాహకులను, క్లబ్‌లు నడిపే వారినీ, వారు ఏ పార్టీ వారయినా వివక్షణత కూడిన చర్యలను తీసుకోవలెనని మనవి చేస్తున్నాను

గత ఐదు ఏండ్లుగా ఎవరయితే బాధితులుగా ఉన్నారో, వారు ఇప్పటివరకు వారి గ్రామాలకు పోయే పరిస్థితి లేదు వారి ఆస్తులను ధ్వంసం చేశారు వారి పంట పొలాలను ధ్వంసం చేశారు వీరందరికీ రామారావుగారు గతములో కాంపెన్‌సేషన్ ఇస్తామని చెప్పారు ఇప్పటికీ ఇవ్వలేదు నష్టపోయిన వాళ్లందరికీ కాంపెన్‌సేషన్ ఇచ్చి, వారి వారి ప్రాంతాలకు స్వేచ్ఛగా వెళ్లే అవకాశాలను కల్పించి, వాళ్లను సిద్ధము చేసుకొనేటట్లు, వీలు చేసించాలని మనవిచేస్తున్నాను

గతములో దౌర్జన్యంగా బలవంతంగా లక్షలాది రూపాయిలకు బాండ్లు వ్రాయించుకొన్నారు ఆ బాండ్లను తిరిగి వాళ్లకు ఇప్పించుటకు ప్రభుత్వము చర్యలు చేపట్టాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా మరింత జాగ్రత్తగా పరిశీలన చేయవలసిందిగా మనవిచేస్తున్నాను ఇదొక అనంతపురం జిల్లాలోనే కాదు, కర్నూలు, కడప అనేక ప్రాంతాలలో కూడా ఈ మురా రాజకీయాలు విస్తరించాయి వాటిని కంట్రోల్ చేయాలని కోరుతూ, ఈ సంఘటన పై మా పార్టీ తరఫున విచారాన్ని వ్యక్తము చేస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ గాదె లింగప్ప (గుత్తి) – అధ్యక్షా, అనంతపురం జిల్లాలో తాడిపత్రి నియోజక వర్గములో చిక్కేపల్లి గ్రామం దగ్గర జరిగిన సంఘటన గురించి అన్ని పక్షాల వారు

విచారాన్ని వ్యక్తం చేశారు జరిగిన సంఘటనకు మా పార్టీ తరఫున కూడా మా విచారాన్ని వ్యక్తము చేస్తున్నాము ఈ రోజు జరిగిన ఈ సంఘటనకు కారణం ఏమిటన్నది అన్ని పక్షాలవారు ఆలోచన చేయవలసిన అవసరం వుంది ఇంతకు ముందే రామకృష్ణగారు చెప్పినట్లుగా, అనంతపురం జిల్లాలో గతములో తెలుగుదేశం పార్టీ 1983 నుండి 89 వరకు అధికారంలో వున్నప్పుడు ఏ విధమైన అరాచకాలు జరిగిన సందర్భాలు లేవు ఆనాడు ప్రభుత్వము ప్రజలకు రక్షణ కల్పించే విషయంలో అందరికి సామాన్యమైన పద్ధతిలో చర్యలు గైకొన్నది 1989లో కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, అటు తాడిపత్రి నియోజకవర్గములోనైతేనేమి, ఇటు ధర్మవరం నియోజకవర్గములోనైతేనేమి, పెనుగొండ నియోజకవర్గములోనైతేనేమి, అరాచక శక్తులు బయల్దేరి సామాన్య ప్రజానీకంపై హత్యలు, మానభంగాలు, లూటీలు, కొన్ని వందల ఇండ్లను తగలబెట్టి ప్రజలను గ్రామాల నుండి తరలించిన పరిస్థితులున్నాయి ఆ రోజు ప్రతిపక్షములో వున్న తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుగా నేను వున్నాను సి పి ఐ సెక్రటరీగా రామకృష్ణగారు వున్నారు ఆ రోజు అనంతపురం జిల్లాలో తాడిపత్రిలో గాని ధర్మవరంలో గానే కనీసం మిత్రపక్ష పార్టీలకు బహిరంగ సభ పెట్టుకోడానికి ఎన్నో ఇబ్బందులు కలుగజేశారు ఆ రోజు రాష్ట్రస్థాయి నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, సి పి ఐ నాయకులు, సి పి ఎం నాయకులు గానీ అందరూ వెళ్లి బహిరంగ సభ పెడితే, ఆనాడు అధికారంలో వున్న మంత్రి దివాకరరెడ్డిగారు ప్రజలకు ఎన్లైటెన్ చేసి, జరగరాని సంఘటనలు జరుగుతున్నాయని, బహిరంగ సభను నిర్వహించకుండా చేశారు మరి మ
ధర్మవరం పట్టణములో మిత్రపక్షాలు అన్నీ కూడా కలిసి ఆ రోజు బహిరంగసభలు పెడితే 12 50
ఆనాడు స్థానికంగా ధర్మవరములో పెనుకొండ శాసనసభ్యుడు ఎస్ వి సుబ్బారెడ్డి మనుషులు చేతుల్లో బాంబులు తీసుకొని యధేచ్ఛగా పబ్లిక్ మీటింగులో కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడితే ఇక్కడి నుంచి మిమ్మల్ని ప్రాణాలతో వదిలి పెట్టమని చెప్పి చూస్తూ ఉంటే అక్కడ ఉన్నటువంటి పోలీసులు, సర్కిల్ ఇనస్పెక్టర్ చూస్తూ ఊరుకున్నారే కాని పట్టుకొమ్మన్నా పోలీసు వ్యవస్థ పట్టుకోలేదు మరి మేము అక్కడ బహిరంగ సభలు డ్రాప్ చేయకపోతే చుట్టుప్రక్కల ప్రాంతాలలో బాంబులు వేసి బహిరంగ సభను భగ్నం చేయడానికి ప్రయత్నించారు ఎంతో మంది మిత్రపక్షాల నాయకులు, ప్రజలు కలిసి బహిరంగ సభ జరుపుతూ ఉంటే స్పీకర్‌గారి స్థానములో మీరు కూర్చున్నట్లు కూర్చుని బాంబులు వేసి ఎదురుగా ఒక మనిషిని చంపేస్తే కూడా కనీసం ప్రభుత్వం ఏ విధమైన చర్య తీసుకోలేదు దాని ఫలితమే ఈ రోజు జరిగినటువంటి సంఘటనలు ఈ విధంగా సంఘటనలు ఉత్పన్నమవుతున్నాయని చెప్పి మనవి చేస్తున్నాను మరి ఆనాడు ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వం రక్షణ కల్పించి ఉంటే ఈ రోజు ఇటువంటి సంఘటనలు జరిగి ఉండేవి కాదు వాస్తవముగా ఆ రోజు చిక్కేపల్లిలో నారాయణరెడ్డిగారు – ఆ మనిషి సర్పంచి, మంచివాడు – పొలములో పని చేసుకుంటూ ఉంటే అతి దారుణంగా ఆయనను హత్య

చేయడం జరిగింది హత్య చేస్తే షోకీసు సెషన్‌లో కేసు రిజిస్టర్ చేసుకుందామన్నా పోనిచ్చేవారు కాదు ఈ సంఘటనల సందర్భంగా ఈ రోజు మరి అక్కడ ఉన్నటువంటి ఫ్యాక్షనిస్టుకి సంబంధించి జరుగుతున్న హత్యలే కాని వీటితో తెలుగుదేశానికి సంబంధమే లేదు మరి తెలుగుదేశం పార్టీ మంత్రికి సంబంధము ఉందని జనార్ధన్‌రెడ్డిగారు చెప్తున్నారు నేను సభాముఖంగా జనార్ధన్‌రెడ్డిగారికి చెపుతున్నాను మరి గత అయిదు సంవత్సరాలలో జరిగినటువంటి సంఘటనలు అన్నీ క్రోడీకరించి ఈ రోజు జరిగిన సంఘటనను అందులో భాగస్వామ్యం చేసి మెజిస్టీరియల్ ఎంక్వయిరీ జరిపించే దానికి మాకు ఎలాంటి అబ్జెక్షన్ లేదు మరి దివాకరరెడ్డిగారు ప్రజలకు కోట్లాది రూపాయలు ఇచ్చినట్లు బాండ్స్ వ్రాయించుకొని తన దగ్గర ఉంచుకున్నాడు లేపు ఎవర్నైనా తిరుగుబాటు చేసి ప్రజాస్వామ్యబద్ధంగా ఉంటే వారి నుంచి డబ్బులు వసూలు చెయ్యాలని బాండ్స్ వ్రాయించుకొని పెట్టుకొన్నారు మరి దివాకర్‌రెడ్డిగారు ఈ విధంగా చేసిన దాని ఫలితంగానే మొన్న జరిగిన మున్సిపల్ ఎలక్షన్స్‌లో నామినేషన్ వేసే పరిస్థితి కూడా లేదు· ప్రజలు అంతా వెళ్ళిపోయారు అక్కడ మరి దివాకరరెడ్డిగారు కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్ వేసినా కనీసం పది మంది వెంట వచ్చే పరిస్థితి లేదు ఆ పరిస్థితిలో ఆ రోజు నామినేషన్ చేయక లేకపోతే తుపాకులు చూపించారు, అందుకే నామినేషన్ వేయలేదని జనార్ధన్‌రెడ్డిగారు చెపుతున్నారు మరి కాంగ్రెస్ పార్టీ అధికారములో ఉన్నప్పుడు ఎన్ని దౌర్జన్యాలు చేసిన ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలను చైతన్యవంతులను చేసి, వారి అఫీసీతి అక్రమ పద్ధతులను ఎదిరించి 1994 శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయడం జరిగింది మరి అనంతపురం జిల్లాలోని మొత్తం 14 నియోజకవర్గాలలో ఎన్నికలు జరిగిన 13 నియోజకవర్గాలలో మేము మిత్రపక్షాలు 12 నియోజకవర్గాలలో గెలిస్తే ఒక్క తాడిపత్రి నియోజకవర్గంలో మాత్రం కాంగ్రెస్ గెలిచింది ఆ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలిపించి అంటే వాస్తవముగా అక్కడ దివాకరరెడ్డిగారు ప్రజలను భయభ్రాంతులను చెసి తన మనుష్యులను, తీసుకొని బూత్‌లో అంతా రిగ్గింగ్ చేస్తే ఆయన గెలిచాడు ప్రజాస్వామ్యబద్ధంగా దివాకరరెడ్డిగారు గెలవలేదు అని ఈ రోజు ఈ సందర్భముగా మనవిచేస్తున్నాను, జరిగినటువంటి సంఘటనను మేము ఎవరం క్షమించడం లేదు వాస్తవంగా హత్యా రాజకీయాలను అక్కడ ఉన్నటువంటి దివాకర రెడ్డిగారు పెంచి పోషించి ఆ విధంగా ఒక వర్గాన్ని ఆయన పెంచి పోషించడం వల్లనే వారు వీరిని చంపడం, వీరు వారిని చంపడం వంటి సంఘటనలు జరుగుతున్నాయి కాని మా మంత్రికి కాని, తెలుగుదేశం పార్టీ వ్యక్తులకు కాని ఇందులో ఏ మాత్రం సంబంధము లేదు ఈ జరిగినటువంటి సంఘటనకు న్యాయబద్ధంగా ఏక్షన్ తీసుకోడానికి మాకు ఎలాంటి అబ్జెక్షన్ లేదు మరి దివాకరరెడ్డిగారు, రమణారెడ్డిగారు గతములో చేసినటు వంటి సంఘటనలను మాత్రం ఒక తూరి పరిశీలించి వాటిని కూడా చెర్చి వాటిన్నిన జుడీషియల్ ఎంక్వయిరీ వేస్తే మంచిదని ఈ సందర్భముగా మనవిచేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను

చెయిర్ పర్సన్.– మినిస్టర్ ఫర్ లేబర్

(ఇంటరప్షన్స్)

గతములో ఉన్న సభా సాంప్రదాయాల ప్రకారం పార్టీకి ఒక్కరికి చొప్పున అవకాశం ఉంది మరి 14 మంది నోటీసులు ఇచ్చారు మీ పార్టీకి మరల ఇస్తే అందరికి అవకాశం ఇవ్వాలి.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – సి పి ఐ కి ఎట్లా ఇచ్చారు?

చెయిర్ పర్సన్ – సి పి ఐ తరఫున అంటే ఆయన ఆ కాన్‌స్టిట్యూయన్సీ మెంబర్ అని ఇచ్చాను

(ఇంటరప్షన్స్)

క్లారిఫికేషన్స్ ఎలా చేస్తాను After Minister's reply, I will allow clarifications.

శ్రీ పరిటాల రవీంద్ర – అధ్యక్షా

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – కాంగ్రెస్ పార్టీ తరఫున మమ్మలని మాట్లాడనివ్వండి, మెంబర్స్ ఉన్నారు

చెయిర్ పర్సన్ – గతములో కూడా ఒక్కొక్కరికే పార్టీ ప్రకారం ఇవ్వడం అనేది సాంప్రదాయం. మరి ఇంకో 304కి నోటీసు ఇచ్చారు There is another important 304 that has been allowed. Please take your seats. Clarifications will be allowed after Minister's reply.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – అయనకు ఎందుకు ఇచ్చారు?

Chair Person:– He is the Member from that Constituency. స్పీకర్‌గారు స్పెషల్‌గా వ్రాసి పోయారు

శ్రీ పరిటాల రవీంద్ర – గౌరవనీయులైనటువంటి జనార్ధన్‌రెడ్డిగారు సత్యదూరమైన ఆరోపణలు చేస్తున్నారని మనవిచేస్తున్నాను

(ఇంటరప్షన్స్)

రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టిని తేసుకొని రాబడిన విషయములు (2) అనంతపురం జిల్లా యాడికి మండలం చిక్కేపల్లి గ్రామము దగ్గర జరిగిన ప్రేలుడు సంఘటన గురించి

Chair Person:- I said I will allow clarifications.

శ్రీ పరిటాల రవీంద్ర - యాడికి మండలం చిక్కేపల్లి గ్రామం వద్ద జరిగినటువంటి లాండ్ మైన్ సంఘటనలో చనిపోయినటువంటి నారపరెడ్డిగారి భార్య అయిన లక్ష్మమ్మగారు ఇచ్చిన ఎఫ్ ఐ ఆర్‌లో నా పేరు

(ఇంటరప్షన్స్)

చెయిర్ పర్సన్ - నేను చెప్పాను - గతములో కూడా సభా సాంప్రదాయం ఇదే అని మంత్రిగారు ఒక్క నిముషం కూర్చోండి నేను చెప్పేది వినండి ఇప్పుడు 14 మంది నోటీసులు ఇచ్చారు పార్టీకి ఒక్కొక్కరే మాట్లాడడం సాంప్రదాయంగా ఉండి కాకపోతే ఈవేళ ఇంకొక 304 ఉంది ముఖ్యంగా అవకాశం ఇవ్వాలి టైమ్ ప్రకారం చూసుకుంటే చాలా కాలాతీతమైంది రామకృష్ణగారికి స్పీకర్‌గారు స్పెషల్ పర్మిషన్ ఇచ్చి పోయారు Otherwise, I would not have allowed him also. Let the Hon'ble Minister make a statement and after that I will give chance first to Mr. M. Kodanda Reddy.

శ్రీ కె బాపిరాజు - దయ ఉంచి నా మాట వినండి లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మినిష్టర్‌గారు కూడా చెప్పారు పార్టీకి ఒక్కొక్కరు మాట్లాడాక క్లారిఫికేషన్‌కి ఛాన్స్ ఇస్తాము అన్నారు మీరు అల్‌రెడీ డీవియేట్ అయ్యారు దానికి ఇప్పుడు కూడా నేను అడిగేవాడిని కాదు నాగేశ్వరరావుగారు కోదండరెడ్డిగారికి ఇస్తారని చెప్పారు రెండు నిముషాలు ఇవ్వండి ఎందుకంటే ఆ రకంగా ఉండగలిగితేనే కోఆపరేట్ చేయగలం తప్ప

(ఇంటరప్షన్స్)

ఇస్తాము అన్నారా, అయితే మాట్లాడనివ్వండి

మ
1 00 శ్రీ ఎం కోదండరెడ్డి - అధ్యక్షా, సిన్న

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ ఎం కోదండరెడ్డి.- అధ్యక్షా, హౌస్‌ను ఆర్డరులో పెట్టండి నేను మాట్లాడిన తరువాత మినిస్టర్‌గారినీ మాట్లాడనీయండి

శ్రీ కె ఎర్రన్నాయుడు - మాకు కూడా ఒక అవకాశం ఇవ్వండి

శ్రీ బి వెంకటేశ్వరరావు – అధ్యక్షా, ఒక చిన్న విషయమండీ కాంగ్రెస్ వాళ్ళు మాట్లాడిన తరువాత, మినిస్టర్ సమాధానం అయిన తరువాత ఇంకా ఎవరికి ఇవ్వద్దండీ

(తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యుల నుండి అభ్యంతరం)

శ్రీ కె ఎర్రన్నాయుడు – అధ్యక్షా అధ్యక్షా

శ్రీ ఎం కోదండరెడ్డి – ఎర్రన్నాయుడుగారు, మీరు 'విప్'గా మాకు సహకరించాలి మీరే అడ్డం పడితే ఎట్లా?

అధ్యక్షా, అనంతపురం జిల్లా 'యాడికి' మండలంలో చిన్న జరిగిన సంఘటన గురించి నా కంటే ముందు కాంగ్రెస్ పార్టీ లీడర్‌తో సహ ప్రతిపక్ష పార్టీ నాయకులు చాల వివరాలు చెప్పడం జరిగింది అధ్యక్షా, ఈ 304 క్రింద మాట్లాడటానికి ఈ రోజు ఉదయం 7 గంటలకే వాయిదా తీర్మానం నోటీసులో సంతకం పెట్టాను కాబట్టి వీరు నాకు అవకాశం ఇచ్చి ఉండవలసింది నాకు అవకాశం ఇవ్వమని నేను మీతో ఇంత ప్రాధేయపడవలసిన అగత్యం రాదనుకొన్నాను అయినా కూడా మీరు నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు నా ధన్యవాదాలు తెలియజేసుకొంటున్నాను

అధ్యక్షా, చాల వివరాలు వచ్చాయి ఇప్పటికే నేను మనవిచేసేదేమంటే, ఈ సంఘటన గురించి మనమందరం కూడా తల దించుకోవాలి ఇది ఎంతో బాధాకరమైన సంఘటన ఇది రాజకీయ చరిత్రలో ఒక మచ్చగా మిగిలిపోయే సంఘటన రాజకీయాల్లో మనం చాల కాలం నుండి ఉన్నాం ఇటీవల శాసనసభ ఇటువంటి సంఘటన గతంలో ఎప్పుడూ జరగలేదు ఇప్పుడే కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన ప్రతిపక్షం నుంచి కూడా చెప్పారు అధ్యక్షా, ఈ సంఘటన జరిగిన తదుపరి పోలీసు ఉన్నతాధికారులందరూ మూడు రోజుల పాటు అక్కడ పడుతున్నారు అన్ని రాజకీయ పక్షాల నాయకులు, ప్రజా ప్రతినిధులు చర్చించుకొని పెడ్డారు ఏమిటి భవిష్యత్ అని ఆలోచిస్తున్నారు ఈ సందర్భంగా తమరికి మనవిచేసేదేమిటంటే, ఇటువంటి ప్రమాదం రాబోతున్నదని ఆనాడే బి జె పి ఫ్లోర్ లీడర్ వీర్యాసాగర రావుగారు చెప్పారు ఈ నూతన ప్రభుత్వం ఏర్పాటు అయిన సందర్భంలో, చుంచు మండలిలో కొంత మంది పైన కేసులు ఉన్నాయనే మాట, ఆనాడే ఆంధ్రరాష్ట్ర ప్రజలకు ఆయన చెప్పడం జరిగింది దానిపైన జాతీయ పత్రికలు కూడ ఎడిటోరియల్స్ వ్రాసాయి కాబట్టి ఇప్పుడు మాట్లాడకూడదని ఏవైనా కొన్ని రూల్స్ తెచ్చి మా ముందు పెట్టినా, పత్రికలు మాత్రం వివరంగా వ్రాస్తున్నాయి – ఈనాటి సంఘటన గురించి

అధ్యక్షా, అధికారంలో మేము ఉన్నప్పుడు కాని, లేదా 1983 నుండి 1989 వరకు మీరు అధికారంలో ఉన్నప్పుడు కాని శాసనసభలో మాట్లాడే విషయాలు గురించి అనుకరిస్తూ

గాని, ప్రజా ప్రతినిధులను అనుకరిస్తూ గాని, మంత్రులను, ముఖ్యమంత్రులను గాని అనుకరిస్తూ, వాళ్ల ప్రవర్తనను అనుకరిస్తూ గాని ఎన్నో సినిమాలు వచ్చాయి. అందువల్ల మనం ఎన్ని దాచిపెట్టి మాట్లాడుకొన్నా, ప్రపంచంలోని అన్ని పత్రికలు శాస్త్రీయ పద్ధతులలో విశ్లేషిస్తూ వ్యాసాలు వ్రాయబడుతున్నాయి కాబట్టి ప్రజా ప్రతినిధుల, మంత్రుల, ప్రతిపక్ష నాయకుల బాధ్యతలు ఏమిటో మనం సరిగా తెలుసుకోవలసిన అవసరం ఉంది కనీసం జరిగిన సంఘటన గురించి అయినా మాట్లాడుకోకపోతే న్యాయం ఎక్కడ జరుగుతుందని నేను ప్రశ్నిస్తున్నాను ఈ సంఘటన గురించి మనమే ఇంతగా కలవరపడితే, ఇక 8 కోట్ల సామాన్య ప్రజానీకం ఎంతగా కలవరపడాలి? ముఖ్యంగా అనంతపురం జిల్లా ప్రజానీకం చాల కలవరపడుతున్నారు అందులో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాణివిధ్యం వహిస్తున్న అనంతపురం జిల్లాలో జరిగిన ఈ సంఘటన గురించి వివరాలను దాచిపెట్టి మాట్లాడుకోవలసిన అవసరం లేదు పూర్తి వివరాలు మాట్లాడుకోవాలి ఇంకా గంటో, రెండు గంటలో మాట్లాడుకొని, న్యాయం చేయడానికి ప్రయత్నం చేయాలి "నిన్నటి వరకు మీరు అధికారంలో ఉన్నారు, మీరు చేసిన అగత్యాలు ఏమిటి అని" మీరు అనడం కాని, లేకపోతే "మీరు అధికారంలో ఉన్నారు, మీరు ఏమి చేస్తున్నారు" అని మేము మాట్లాడడం కాని కాదు ఇక్కడ, న్యాయం బయటకు రావడానికే మనం మాట్లాడుకోవాలి ఇంతకు ముందే కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన గౌరవసభ్యుడు స్పష్టంగా చెప్పడం జరిగింది ఇక మంత్రిగారు కూడ వివరణ ఇవ్వబోతున్నారు నేను వాటి అన్నింటి గురించి చర్చించదలచుకోలేదు కాని ఒక్క మాట నిన్నటివరకూ మీరు ఒక మాట మాట్లాడారు ఎవర మీదన్నైన ఆరోపణలు చేయదలచినపుడు, రూల్స్ ప్రకారం నోటీసు ఇవ్వాలని అన్నారు దాని ప్రకారం మా కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంటనే నోటీసు ఇచ్చి ప్రస్తావన చేయడం జరిగింది అదే విధంగా కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన శాసనసభ్యుడు కూడా నోటీసు ఇవ్వడం జరిగింది ఇక్కడ మీకు ఒక మాట మనవిచేస్తున్నాను – ఇప్పుడు శాసనసభ్యుడు జె సి దివాకరరెడ్డి గురించి మాట్లాడారు మీ సభ్యులు కూడ ఆయనకు నోటీసు ఇచ్చి మాట్లాడి వుంటే, ఆయన కూడ జవాబుచెప్పే అవకాశం ఉండేది

పోతే అధ్యక్షా, నిన్న "యాడి" మండలంలో జరిగిన సంఘటనలో ఒకరు కాదు, ఇద్దరు కాదు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎనమండుగురు చనిపోయారు ఈ 8 మందినీ చంపడానికి చేసిన ప్రయత్నంలో అవతల వాళ్ల కూడ చనిపోవడం జరిగింది ఈ సంఘటన గురించి పోలీసులు నెత్తిన చేతులు పెట్టుకొన్నారు – ఈ సంఘటన వివరాలు ఎట్లా రాబట్టగలమా అని ఇది రాజకీయంగా జరిగిందనే మాట పత్రికలలో వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎనిమిది మందిని పొట్టన పెట్టుకొన్నారనే మాటను పత్రికలు ఘోషిస్తున్నాయి మనం ఎంత చర్చించినా తక్కువే. నేను తమరి ద్వారా ఈ ప్రభుత్వానికి మనవిచేసేదేమిటంటే ఇటువంటి సంఘటనలు పునరావృతం కావద్దు అధ్యక్షా, గత శాసనసభలో మీరు లేరు రాష్ట్ర గవర్నర్ ఎక్కడో ఒక మీటింగ్‌లో మాట్లాడుతూ, రాజకీయాల్లోకి గూండాలు

ప్రవేశిస్తున్నారని అంటే, దానిపైన శాసనసభలో ఎంతో కలవరం లేచింది చాలా మంది శాసనసభ్యులు ఆనాడు ధిక్కారంలోనికి ఎక్కారు అది తప్పేమి కాదు, రాజకీయాల్లో గూండాయిజాన్ని నివారించవలసిన అవసరం ఉందని ఆనాడే చెప్పడం జరిగింది నేర ప్రవృత్తి గల వారు రాజకీయాలలోకి వస్తే, ప్రజాప్రతినిధులయితే ప్రజలకు సేవ చెయ్యకపోగా ఈ సమాజంలో చెడు పనులకు పనికివస్తారని ఆ రోజు పెద్ద పెద్ద వారు తమ అభిప్రాయాన్ని చెప్పారు మనం దాచిపెట్టినా, ఇప్పుడు ఇక్కడ ఏమీ చెప్పినా, దాగదు. చర్చల సారాంశం ఇప్పుడు వచ్చింది మా కాంగ్రెస్ పార్టీ నాయకుడు జనార్దన్‌రెడ్డిగారు మాట్లాడిన తరువాత, అధికార పక్షం నుంచి శాసనసభ్యులు మాట్లాడే అవసరం లేదు. అయినా కూడా వారు మాట్లాడిన సందర్భం చూస్తే, వాస్తవాన్ని ఒప్పుకున్నట్లుగా తెలుస్తోంది ఆనాడు పొరపాటు చేశారు కనుక ఈ రోజు పొరపాటు చేస్తున్నాము అని పరోక్షంగా ఒప్పుకున్నారు ఆనాడు ఎవరయినా పొరపాటు చేసి ఉంటే, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు శాసనసభ్యులు కానీ మంత్రులు కానీ పొరపాటు చేసి ఉంటే .

మ 1 10

(ఇంటరప్షన్స్)

శ్రీ సి కృష్ణయాదవ్ (హిమాయత్‌నగర్) – చేశారు శాసన సభ్యుడిని చంపారు ఆ విషయం తెలియదా?

శ్రీ ఎం కోదండరెడ్డి – అధ్యక్షా మీ అనుమతితో నేను మాట్లాడుతున్నాను ఆనాడు పొరపాటు చేశాము కాబట్టి ప్రజలు తిరస్కరించి మమ్మల్ని ప్రతిపక్షంలోకి, మీమ్మల్ని అధికార పక్షంలోకి పెట్టారు అంతే కాదు గతంలో ఎక్కడా రాష్ట్ర చరిత్రలో లేనట్లుగా, 219 సీట్ల అత్యధిక మెజారిటీ ఇచ్చారు మళ్లీ వాళ్లు ఇటువైపుకి వస్తారా వారు అధికారంలో ఉన్నారు కనుక ఏది చేసిన చెలామణి అవుతుందనే విధంగా ఆలోచిస్తే, ప్రవర్తిస్తే సరే చెయ్యమనండి మేము అడ్డం పెట్టము కానీ న్యాయం బయటకు రావలసిన అవసరం ఉంది నేను మీకు ఒక విషయం గుర్తు చేస్తున్నాను ఈ సభా నాయకులు రామారావుగారు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీల వారు సహకరించాలి, మనమందరం సోదరులం, సోదరీమణులం, ఏ సమస్యనయినా చర్చించుకుందాము అని చాలా సందర్భాలలో చెప్పారు కానీ ఈ శాసనసభ 21వ తేదీ నుంచే ప్రారంభమయిన నాటి నుంచే మేస్తే, ప్రతిపక్షంలో గల వారి నోరు నొక్కే ప్రయత్నమే చేస్తున్నారు ఇది మంచి సాంప్రదాయం కాదు మీ ద్వారా ప్రభుత్వ పక్షానికి, మంత్రులకూ మనవి చేస్తున్నాను. మీరు కనుక ఇదే పద్ధతి అవలంభిస్తే ఇక్కడ చెప్పకపోయినా, బయటకు వెడితే పత్రికలున్నాయి, పబ్లిక్ మీటింగ్స్ పెట్టుకోవచ్చు ప్రత్యక్షంగా ప్రజలతో మాట్లాడుకునే అవకాశం ఉంది ఏ సందర్భం వచ్చినా, ఏ సంఘటన వచ్చినా – పేపర్ లేకేజి కానివ్వండి, మహబూబ్‌నగర ఇన్సిడెంట్ కానీ – ఏదయినా ప్రజలకు న్యాయం జరగాలి అయా సంఘటనలలో జరిగిన

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకొని రాబడిన విషయములు (2) అనంతపురం జిల్లా యాడికి మండలం చిక్కేపల్లి గ్రామము దగ్గర జరిగిన పేలుడు సంఘటన గురించి

నేరం బయటకు వచ్చి, బాధ్యులకు శిక్ష పడే విధంగా, సభలో న్యాయం జరిగేలా చూడకపోతే మరింత అన్యాయం చేసిన వారం అవుతాము అనేది గుర్తు చేస్తూ, వివరంగా ఒక మాట మనవి చేస్తున్నాను ఒక మాట అన్నారు ప్రతిపక్షాల వారు అన్నారు రిమోట్ కంట్రోల్ ఏ విధంగా వారి చేతికి వచ్చింది అనేది అనుమానాస్పదంగా వచ్చింది. అది ఎవరికీ సాధ్యం కాదు సాధించాలన్నా అది అయ్యే పని కాదు రిమోట్ కంట్రోలు యంత్రం ఏ విధంగా ఆయన చేతికి వచ్చింది? ఎట్లా ఈ సంఘటన జరిగింది? ఇంత ప్లాన్డ్‌గా జరిగింది, దీని పూర్వాపరాలు ఏమిటి. దీని వెనుక ఎంత పెద్ద మనుషులున్నా, ఎంత ఉన్నత పదవులలో ఉన్న వారు ఉన్నా వారిని కఠినంగా శిక్షించాలి అనే మాట ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను ఆ స్థానంలో ఉండి మీరు చూస్తున్నారు 21వ తేదీ నుంచి దాదాపు రోజూ శాసనసభలో, జరుగుతున్న సంఘటనల పట్ల న్యాయ విచారణ చేయమని కోరుతున్నాము మహబూబ్ నగర్ సంఘటన కానీ, పాత బస్తీ సంఘటన కానీ, ఎన్నికలలో జరిగిన తప్పులు కానీ ఇప్పుడు ఈ సంఘటన కానీ మాస్తూన్నాము ఎన్నో జరిగాయి ఇది చాలా తీవ్రమైన అంశం న్యాయ విచారణ చేసి, పూర్వాపరాలను బయటకు తేవాలి ఉపయం ముఖ్య మంత్రిగారు ఒక మాట అన్నారు న్యాయ విచారణ చేస్తామన్నారు ఎన్ని రోజులలో పూర్తి చేస్తారు అనే మాట వారి ప్రకటనలో ఎక్కడా లేదు పిన్న పాత బస్తీలో జరిగిన కాల్పులలో చనిపోయిన వ్యక్తి విషయం కానీ అనంతపురంలో జరిగిన సంఘటన విషయంలో చాలా ఎన్ని రోజులలో న్యాయ విచారణ చేస్తారని సభకు స్పష్టంగా చెప్పాలి ఈ రోజున న్యాయ విచారణ చేస్తామని చెప్పి చేతులు దులుపుకుని పోతే 11వ శాసనసభకు కానీ విచారణ బయటకు వచ్చే అవకాశం లేదు ఎన్నో చట్టాలు ఇక్కడ చేశాము, సభా సంఘాలు వేశాము విచారణ రిపోర్టులు బయటకు రాలేదు న్యాయ విచారణ ఇంత కాలంలో చేస్తాము, ఆ రిపోర్టు సభ ముందు పెడతాము అనే మాట సభలో స్పష్టంగా చెప్పాలి ఈ సంఘటనలో చనిపోయిన 8 మంది, రిమోట్ కంట్రోల్ ఆపరేట్ చేయగా చనిపోయిన ఒక వ్యక్తి – వారికి న్యాయం జరిగే విధంగా సత్వరమే ఇచ్చే తీరుగా మారి, ఇందులో పెద్ద మనుషులెవరున్నా, ఉన్నత పదవులలోని వారెవరున్నా వారికి శిక్ష పడేలా చెయ్యాలి అని మీ ద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ పి కేశవ్ (ఉరవకొండ) – అధ్యక్షా, నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అనంతపూర్ జిల్లాలో చిక్కేపల్లి గ్రామంలో జరిగిన సంఘటన దురదృష్టకరమైనది, విషాదకరమైనది సభ్య సమాజంలో సభ్యులందరూ సిగ్గుతో తలవంచుకునే విషయం దీనికి నా తరఫున మా పార్టీ తరఫున విచారం తెలియజేస్తున్నాను. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియచేస్తున్నాను కానీ వ్యక్తిగత కక్షల వల్ల జరిగిన ఈ సంఘటనను రాజకీయ లబ్ధి కోసం కొన్ని పక్షాల వారు అధికార పక్షం మీద, అధికార పార్టీ వ్యక్తుల మీద బురద జల్లే ప్రయత్నం చెయ్యడం విచారకరం సమాజంలో నేరాలు జరుగుతున్నాయని ఘోషిస్తున్నారు అల్లరులు జరుగుతున్నాయని ఘోషిస్తున్నారు

ప్రజాస్వామ్యం, చట్ట సభల మీద గౌరవంతో వచ్చిన క్రొత్త శాసనసభ్యులం చాలా మంది ఉన్నాము ఈ రోజు ఉదయం సభలో జరిగిన సంఘటనలు మూశాము మ్రొకులు విరిగాయి ఈ సంస్కృతి మారి క్రొత్త సంస్కృతి, మంచి సంస్కృతి మాకు అందించాలని ప్రార్థిస్తున్నాము సీనియర్ శాసనసభ్యులను ప్రార్థేయపడుతున్నాము ఈ రోజు జరిగిన ఈ విషయం గురించి చెప్పాలంటే ఎంతో విలువైన శాసనసభా కాలాన్ని వృధా చేయడం అవుతుంది కానీ ఇన్ని నిందలు మోపడం వల్ల కొన్ని విషయాలు సభ దృష్టికి తేవడం మా ధర్మం అనుకుంటున్నాను మరణించిన నారపరెడ్డి, వారి కుమారుల గత చరిత్ర మాస్తే ఏమిటో తెలుస్తుంది ఎక్కడో హైదరాబాదులోనో, మరెక్కడో కూర్చుని మా పార్టీకి అన్యాయం జరిగింది, అధికార పార్టీ వారు దౌర్జన్యం చేశారు, దీనికి మీరే కారకులు అంటూ నిందలు వెయ్యడం సబబు కాదు గౌరవసభలో గౌరవ సభ్యుల మీద, గౌరవ మంత్రివర్యుల మీద లేని పోని నిందలు వేయడం సభా సాంప్రదాయాలకు విరుద్ధం ఇటువంటివి ప్రోత్సహించరాదని విన్నవించుకుంటున్నాను ఈ సంఘటన గురించి చెప్పాలంటే నారపరెడ్డి, వారి కుమారుల నేర చరిత్ర గురించి చెప్పాలంటే – నారపరెడ్డి, 30 మంది కలిసి మెట్టూరు గ్రామంలో సుబ్బమ్మ అనే స్త్రీ ఇంటి మీదకు దాడిచేసి, ఆమెను వివస్త్రను చేసి, అమానుషంగా చంపారు పోలీసు కేసు నెం 8686, క్రింద యాదికిలో రిజిస్టర్ అయింది తాడిపత్రి తింభంపల్లిలో ఎస్ వెంకట కృష్ణా రెడ్డిని చంపారు ఈ విషయమ్మై ఈ రోజు వారు కోర్టుకు హాజరు కావడానికి వెడుతుండగా ఈ హత్యా ప్రయత్నం జరిగిందని తెలియజేస్తున్నాను ఈ విషయంలో పీపుల్స్ వార్ గ్రూప్ వారినీ, ఇతరులను చేర్చడం జరుగుతోంది దీనికీ పీపుల్స్ వార్ గ్రూప్ వారికి కానీ తెలుగుదేశం పార్టీ సభ్యులకు కానీ ఎటువంటి సంబంధం లేదని తెలియచేస్తున్నాను 10 మంది శాసనసభ్యులకూ ఈ గతాన్ని తెలియచేయాలని అనుకుంటున్నాను గతంలో పోలీసు రికార్డులో నమోదయిన నేరం నెం 24/93 జోగిరెడ్డి పెద్దనారాయణరెడ్డిగారి ·

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు (సిరిసిల్ల) – అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్

శ్రీ వి కేశవ్ – నాకు అవకాశం ఇచ్చారు పూర్తయిన తరువాత మాట్లాడ మనండి

శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు – అధ్యక్షా గౌరవ సభ్యునికి విలువైన సమయాన్ని హరించాలనో, సమయం తగ్గించాలనో నా అభిప్రాయం ఏ మాత్రం కాదు ఒక సంఘటన జరిగినప్పుడు ఆ సంఘటన గురించి అక్కడకు వెళ్లి ఎంక్వయిరీ చెయ్యమని చెప్పడమే కాకుండా, ఈ యొక్క మురా తగాదాలు ఎంక్వయిరీ చెయ్యమని చెప్పడమే కాకుండా,

ఈ రాజకీయాల వెనుక మంత్రుల పేర్లు చెప్పి, ఆ తరువాత చనిపోయిన వారి నేర చరిత్ర గురించి ఈ శాసనసభలో చర్చించడం మహాపరాధము దయచేసి, మీరు కంట్రోల్ చెయ్యండి ఆ ఘటన పూర్వాపరాలను చెప్పమనండి సంఘటనను ఖండించమనండి ఆ తరువాత గవర్నమెంట్‌కు అప్పచెప్పమనండి పోలీస్ ఎంక్వయిరీ సరిగ్గా కాకపోతే న్యాయ విచారణ చెయ్యమనవమ్మ దయచేసి మీరు కంట్రోల్ చెయ్యండి ఈ శాసనసభకు ఇంత దుర్గతి పట్టరాదని మనవిచేస్తున్నాను

శ్రీ పి కేశవ్ – గౌరవసభ్యులు ఇంతవరకూ అన్ని విషయాలను ప్రస్తావించడం వల్ల ఈ నేర చరిత్రను సభలో ప్రస్తావించడం జరుగుతోంది ఈ కేసులో ఆ మరణించిన వ్యక్తి భార్య పోలీసుకు ఎఫ్ ఐ·ఆర్ ఇచ్చారు అందులో తెలుగుదేశం సభ్యులు పేర్లు మ కానీ మంత్రివర్యుల పేరు కానీ ప్రస్తావించడం జరగలేదు గతములో వీరిచే హత్య కావించ 1 20 బడిన వారు నారపరెడ్డి మరియు వారి కుమారులతో హత్య కావించబడిన జోగిరెడ్డి పెద్ద నారాయణరెడ్డి తమ్ముడుగార్నెన పేరిం లక్ష్మి నారాయణరెడ్డిగారు ఈ చర్యలలో పాల్గొని ఉండవమ్మ అని ఎఫ్ ఐ ఆర్ లో నమోదు చేయడం జరిగింది వీరికి ఇంత శక్తి, నాలెడ్జ్ ఎక్కడి నుంచి వచ్చింది అన్ని కూడా ప్రశ్నించారు శాసనసభ్యులు గతంలో లక్ష్మినారాయణ రెడ్డికి తాడిపత్రి మున్సిపాల్టీ నాపరాళ్ల పరిశ్రమలు చాలా ఎక్కువగా ఉన్నాయని శాసన సభ్యులందరికీ తెలుసు నాపరాళ్ల పరిశ్రమలో మొట్టమొదట రాళ్లను పేల్చివేసే విషయమే వస్తుంది అది తరతరాలుగా దాదాపు 200 సంవత్సరాల నుంచే పేల్చడం జరుగుతోంది· అవన్నీ వాళ్లు అక్కడే నేర్చుకుని ఇక్కడ ఉపయోగించి ఉండవమ్మ అని సభాముఖంగా తెలియజేస్తున్నాను· అందుకని గౌరవ శాసనసభ్యులు ·

శ్రీ సిహెచ్ ఫిరంగిరెడ్డి (నర్సాపూర్) – అధ్యక్షా, ఇదేమిటి అండీ

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – పాయింటాఫ్ ఆర్డర్ సర్

(అంతరాయం)

శ్రీ పి కేశవ్.– గౌరవ శాసనసభ్యులు ఇళ్లు కూల్చడం జరిగింది అన్నారు ఇళ్లు కూల్చడంలో ఎవరికి ఎంత ఘనత ఉన్నదో కూడా సభా ముఖంగా ప్రస్తావించవలసిన అవసరం ఉంది కుంటిమళ్ళి గ్రామంలో దాదాపు 87 ఇళ్లను సమూలంగా నాశనం చేసి గ్రామంలో నివసించే వారిని తరిమి కొట్టిన ఘనత జరిగింది కొత్త గాదికుంటలో 110 ఇళ్లు, పిడుగురాళ్లపల్లిలో 34, వింతలూరులో 24 ఇళ్లు, ఎల్లకుంటలో 30 ఇళ్లు ఈ విధంగా గ్రామం గ్రామాలనే సమూలనంగా నాశనం చేసిన చరిత్ర కలిగిన నాయకులకు

శ్రీ సివెచ్ విద్యాసాగరరావు.– అధ్యక్షా, నాకు ఒక్కటి చెప్పండి 8 మంది కాంగ్రెసు కార్యకర్తలు దారుణంగా చంపబడ్డారన్న విషయాన్ని అందరూ సభలో ఖండిస్తున్నారు మాట్లాడుతున్నారు కాని ఇక్కడ మీరు పర్మిషన్ ఇచ్చిన తరువాత మాట్లాడుతున్న సభ్యులు ఏ విధంగా ధ్వనిస్తున్నారంటే ఆ 8 మంది కాంగ్రెసు కార్యకర్తలు నేరం చేశారు, ప్రభుత్వం ఏమీ చేయలేదు కాబట్టి ఈ విధంగా చంపబడ్డారు, చాలా శుభం జరిగింది అన్న విధంగా శాసనసభలో చర్చ ఎలా చేయడం చాలా హీరపాటు. జరగవలసిన కార్యక్రమం జరిగింది అన్న పద్ధతిలో ఆ కార్యక్రమాన్ని సమర్థిస్తూ పరోక్షంగా చర్చ అవుతోంది చాలా దారుణంగా ఉంది సమంజసంగా లేదని మా పార్టీ తరఫున నిరసన తెలియజేస్తూ కూర్చుంటున్నాను

శ్రీ పి కేశవ్ – మా ఉద్దేశ్యం అది కాదు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు సక్రమమైన మార్గంలో నిజనిజాలు తెలుసుకోవలసిందిగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి.– పాయింటాఫ్ ఆర్డర్.

ఛెయిర్ పర్సన్ – నో పాయింటాఫ్ ఆర్డర్ అయిపోయింది కూర్చోండి మినిస్టరుగారు స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు

శ్రీ పి కేశవ్ – గతంలో నేరాలు సాగిస్తూ

శ్రీ. పి జనార్ధన్‌రెడ్డి – 304 క్రింద నోటీసు ఇచ్చాము అది దేని గురించి ఇచ్చామో వానిని గురించి చర్చలు జరుగుతున్నాయా అనేది నాకు అర్థం కాలేదు దానికి సంబంధం ఉన్న దానికి చర్చలు జరిపించండి. 8 మంది కాంగ్రెసు కార్యకర్తలు చనిపోయారు తెలుగుదేశం పార్టీ కార్యకర్త రిమోట్ కంట్రోలు ద్వారా చేసినందువల్ల, మందుపాతర పేల్చినందువల్ల చనిపోయారని క్వశ్చన్ ఇవ్వడం జరిగితే మరి వాళ్ళు కేసులలో ఉన్నారు, కోర్టుకి పోయారు అంటే వాళ్ళను చంపింది కరక్టని చెప్పడమా? మీరు కూడా చెప్పడమా? చంపింది కరెక్టనా మీరు చెప్పండి

శ్రీ పి కేశవ్ – సంఘటన మీద మేము కూడా విచారం వ్యక్తం చేస్తున్నాము

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – చంపింది కరక్టని వాళ్ళతో చెప్పిస్తున్నారు

ఛెయిర్ పర్సన్ – సంప్రదాయం అన్నది అందరూ పాటించాలి

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – వారిస్తి వేరే క్వశ్చన్ వేయమనండి చెప్పమనండి

రూలు - 304 క్రింద ప్రాధాన్యత ఇవ్వడానికి తీసుకొని రాబడిన విషయములు. (2) అనంతపురం జిల్లా యాడికి మండలం చిక్కేపల్లి గ్రామము దగ్గర జరిగిన పోలీసు సంఘటన గురించి

ఛైయిర్ పర్సన్ - నేను చెప్పేది వినండి

Sri P Ashok Gajapathi Raju - Madam Chairman, the point of order should relate to the business and the house right or wrong Nobody can justify a murder. Even murder itself is a wrong. We believe in the rule of law. As far as the Government is concerned, no murder can be protected anywhere, that is the precise point. Now some members are saying that this is a counter-argument. The Hon'ble Member is saying that he is trying to put the thins in the right prespective. Let us hear him whether we agree with him or dis-agree with him. We have not gone against the rules, that is definite, because there is no point of order in whatever he said. You can kindly look at rule 302 which governs the whole ambit of point of order and you will find that there is no point of order. So, let us not mis-use the point of order.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - అది కాదు

ఛైయిర్‌పర్సన్ - జనార్ధన్‌రెడ్డిగారు నేను ఒక్కటి చెబుతున్నాను సభా సంప్రదాయాలను గురించి లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టరుగారు మాట్లాడిన దానికి నేను చెబుతున్నాను

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - వాయింటాఫ్ ఆర్డర్ గురించి

ఛైయిర్ పర్సన్ - పాయింటాఫ్ ఆర్డర్ ఇందులో ఎర్నెట్ కాదు ఒకటి ఆయన క్లియర్‌గా చెప్పారు రెండవది నేను చెబుతున్నాను

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - క్వశ్చన్‌కి సంబంధం లేకుండా చెబుతుంటే మీరు

ఛైయిర్ పర్సన్ - నన్ను దయచేసి చెప్పనివ్వండి ఎస్ I am giving ruling. You can take your seat. సంప్రదాయాన్ని పాటించేటప్పుడు అందరూ పాటించాలి ఖచ్చితంగా సబ్జెక్టు అందరూ మాట్లాడాలి ఇందులో ఈ సబ్జెక్టు మీద ఖచ్చితంగా వారు మాట్లాడాలి వారు మాట్లాడేది కరక్టు మాట్లాడనివ్వండి లేకపోతే వేస్ట్‌వోన్ చేద్దాము మినిస్టరుగారు స్టేట్‌మెంట్ ఇస్తాము అన్నప్పుడు కూడా మీరు అవరోధం కల్పించారు దటీజ్ నాట్ కరక్టు మీరు సంప్రదాయం పాటించండి Let the member explain. I have given him a chance. మీకు, కోదండరెడ్డిగారికి ఎట్లా ఛాన్స్ ఇచ్చామో అట్లాగే ఆయనకూ ఛాన్స్ ఇచ్చాము ఛాన్స్ ఇచ్చాక ఆయన ఎక్స్‌ప్లెయిన్ చేయడానికి అవకాశం ఉంటుంది Minister for Labour will give a statement. There will be no clarification after the Minister's statement

The Minister for Labour will give an answer to all your questions.

శ్రీ పి కేశవ్ – నా ఉద్దేశ్యం ఏమంటే ఈ నేరాలను చెబుతూ ఆ నేరాల్ని సమర్థించడం లేదు ఈ నేర చరిత్ర కలిగిన వారు కాంగ్రెసులో ఉన్నారు అన్ని వర్గాలలో ఉన్నారు

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – వారు సబ్జెక్టును డైవర్ట్ చేస్తున్నారు

(అంతరాయం)

శ్రీ పి కేశవ్ – అన్ని పార్టీలలో ఉన్నారు నా ఉద్దేశ్యం ఏమంటే న్యాయం అన్నది అందరికీ ఒక్కటే ఉండాలి న్యాయం జరగాలన్న ఉద్దేశ్యంతో ప్రతి వారి చరిత్రను ఈ రోజు సభా దృష్టికి తీసుకువస్తున్నాను తప్ప నేరాన్ని సమర్థించడం మా ఉద్దేశ్యం కాదు దానిని మేము కూడా ఖండిస్తున్నాము కాకపోతే నేరం ఎవరు చేసినా తప్పు తప్పే తప్పుకు శిక్ష పడవలసిందే కాని గతంలో జరిగిన తప్పులు ఇన్ని ఉన్నాయి ఇందులో ఎవరు కారకులై ఉండవచ్చు అన్ని విషయాన్ని సభకు ప్రతీబింబింప చేయడం కోసం ఈ చరిత్రను చెబుతున్నాను పార్టీకి చెందిన శాసనసభ్యులపైన, మంత్రిగారి పైన లేనిపోని అభాండాలు వేయడం కూడా మంచి పద్ధతి కాదు వీళ్ళు చేసిన ఖూనీల లిస్టు, ఆస్తులు ధ్వంసం చేసిన లిస్టు, ఇళ్ళు కాల్చివేసిన లిస్టు, చేసిన దురాక్రమణల లిస్టు, గ్రామం నుంచి బహిష్కరణ చేసిన లిస్టు, కిడ్నాపుల అత్యాచారాల లిస్టు, గ్రామస్తులపైన చేసిన దాడుల లిస్టు, బల వంతపు వసూళ్ల లిస్టు, పంట నష్టం, ప్రభుత్వ ఆస్తుల దుర్వినియోగం, ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టిన లిస్టు, అనేక సంఘటనలు మేము ముఖ్యమంత్రిగారికి పంపించడం జరిగింది అవన్ని సభా దృష్టికి తీసుకురావలసి ఉంది కాబట్టి దానిని మీకు అందజేస్తున్నాను. ఇటువంటి సంఘటనా కార్యకలాపాలను గత ప్రభుత్వం వారు నేర్పిన విద్యే ఈ రోజు వారికి అరాచకాలు, అన్యాయం అంటూ అరుస్తుంటే తమరు ఒక్కసారి ఆలోచించండి మా ఉద్దేశ్యం ఏదయినా ఇది మా పార్టీకి మా పార్టీలోని వారికి సంబంధం లేని సంఘటన వ్యక్తులకు సంబంధించినది మాత్రమేనని ఈ సభా ముఖంగా తెలియజేస్తున్నాను ఈ అవకాశం నాకు ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను

Chair Person:- The Minister for Labour will make a statement first. After that, the Minister for Home will reply.

శ్రీ జి వెంకటరెడ్డి (దుగ్గిరాల) – మాకు అవకాశం ఇవ్వరా?

శ్రీ పరిటాల రవీంద్ర.– అధ్యక్షా,

ఛెయిర్ పర్సన్ - ఇందాక మొదటిసారి మంత్రిగారు అడగడం జరిగింది అయన స్టేట్‌మెంట్ అంతా అయ్యాక చెప్పవచ్చని చెప్పడం జరిగింది కాబట్టి మంత్రిగారు will make a statement. After that the Home Minister will reply. You can seek clarification on that.

(అంతరాయం)

మ | 1 30 శ్రీ పరిటాల రవీంద్ర - గౌరవ సభ్యులు జనార్ధన్‌రెడ్డిగారు ఎప్పుడు అవకాశం దొరుకుతుందా అని కాచుకొని సభా ముఖంగా సత్యదూరమైన ఆరోపణలు చేశారు ఎందుకంటే పెరం లక్ష్మినారాయణరెడ్డి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి వుండవచ్చు కానీ తెలుగుదేశం పార్టీ సభ్యుడు కాదని నేను సభా ముఖంగా మనవిచేస్తున్నాను అది చాలా దుర్మార్గమైన సంఘటన ఆ సంఘటన మా మనసులను కూడా సంతోషింప చేయడం లేదు వాస్తవంగా మానవతా దృష్టితో ఆలోచిస్తే అది ఒక బాధాకరమైన సంఘటన అయితే ఎప్పుడు అవకాశం దొరుకుతుందా అని కాచుకుని గౌరవప్రదమైన శాసనసభ్యులు కోదండరెడ్డిగారు, జనార్ధన్‌రెడ్డిగారు ఇక్కడ మాట్లాడడం భావ్యం కాదని నేను మనవిచేస్తున్నాను ఆ సంఘటనలో చనిపోయిన వారిలో నారపురెడ్డి అతనే కుమారుడు, మిగతా కొంతమంది వ్యక్తులు బంధువులు వున్నారు నిన్న పోలీసు స్టేషన్‌లో ఎఫ్ ఐ ఆర్ లో కంప్లయింట్ ఇచ్చిన నారపురెడ్డి భార్య ఇంకో పేరు ప్రస్తావించలేదన్న సంగతి గౌరవ శాసనసభ్యులకు తెలియకపోయి వుండవచ్చు ఆ విషయాన్ని తెలుసుకోవాలని మనవిచేస్తున్నాను అదే గాకుండా తాడిపత్రి ప్రాంతంలో ఈ మురా కక్షలు ఈ రోజు వచ్చినవి కాదు ఇవి ఎంతో కాలంగా కొనసాగుతున్నాయి ఇలాంటి మురా కక్షలను నిర్మూలించడానికి తెలుగుదేశం పార్టీ తరపున ఏర్పడిన ఈ ప్రభుత్వం ఎంతో కఠినమైన చర్యలు తేసుకోవడం జరుగుతుందని నేను సభా ముఖంగా తెలియజేస్తున్నాను ఇదే గాకుండా పీపుల్స్ వార్ వార్పి ఎని, కొండపల్లి సీతారామయ్య స్టేట్‌మెంట్ అని ఇలాంటి చాలా అవాస్తవకరమైన విషయాలు ప్రస్తావించడం జరిగింది నేను పీపుల్స్ వార్ వార్పిలో ఏ కమిటీలో సభ్యుడినో గౌరవ కాసన సభ్యులు తెలియజేస్తే మంచిదని నేను భావిస్తున్నాను ఆ ప్రాంతంలో పీపుల్స్ వార్ పార్టీ ప్రభావం వున్న మాట వాస్తవమే కానీ ఆ ప్రాంతంలో బ్రతకడమే నా నేరం అయితే నేను తప్పకుండా పీపుల్స్ వార్ పార్టీ సభ్యుడినే అవుతాను అంతే తప్ప నేను ఏ కమిటీలో కాని, ఏ రైతు కూలీ సంఘంలో కానీ, ఏ రాడికల్స్ యువజన సంఘంలో కానీ సభ్యుడిని కాదన్న సంగతి గౌరవ శాసనసభ్యులు గుర్తిస్తారని మనవిచేస్తున్నాను. కొండపల్లి సీతారామయ్యగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ అని ఒకటి మాట్లాడారు ప్రతి మనిషికి పరిచయాలు వుండడం వేరు వారి పాలసీని సమర్థించడం వేరు ఈ రోజు ఇక్కడ మేము తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వాళ్ళం మరి జనార్ధన్‌రెడ్డిగారు కానీ, ప్రతిపక్షంలో కూర్చున్న సభ్యులు కానీ మాకు ప్రతిపక్ష పార్టీ సభ్యులుగా వుంటారు కానీ బయటకు వెడితే అందరం ఒకే మోట

కాఫీలు త్రాగుతాము ఒకరినొకరం పలకరించుకుంటాము అంత మాత్రము చేత మా పార్టీ పాలసీని వాళ్లు సమర్థించాలని లేదు వాళ్లు (కాంగ్రెసు) పార్టీ పాలసీని మేము సమర్థించాలని లేదు నాకు కొండపల్లి సీతారామయ్యకు మధ్య వున్న సంబంధం ఇది ఎంత వాస్తవమో, అది అంతే వాస్తవం అనేది గౌరవ శాసనసభ్యులు గుర్తిస్తే మంచిదని మనవిచేస్తున్నాను ఇక నేరారోపణలు అనే విషయానికి వస్తే గతంలో జరిగిన నేర సంఘటనల సమస్య వచ్చినప్పుడు 1989వ సంవత్సరానికి ముందు ఆ ప్రాంతం ఎలా వుండేది, 1989వ సంవత్సరం తరువాత ఈ అయిదు సంవత్సరాలలో ఆ ప్రాంతం ఎలా తయారు అయిందనే దానిని ప్రతిపక్ష సభ్యులు కానీ, కాంగ్రెస్ పార్టీ సభ్యులు కానీ ప్రముఖంగా గుర్తిస్తే మంచిదని నేను అంటున్నాను ఎందుకంటే ఈ సంఘటన చాలా దుర దృష్టకరమైన సంఘటన అయితే ఇన్ని దురాక్రమణలు, హత్యలు, మానభంగాలు, దోపిడీలు చేసిన వ్యక్తులు, చేయించిన వ్యక్తులకు ప్రశాంతంగా, శాంతంగా బ్రతకమని మేము ప్రభోదించినప్పుడు ఆ కష్టనష్టాలకు గురి అయ్యే ప్రజలు కొన్ని సమయాలలో ఆవేశానికి గురి అయి ఇలాంటి సంఘటనకు పాల్పడి వుండవచ్చు అలా పాల్పడడం మంచిదని కానీ, న్యాయమని కానీ మేము సమర్థించడం లేదని ఈ సభకు నేను తెలియజేస్తున్నాను అయితే 1994వ సంవత్సరం డిసెంబర్ వరకు అనంతపురం జిల్లాలో జరిగిన అరాచకాలు, మానభంగాలు, లూటీలు, అక్రమ వసూళ్లు ఎన్ని జరిగాయో మా పైన ఆరోపణలు చేసిన శాసనసభ్యులు ఒకసారి ప్రకటిస్తే వారి నిజాయితీని మెచ్చుకుంటామని మనవిచేస్తున్నాను తరువాత 1995వ సంవత్సరం జనవరి నెల నుంచీ ఇప్పటి వరకు ఎన్ని సంఘటనలు జరిగాయనే వాస్తవాన్ని కూడా వారు గమనిస్తారని నేను మనవిచేస్తున్నాను ప్రజల మధ్య అవినాభావ సంబంధాలు పెంపొందించుకోవాలని మనవిచేస్తున్నామే తప్ప ఇలాంటి పరిస్థితులలో కూడా ఈ హత్యలను, ఈ కుట్రలను, ఈ దొమ్మీలను మేము ప్రోత్సహించడం లేదని మనవిచేస్తున్నాను ఇక నాపై బనాయించిన కేసుల విషయం గౌరవ శాసనసభ్యులు ప్రస్తావించారు వాటిలో ఎన్ని వాస్తవం, ఎన్ని అవాస్తవం అన్న విషయం సంబంధిత పోలీసు సేషనులో అధికారులు విచారించడం జరుగుతోంది తరువాత ఛార్జిషీట్ వేయడం జరుగుతుంది వాటి తీర్పు న్యాయస్థానాలకు వదలివేస్తాము నేను తప్పనిసరిగా నేరస్థుడిని అయితే న్యాయస్థానం విధించే శిక్షకు బద్ధుడిని అయి వుంటాను అని ఈ సభకు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ పి ఇంద్రారెడ్డి – అధ్యక్షా, ఈ రోజు అనంతపురం జిల్లాలో జరిగిన సంఘటనపై అనేక మంది గౌరవసభ్యులు తమ, తమ అభిప్రాయాలను తెలియజేయడం జరిగింది 26వ తారీఖున 11 గంటలకు అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం చిక్కేపల్లి గ్రామ సమీపంలో సిద్ధవరం నారపురెడ్డిగారు జీపుతో ప్రయాణిస్తూ వుండగా, గతంలో అతనిపై వున్న కొన్ని కేసులకు సంబంధించి న్యాయస్థానానికి వెడుతూ వుండగా, నారపురెడ్డిగారితో బాటు అతని కుమారులు రామ్మోహన్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, వెంకట నారాయణరెడ్డి, అతని అనుచరులు పురుషోత్తమరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, శ్రీలక్ష్మిరెడ్డి,

తీసుకొని రాబడిన విషయము (2) అనంతపురం జిల్లా యిడికి మండలం పిక్కిపల్లి గ్రామము దగ్గర జరిగిన హేళలుడు సంఘటన గురించి

మాదిగ పుల్లన్న ఈ ఎనిమిది మంది మందుపాతర పేలడం వలన దారుణంగా మరణించడం జరిగింది అదే గాకుండా ఈ మందుపాతరలకు కారకులైన లక్ష్మీనారాయణరెడ్డి కూడా వంద గజాల దూరంలో మరణించడం జరిగింది మరి వారు గతంలో ఎ నేరాలు చేశారని కాదు, గతంలో ఎలాంటి ఘోర అకృత్యాలకు వాల్పడ్డారని కాదు, ముందు పాతరలను ఏర్పాటు చేసి పాతమార్చిన దాని మీద పూర్తిగా ప్రభుత్వం ఖండిస్తూ ఆ కుటుంబాల పట్ల సానుభూతి ప్రకటిస్తున్నదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను ఈ సంఘటన జరిగిన తరువాత నీద్ధవరం నారపురెడ్డిగారి రెండవ కుమారుడు రామసుబ్బారెడ్డి సతీమణి లక్ష్మమ్మగారు పోలీసు స్టేషన్‌లో ధరఖాస్తు ఇవ్వడం జరిగింది అందులో 14 మందిని పేర్కొనడం జరిగింది అందులో ప్రధాన నిందితుడు జోగిరెడ్డిగారు అండ్ ఆదర్స్ అని శ్రీమతి లక్ష్మమ్మగారు ఫిర్యాదు చేయడం జరిగింది ఈ ఫిర్యాదు అందిన వెంటనే డి ఐ జి గారు, ఎస్ పి గారు ఆ ప్రాంతంలో వున్న అనేక మంది అనుమానితులను పోలీసు కస్టడీలోకి తీసుకుని విచారణ ప్రారంభించడం జరిగింది ఈ సంబంధిత విచారణలో ఏ మాత్రం జాప్యం జరగకుండా గౌరవనీయ ముఖ్యమంత్రిగారు కూడా సి బి సి ఐ డి లో దర్యాప్తు జరిపించాలని అన్నారు ఇలాంటి దారుణ సంఘటనలను నివారించడం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను ఈ సందర్భంగా ఒక మాట చెప్పాలి అనేక మంది గౌరవ సభ్యులు ముఖ్యంగా జనార్ధన్‌రెడ్డిగారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అనంతపురం జిల్లాలో 106 హత్యలు జరిగాయని చెప్పడం జరిగింది అది ఏ మాత్రం వాస్తవం కాదు దానిని నేను పూర్తిగా ఖండిస్తున్నాను రాయలసీమ ప్రాంత విషయం అందరికి తెలిసినదే రాయలసీమ ప్రాంతంలో ఈ మురా కక్షలు, బాంబుల సంస్కృతి, అక్రమ ఆయుధాల స్వైరవిహారం అనేక సంవత్సరాలుగా వస్తున్న సాంప్రదాయం మూడు మాసాల క్రితం జరిగిన శాసన సభ ఎన్నికలలో రాయలసీమ ప్రాంతంలో 53 శాసనసభ నియోజక వర్గాలలో రమారమి 42 శాసనసభ నియోజకవర్గాలలో తెలుగుదేశం పార్టీ పట్ల, ఎన్ టి రామారావుగారి నాయకత్వం పట్ల ప్రజలు ప్రగాఢమైన విశ్వాసం ప్రకటించినట్లు ఈ సందర్భంగా తెలియ జేస్తున్నాను ఎందుకంటే రామారావుగారే, తెలుగుదేశం పార్టీ ఒక్కటే శాంతిని, పౌర హక్కులను, ప్రజాస్వామ్యాన్ని తద్వారా సంక్షేమ కార్యక్రమాలను అందించగలుగుతారనే విశ్వాసంతో రాయలసీమ ప్రజలు ఎన్ టి రామారావుగారి నాయకత్వాన్ని బలపరచారనే సంగతి నేను మనవిచేస్తున్నాను అందులో ప్రధానంగా శాంతిభద్రతలను రామారావుగారి ప్రభుత్వమే, తెలుగుదేశం పార్టీయే సక్రమంగా కాపాడగలదని భావించారు గత ఏడు సంవత్సరాల పాలనను చూసి మరల తరువాత గత అయిదు సంవత్సరాల కాంగ్రెస్ పాలనను మాని అధ్యయనం చేసుకుని ప్రజలు ఒక తీర్పుకు రావడం జరిగింది తెలుగుదేశం పార్టీ శాంతిని ప్రసాదించగలుగుతుంది, తెలుగుదేశం పార్టీ పౌర హక్కులను సంరక్షించగలుగుతుంది, తెలుగుదేశం పార్టీ ఆ ప్రాంతంలో శాంతి, సంక్షేమాలను ఏర్పాటు చేయగలుగుము తుందనే విశ్వాసంతో రామారావుగారి న్యాయకత్వానికే ఈ రోజు రాయలసీమ ప్రాంత 140 ప్రజలు తీర్పు ఇచ్చారు ఆ తీర్పు ప్రకారంగా పెద్దలందరూ శ్రీ నాగేశ్వరరావు, శ్రీ బోడెపూడి వెంకటేశ్వరరావు, శ్రీ రామకృష్ణ, విద్యాసాగరరావుగారలు అదేవిధంగా కేశవ యిక్కడ వున్న

గాదె లింగప్పగారు, మిగిలిన గౌరవసభ్యులు కూడా ఒక మాట మీద స్పందించడం జరిగింది రాష్ట్రంలో ప్రధానంగా శాంతిభద్రతల పరిరక్షణ గురించీ దీని విషయంలో ప్రభుత్వం ఎటు వైపు ఆలోచిస్తుందని ఒక మాట చెప్పాలంటే గత ప్రభుత్వ కాలంలో ఏమి జరిగింది ఏ స్థాయిలో క్రిమినల్స్ వున్నారనే దాని మీద పత్రికలున్నాయి, సమాచారము వున్నది దాని వివరాలలోకి వెళ్లదలచుకోలేదు అనేక సంవత్సరాలుగా రాయలసీమ ప్రాంతంలో అక్రమ ఆయుధాలతో అక్రమ సంపాదనలతో మురానాయకుల స్వైర విహారం చేయడం జరుగుతున్నది దానిని అరికట్టడానికి ఒక ప్రత్యేక ఐ జి గారిని ముఖ్యమంత్రిగారు ప్రమాణ స్వీకారం చేసిన వారం రోజులలోనే రాయలసీమ ప్రాంతంలో నియమించడం జరిగిందీ అక్రమ ఆయుధాలు, బాంబులు, అటవీశాఖను, గనుల శాఖను, ఆబ్కారీశాఖను తమ యొక్క గుప్పిట్లో పెట్టుకుని కోట్లాది రూపాయలు ఆర్జించడం జరుగుతున్నది రాజకీయాలకు అతీతంగా చట్టపరిధిలోకి తీసుకురావడానికి మారణహోమాన్ని అరికట్టడానికి రాయలసీమలో శాంతిని ప్రసాదించడానికి చర్యలు తీసుకుంటున్నది ఇందులో అందరూ ముందుకు రావాలి కాంగ్రెసు పార్టీకి నూరు సంవత్సరాల చరిత్ర ఉన్నది, స్వాతంత్ర్య పోరాటము చేసినారనే చెప్పుకునేవారు శాంతిభద్రతల పరిరక్షణలో ఏమి చేసారు? వారు అనేక సంవత్సరాలు దేశాన్ని పరిపాలించారు ఎవరి హయాంలో ఏమి జరిగింది? రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడడంలో ప్రజాస్వామ్యయుతమైన విధానం రూపొందించడం, సామ్యవాద లక్ష్యంగా ముందుకు వెళ్లడం – ఈ సందర్భంగా రాష్ట్రాధినేతను అభినందించాలి పోలీసు విషయంలో ఉదయం జరిగిన సంఘటనలో – ముస్తఫా అలీఖాన్ చనిపోయిన సంఘటనలో ముఖ్యమంత్రిగారు స్పష్టమైన జవాబు చెప్పారు మైనారిటీస్ సంక్షేమం కోసం తీసుకున్న చర్యలు యీనాడు భారతదేశంలో గర్వించదగ్గ విషయం యివి శ్రీ ఎన్ టి రామారావు అధికారంలోకి రావడంతోనే జరిగింది మైనారిటీల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వున్నదని తెలియజేస్తున్నాను కాకపోతే, పోలీసులు ఏదైనా ఎక్సెస్ చేస్తే, ముస్తఫా అలీఖాన్ విషయంలో ముఖ్యమంత్రిగారు వారిని సస్పెండు చేయడం జరిగింది అన్నింటినీ కూడా చిలువలు పలువలు చేసి పోలీసు వ్యవస్థ మీద డిమోరల్‌గా చేస్తూ నిందలు వేయడం మంచిది కాదని మనవిచేస్తున్నాను ఒక వైపు తీవ్రవాదం, మతోన్మాదం, ప్యాక్సనలిజం, మందుపాతరలు పేల్చే విధానం గౌరవసభ్యులందరికీ కూడా తెలుసు గౌరవసభ్యులందరూ కూడా రక్షణ కావాలని విజ్ఞప్తి చేస్తున్నారు పోలీసు వ్యవస్థ మీద ఆధారపడిన రాష్ట్రంలో దేశంలో ఉన్న పరిస్థితిని గౌరవసభ్యులు ఆలోచించవలసిన అవసరం ఉందని తెలియ చేసుకుంటున్నాను అనంతపూర్‌లో జరిగిన ఘోరసంఘటనను నేను పూర్తిగా ఖండిస్తున్నాను. ఆ సంఘటన పూర్తిగా న్యాయవిచారణ చెయవలసిన అవసరం వున్నది ఎంత గొప్పవారు అయినా దోషులను నిలదీసి శిక్షించడం జరుగుతుంది మా పార్టీ శాసనసభ్యుడు తప్పు చేసినా అధికారులు యిచ్చిన విచారణ నివేదిక మీద తెలుగుదేశం అధికార పక్షం అయినా చర్య తీసుకోవడం జరుగుతుంది శ్రీ జనార్దన్‌రెడ్డిగారు గతంలో మంత్రిగా యిక్కడ వున్నారు శివారెడ్డిగారిపైన హత్య జరుగుతుందని మరణఘోష చేసిన రక్షించలేని

సంప్రదాయం వారిదని తెలియచేస్తున్నాను ఆనాడు రక్షణ యిచ్చి వుంటే వారు బ్రతికి వుండేవారు జనార్ధన్‌రెడ్డిగారు యీ రోజు యీ వ్యవహారాన్ని వ్యతిరేకిస్తూ మాట్లాడితే హర్షిస్తాను శ్రీ కోదండరెడ్డిగారు మాట్లాడుతూ తప్పులు చెశాము అందుకే ఇక్కడ కూర్చున్నాము అని ఒప్పుకున్నారు సంతోషం - అలాంటి అప్రజాస్వామిక సంఘటనకు - పౌరహక్కులను కాలరాచే విధానానికి తెలుగుదేశం అధికారంలో ఉన్నంతకాలం తలపడదని మనవిచేస్తున్నాను అనంతపూర్‌కు సంబంధించినంతవరకు న్యాయం చేస్తామని మనవి చేస్తున్నాను

(ఇంటరప్షన్)

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - హోం మినిస్టరుగారు, కార్మిక శాఖ మంత్రిగారు స్టేట్‌మెంటు యివ్వడం జరిగింది 5 సంవత్సరాలలో మేము చేసిన తప్పులకు మమ్మల్ని యిక్కడ కూర్చుండపెట్టడం జరిగిందని శ్రీ కోదండరెడ్డిగారు చెప్పడం జరిగింది వారు ఒప్పుకున్నారు అని మంత్రిగారు అన్నారు అధ్యక్షా, తెలుగుదేశం వచ్చి మూడు మాసాలు అయింది మండల ఎలక్షన్స్, మునిసిపల్ ఎలక్షన్స్‌లో ప్రజలు యిచ్చిన తీర్పును బట్టి చూస్తే మళ్లీ ఎలక్షన్స్ పెడితే మేము అక్కడికి వెళ్లిపోతామని మనవిచేస్తున్నాను తాడిపత్రిలో జరిగిన సంఘటన విషయంలో, చిక్కేపల్లి గ్రామంలో ముఖ్యంగా కార్మికశాఖ మంత్రి చేసిన ఆరోపణలపై మేము, అన్ని పార్టీలవారు కూర్చుండి టీ తాగుతామని చెప్పడం జరిగింది అదేవిధంగా కొండపల్లి సీతారామయ్యగారితోనూ జరిగిన దానికి క్లారిఫికేషన్ యివ్వడం జరిగింది

(ఇంటరప్షన్)

ఛెయిర్‌పర్సన్.- క్లారిఫికేషన్ మాత్రమే అడగండి

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - నేను చెప్పింది కరెక్టు అని, దానికి లేబరు మినిస్టరుగారు బాధ్యులని చెప్పాను అధే చెపుతున్నాను ఒక నిమిషము వినండి దయచేసి - ఎవరు అయితే లక్ష్మినారాయణరెడ్డిగారు వున్నదో అయన తెలుగుదేశం కార్యకర్త అయన అక్కడ ఓటు వేశామని చెప్పుకున్నారు ఎస్ పి గారు కూడా చెప్పారు, పేపర్‌లో వచ్చింది తెలుగుదేశం కార్యకర్త అని ఏది అయితే మందుపాతరలు వాడారో అవి మహబూబ్‌నగర్‌ఎస్ పి కివాడిన వాటికంటే కూడా బలమైన మందు పాతరలని చెప్పడం జరిగింది ఈ మందుపాతరలు వారికి ఏ విధంగా వచ్చాయి? పి డబ్లు జి వారికన్నా కూడా ఎక్కువ పవర్‌ఫుల్‌గా వున్నాయి అవి ఎలా వచ్చాయి? ఈ రోజు తాడిపత్రిలో ఎవరు అయినా కంప్లయింటు యివ్వడానికి భయ పడుతున్నారు ఏ మర్డర్ కేసు అయినా, ఇల్లు లూటీ అయినా, దేనిక్కానా కంప్లయింటు

రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకొని రాబడిన విషయములు (2) అనంతపురం జిల్లా యాడికి మండలం చిక్కేపల్లి గ్రామము దగ్గర జరిగిన పేలుడు సంఘటన గురించి

శ్రీ డి రాజగోపాల్ (ఆచంట) - స్పీకర్ సార్, ఆ ఘటనలో అందరికి న్యాయం జరగాలంటే ఎటువంటి వారు అయినా తేడా లేకుండా, అనుమానం లేకుండా వుండాలంటే, మీరు జుడిషియల్ ఎంక్వయిరీ వేయాలి న్యాయంగా వాస్తవిక విషయాలను, వెలికి తీసే విధంగా ప్రభుత్వం వైపు నుంచి హైకోర్టు సిట్టింగు జడ్జిచేత జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయాలి న్యాయంగా వాస్తవిక విషయాలను వెలికి తీసే విధంగా ప్రభుత్వం వైపు నుంచి హైకోర్టు సిట్టింగు జడ్జిచేత జుడిషియల్ ఎంక్వయిరీ వేస్తారా? ఆ సంఘటనలో ఇన్వాల్వ్ అయిన వ్యక్తుల మీద, ఎటువంటి తారతమ్యాలు చూపకుండా కేసులు పెట్టి న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తారా?

మ 1 50

శ్రీ ఎం కోదండరెడ్డి - అధ్యక్షా, సంఘటన జరిగి దాదాపు 24 గంటలు కావస్తోంది హోం మినిస్టర్‌గారికి ప్రాథమిక సమాచారం వచ్చి వుండవచ్చు ఆ ప్రాథమిక సమాచారం వివరాలు సభ ముందు పెడతారా? ఇంత పెద్ద సంఘటన జరిగినప్పుడు అధికారం ద్వారా సమాచారం వచ్చే వుంటుంది అందువల్ల ప్రాథమిక సమాచారాన్ని హౌస్ ముందు పెడితే బాగుంటుంది

శ్రీ పి ఇంద్రారెడ్డి - అధ్యక్షా, విరభద్రెడ్డిగారు తెలియజేసినట్లు

(అంతరాయం)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి - అధ్యక్షా, మాకు అవకాశం యివ్వండి

ఛైయిర్ పర్సన్.- ముందు రిప్లయ్ కానీయండి

శ్రీ బద్దం బాల్‌రెడ్డి - అధ్యక్షా, క్లారిఫికేషన్‌కు అవకాశం యివ్వండి

శ్రీ సిహెచ్ విరభద్రెడ్డి - నా డిమాండ్స్‌కు సమాధానం చెప్పమనండి

శ్రీ బద్దం బాల్‌రెడ్డి - అధ్యక్షా, రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని ఆనాడు కాంగ్రెస్ వారు, ఈనాడు తెలుగుదేశం వారు చెబుతూనే వున్నారు. ఇంత దారుణ సంఘటన, తొమ్మిది మందిని పొట్టన పెట్టుకున్న ఘోర సంఘటన జరగడం విచారకరం, ఎంతో శక్తివంతమైన బాంబు పేలుడు ద్వారా జరిగిన ఈ ఘోర సంఘటన విషయంలో, ఏదో చర్య తీసుకుంటాము అనే దానికంటే, తెలుగుదేశం ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే - కార్మికశాఖ మంత్రిగారు చెబుతున్నారు మేము దేనికైనా సిద్ధమే అంటూ - సిట్టింగ్ హైకోర్టు జడ్జి ద్వారా జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయమనండి

ఛైయిర్ పర్సన్ - మంత్రిగారూ, సమాధానం చెప్పండి నో ఫర్‌దర్ క్వశ్చన్

శ్రీ వి ఇంద్రారెడ్డి - అధ్యక్షా, సి బి సి ఐ డి దర్యాప్తు చేయించడం జరుగుతుంది అందులో వెనుకంజ వేసేది లేదు ఎంతటి గొప్పవారు అయినప్పటికీ, సంబంధిత వ్యక్తులు ఎవరయినప్పటికీ అరెస్టు చేసి చట్టపరంగా శిక్షిస్తాము గౌరవ సభ్యులు రాజగోపాల్‌గారు తెలియజేసినట్లు ఇది నేరం సి బి సి ఐ డి యిన్వెస్టిగేషన్ తరువాత ఏ మాత్రం అనుమానానికి తావు లేకుండా దోషులు ఎవర్నైనా సరే కేసులు పెట్టడానికి ఈ ప్రభుత్వం ముందుకు వస్తుంది శ్రీ బాల్‌రెడ్డిగారు కోదండరెడ్డిగారు అడిగారు, ఎంతమందిని అరెస్టు చేశారు అని ఇప్పటికే రమారమి 29 మందిని కస్టడీలోకి తీసుకున్నాము విచారణ జరుగుతున్నది శరవేగంతో విచారణలో ముందుకు పెడుతోంది ఈ ప్రభుత్వం పరిటాల రవీంద్ర మీద గత ప్రభుత్వం కక్షతో కేసులు పెట్టినట్లుగా ఒక గౌరవసభ్యులు చెప్పారు అవన్నీ కోర్టు ముందు వున్నాయి వాటన్నింటిని వివాదం లోనికి తీసుకురావడం మంచి సాంప్రదాయం కాదు బాంబుల సంస్కృతిని అధిగమించే విషయంలో మీరు సూచనలు యివ్వండి అయా పార్టీల తరఫున సూచనలు యివ్వవలసిందిగా కోరుతున్నాను ప్రభుత్వం అమలు జరుపుతుంది ఈ దుష్ట సాంప్రదాయాన్ని అరికట్టడానికి సహకరించవలసిందిగా అందరినీ కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

ఛెయిర్ పర్సన్ - ఈ సభను రేపు అనగా 28వ తేదీ ఉదయం 8 30 గంటల వరకూ వాయిదా వేస్తున్నాను

(సభ తిరిగి 28 3 95 మంగళవారం ఉదయం 8 30 గంటలకు సమావేశమగుటకు గాను సభ మధ్యాహ్నం 1 55 నిముషములకు వాయిదా పడింది)

పేజీ.నెం.

3. అనంతపురం జీల్లా యాడికి మండలం
చిక్కేపల్లి గ్రామము దగ్గర
26-3-1995న జరిగిన పోలీసు
సంఘటన గురించి.

3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు .. 338

4. సభా కార్యక్రమము. .. 345

5. రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి .. 347
తీసుకురాబడిన విషయములు:

1. 25-3-1995న మొగల్‌పురా పోలీసు స్టేషన్‌లో
జరిగిన ఫైరింగు గురించి.

2. అనంతపురం జీల్లా యాడికి మండలం
చిక్కేపల్లి గ్రామము దగ్గర జరిగిన
పోలీసు సంఘటన గురించి.